# లోకల్ గైడ్ తెలంగాణ

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com








ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 190, | పేజీలు -12 | ఆదివారం - 18 - మే - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## తిరుగుబాటు: ఆమ్ ఆద్మీ పార్టీలో ' కొత్త పార్టీ'!

ఇంద్రప్రస్థ వికాస్ పార్టీ ఏర్పాటు

మున్సిపల్ కార్పోరేషన్ ఆఫ్ ఢిల్లీ(ఎంసీడీ)లో ఆప్ కు చెందిన




కౌన్సిలర్లు తమ రాజీనామాలు ప్రకటించారు

ఇంద్రప్రస్థ వికాస్ పేరును పెట్టినట్లు

రాజీనామాకు సిద్ధమైన ఆప్ కౌన్సిలర్

హిమానీ జైన్ స్పష్టం

గత రెండున్నరేళ్లగా మాకు పని లేదు

## కొత్త కరెన్సీ నోట్లు వస్తున్నాయి.. ఆర్బీఐ ప్రకటన

మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ కింద త్వరలో

కొత్త రూ .20 డినామినేషన్ నోట్లను విడుదల

ఈ నోట్లపై ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకం




కలర్ స్కీమ్, కొలతలు, సెక్యూరిటీ

ఫీచర్లు, వెనుకవైపు ఉండే ఎల్లోరా

గుహల చిహ్నం.. అన్నీ అలాగే

## టర్కీకి భారత్ డెస్టినేషన్ వెడ్డింగ్ షాక్..

# రూ. 770 కోట్ల మేర దెబ్బ

పాకిస్థాన్‌కు టర్కీ మద్దతుతో భారతీయుల ఆగ్రహం




టర్కీలో భారతీయ వివాహ

వేడుకలు తగ్గుముఖం

సుమారు 90 మిలియన్ డాలర్ల

ఆదాయం కోల్పోనున్న టర్కీ




# ప్రతి మహిళకు ఆరోగ్య భద్రత

# SHGలకు ఏటా రూ.20 వేల కోట్లు

## కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే మా లక్ష్యం

**మహిళా శక్తిని ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం**

- రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం ఆరోగ్య భద్రత కల్పిస్తుంది
- ఆర్టీసీ ద్వారా నడుపుకోవడానికి మహిళా గ్రూపులకు ఇప్పటికే 150 బస్సులను కేటాయించాం
- 600 బస్సులను వెంటనే తీసుకుని నడిపించాలి
- 500 లకే సిలిండర్, పాఠశాలల నిర్వహణ మహిళా సంఘాలకే అప్పగించాం
- పాఠాశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు 1 కోటి 30 లక్షల యూనిఫామ్ డ్రెస్సుల బాధ్యత కూడా వారికే అప్పగించాం

(లోకల్ గైడ్):హైదరాబాద్: రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం ఆరోగ్య భద్రత కల్పిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. మహిళా సంఘాల సభ్యులకు యూనిక్ నెంబర్ లేదా క్యూఆర్ కోడ్ కలిగిన ఒక గుర్తింపు కార్డు జారీ చేసే విధానం అమలులోకి తేవాలని అధికారులకు సూచించారు. ఆరోగ్య, ఆర్థిక పరమైన వివరాలతో కూడిన డేటా బేస్ తయారు చేసి అందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించాలని చెప్పారు. వి హబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి గారు "విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాం"ను ప్రారంభించారు. కార్యక్రమం ఆవరణలో స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. మహిళా సంఘాలతో కలిసి పనిచేయడానికి సంబంధించి వివిధ సంస్థలకు మధ్య కుదిరిన అవగాహనా ఒప్పంద పత్రాలను ముఖ్యమంత్రి గారి సమక్షంలో మార్చుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ.. "రాష్ట్రంలో మహిళలను ప్రోత్సహించాలి. వారిని ఆర్థికంగా నిలబెట్టాలి. మిగతా..2లో



## కేంద్రం అప్పగించిన బాధ్యతను

# సమర్థవంతంగా నిర్వర్తిస్తా

అసదుద్దీన్ ఒవైసీ

- పాకిస్థాన్‌పై దౌత్యపరమైన ఒత్తిడి పెంచేందుకు భారత్ చర్యలు
- విదేశాలకు వెళ్లనున్న అఖిలపక్ష ఎంపీల బృందాలు
- పాక్ ఉగ్రవాద చర్యలను అంతర్జాతీయంగా బహిర్గతం చేయడమే లక్ష్యం



హైదరాబాద్(లోకల్ గైడ్): పాకిస్థాన్‌పై దౌత్యపరమైన యుద్ధాన్ని కొనసాగించేందుకు భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆపరేషన్ సిందూర్ అనంతరం పాకిస్థాన్‌పై మరింత ఒత్తిడి పెంచే లక్ష్యంతో, అఖిలపక్ష ఎంపీల బృందాలను విదేశాలకు పంపాలని నిశ్చయించింది. ఈ బృందాలు పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలను అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావించి, ఆ దేశ నిజస్వరూపాన్ని బహిర్గతం చేయనున్నాయి. ఈ మేరకు మొత్తం ఏడు బృందాలను ఏర్పాటు చేయగా, అన్ని పార్టీలకు చెందిన ఎంపీలకు వీటిలో స్థానం కల్పించారు. మే 22, 23 తేదీల్లో ఈ బృందాలు విదేశాలకు మిగతా..2లో

## ఎన్నికలప్పుడే రాజకీయాలు..

# తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

పార్టీలకు అతీతంగా హైదరాబాద్ అభివృద్ధికి

ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా పనిచేయాలి



ఎంపీ, ఎమ్మెల్యే పదవులు,

రాజకీయ పార్టీలు శాశ్వతం కాదు

హైదరాబాద్ అభివృద్ధికి

సహకరిస్తామని కేంద్రం చెబుతోంది

## నా హత్యకు కుట్రపన్నాడు: ఎఫ్‌బీఐ మాజీ అధికారిపై ట్రంప్ ఫైర్

జేమ్స్ కోమీ తన హత్యకు కుట్ర పన్నారని ట్రంప్ ఆరోపణ

'86 47' కోడ్‌తో కోమీ ఇన్‌స్టా పోస్ట్... ఆ తర్వాత డిలీట్



కోమీ ఒక "బ్యాడ్ కాప్"

అని ట్రంప్ ఘాటు విమర్శ

(లోకల్ గైడ్): అమెరికా : ఎఫ్‌బీఐ మాజీ డైరెక్టర్ జేమ్స్ కోమీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు. తనను హత్య చేసేందుకు కోమీ కుట్ర పన్నారని, ఇందుకోసం కోడ్ భాషలో బెదిరింపులకు పాల్పడ్డారని మిగతా..2లో

## భారత్ దెబ్బ... నిజం ఒప్పుకున్న పాకిస్థాన్

పహల్గామ్ ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రతీకారం




వణికిపోయిన దాయాది పాకిస్థాన్

అయితే, తమకు జరిగిన నష్టం జరగలేదని

ఇన్నాళ్లు బుకాయించిన పాక్

భారత మిస్సైల్స్ దెబ్బ తమకు తగిలిందని

తాజాగా చెప్పిన పాక్ ప్రధాని

## ప్రపంచానికే తెలంగాణ

# రోల్‌మోడల్‌గా ఉండాలి

డ్రగ్స్ కట్టడిలో ప్రపంచంలోనే

**తెలంగాణ అగ్రస్థానం**

138 దేశాలతో పోటీపడి ప్రథమ

స్థానం సాధించడం గర్వంగా ఉంది



(లోకల్ గైడ్):హైదరాబాద్: డ్రగ్స్ కట్టడిలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్రస్థానం సాధించడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. 138 దేశాలతో పోటీపడి ప్రథమ స్థానం సాధించడం గర్వంగా ఉందని చెప్పారు. ఈ ఘనత సాధించిన హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్, ఆయన బృందానికి అభినందనలు తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు కృషి చేస్తున్న ప్రతి పోలీసుకు మద్దతుగా ఉంటామన్నారు. ప్రపంచానికే తెలంగాణ రోల్ మోడల్‌గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు



## దేశంలో మొదటిసారిగా తడి చెత్త, పొడి చెత్త సేకరణను తెనాలి మున్సిపాలిటీ ప్రారంభించడం గర్వకారణం

- తెనాలిలో వివిధ కార్యక్రమాలను పరిశీలించిన మంత్రి నాదెండ్ల
- ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకున్న వైనం
- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపు





# సరిపోదా శనివారం.!

## ఆగస్టు 15 నుంచి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం

- ప్రతీనెల 3వ శనివారం శుభ్రతపై దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు పిలుపు
- ప్రతినెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి పెట్టాలి
- అన్ని నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేస్తాం
- ప్రపంచం గర్వించేలా యోగా డే నిర్వహిస్తాం..
- స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈ మేరకు ప్రజలతో ప్రమాణం

(లోకల్ గైడ్):కర్నూలు: రైతన్నలకు సీఎం చంద్రబాబు శుభవార్త చెప్పారు. కేంద్రం ఇచ్చే కిసాన్ సొమ్ములకు సరిసమానంగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తామన్నారు. కర్నూలు జిల్లా, పాణ్యం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీ క్యాంప్ రైతుబజార్‌కు సీఎం వెళ్ళారు. అక్కడ రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం ధనలక్ష్మి నగర్‌లో ఉద్యానవన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించడని ఈ సందర్భంగా చంద్రబాబు రాష్ట్రప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతినెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి పెట్టాలని కోరారు. కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న చంద్రబాబు.. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈ మేరకు ప్రజలతో ప్రమాణం చేయించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించాలని ప్రజలకు సూచించారు. ఉద్యోగులు కూడా ప్రతి మూడో శనివారం శుభ్రతపై దృష్టిపెట్టాలన్నారు. ప్రపంచం మెచ్చుకునేలా రాష్ట్రంలో యోగా కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు చంద్రబాబు చెప్పారు. కర్నూలులోని రైతుబజార్‌ను రూ.6 కోట్లు కేటాయించి ఆధునీకరిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. కర్నూలు ప్రజా వేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంకా ఏం మాట్లాడారంటే.. "రాష్ట్రంలో 125 రైతు బజార్‌లు ఉన్నాయి. కాలక్రమంలో వాటిపై దృష్టి మిగతా..2లో

## ఆ అరెస్ట్‌ల వెనుక కుట్ర కోణం

కేసులు పెట్టి అరెస్ట్‌లు చేస్తే బెదిరిపోయేది లేదు

వేధిస్తే మరింత స్ట్రాంగ్ అవుతాం




ఎన్నో ఏళ్ల క్రితం నాటి

అంశాల్లో ఇప్పుడు కేసులు

పెట్టి వేధిస్తున్నారు

కూటమి ఏడాది పాలనలో

అక్రమ అరెస్టులు తప్ప

ఏమీ లేదు

# ఆ అరెస్ట్ల వెనుక కుట్ర కోణం

### కేసులు పెట్టి అరెస్ట్లు చేస్తే బెదిరిపోయేది లేదు

గుంటూరు: కేసులు పెట్టి అరెస్ట్లు చేస్తే బెదిరిపోయేది లేదని.. వేధిస్తే మరింత స్ట్రాంగ్ అవుతామని వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల క్రితం నాటి అంశాల్లో ఇప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. మరికొద్ది రోజుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తుంది. కూటమి ఏడాది పాలనలో అక్రమ అరెస్టులు తప్ప ఏమీ లేదన్నారు. "రాజకీయ నాయకుల అరెస్టులే కాకుండా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై కూడా అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులు చేస్తున్నారు. వైఎస్ జగన్ హయాంలో పని చేశారని ధనుంజయ రెడ్డి , కృష్ణమోహన్రెడ్డిలను అరెస్ట్ చేశారు. చంద్రబాబుకు నీచపు రాజకీయాలు కొత్త ఏమీ కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీతో జతకట్టి వైఎస్ జగన్ను అక్రమ కేసులతో జైలులో పెట్టి, ఇబ్బంది పెట్టారు. ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదు. న్యాయస్థానాల ద్వారా పోరాటం చేస్తాం" అని అంబటి రాంబాబు స్పష్టం చేశారు. స్కిల్ స్కాంలో చంద్రబాబు జైలుకు వెళ్లాడనే కోపంతో వైఎస్సార్సీపీ నేతలను, గత ప్రభుత్వ హయాంలో పని చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపిస్తున్నారు. పులి మీద చంద్రబాబు, నారా లోకేష్ స్వారీ చేస్తున్నారు. ఆ స్వారీ చేయటం ఆపగానే ఆ పులి ఇద్దరిని మింగేస్తుంది. అమ్మ ఒడి వంటి పథకాలను ప్రజలు అడగకుండా చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడు. ధనుంజయ రెడ్డి,కృష్ణమోహన్రెడ్డి అరెస్ట్ వెనుక రాజకీయ కుట్ర కోణం ఉంది" అని అంబటి రాంబాబు పేర్కొన్నారు.

# భారత్ దెబ్బ... నిజం ఒప్పుకున్న పాకిస్థాన్

**(లోకల్ గైడ్):**ఢిల్లీ: ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడితో అమాయకులైన 26 మంది పర్యాటకుల ప్రాణాలు తీసిన ముష్కరులపై ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రతీకారం తీర్చుకున్న విషయం తెలిసిందే. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)తో పాటు పాకిస్థాన్లో తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై భారత బలగాలు విరుచుకుపడ్డాయి. శత్రువుల కీలకమైన వైమానిక స్థావరాలను మన క్షిపణులు ధ్వంసం చేశాయి. అయితే, భారత్ దాడులతో తమకు ఎలాంటి నష్టం జరగలేదని, పైగా విజయం సాధించామని బుకాయించిన దాయాది పాకిస్థాన్ ఎట్టకేలకు నిజం ఒప్పుకుంది. భారత మిస్సైల్స్ దెబ్బ తమకు తగిలిందని తాజాగా ఆ దేశ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ నిజం బయటపెట్టారు. శుక్రవారం రాత్రి ఓ సభలో మాట్లాడుతూ... "మే 9-10 మధ్య అర్ధరాత్రి భారత్ దాడులు ప్రారంభించిన తర్వాత తెల్లవారుజామున 2.30 గంటలకు ఆర్మీ చీఫ్ జనరల్ మునీర్ నాకు కాల్ చేసి భారత్ బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించిందని చెప్పారు. రావల్పిండిలోని నూర్ ఖాన్ ఎయిర్బేస్తో పాటు ఇతర ప్రాంతాలు దాడికి గురయ్యాయని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ ఏ స్థాయికి వెళ్లిందో అప్పుడే అర్థమైంది. ఆ సమయంలో పాక్ వైమానిక దళం సాంకేతిక పరిజ్ఞానం, చైనీస్ యుద్ధ విమానాలను వినియోగించింది. మన ఎయిర్ఫోర్స్ దీటుగానే బదులిచ్చింది" అని పాక్ ప్రధాని వ్యాఖ్యానించారు.

# తిరుగుబాటు: ఆమ్ ఆద్మీ పార్టీలో ' కొత్త పార్టీ'!

### ఇంద్రప్రస్థ వికాస్ పార్టీ ఏర్పాటు

ఢిల్లీ: గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమి పాలైన తర్వాత ఆ పార్టీలో అంతర్గత పోరు ఒక్కొక్కటిగా బయటపడుతోంది. తాజాగా ఆప్ లో ఎప్పట్నుంచో నివురుగప్పిన నిప్పులో ఉన్న వర్గ పోరు వెలుగులోకి వచ్చింది. మున్సిపల్ కార్పోరేషన్ ఆఫ్ ఢిల్లీ(ఎంసీడీ)లో ఆప్ కు చెందిన కౌన్సిలర్లు తమ రాజీనామాలు ప్రకటించారు. తమకు అసలు పనే లేదని, ఇంకెందుకు కౌన్సిల్లరుగా ఉండటం అంటూ వారు రాజీనామాలు చేశారు. ఆప్ కు చెందిన 15 మంది కౌన్సిలర్లు రాజీనామాలు చేయడమే కాకుండా కొత్తగా ఓ పార్టీని ఏర్పాటు చేశారు. దీనికి ఇంద్రప్రస్థ వికాస్ పేరును పెట్టినట్లు రాజీనామాకు సిద్ధమైన ఆప్ కౌన్సిలర్ హిమానీ జైన్ స్పష్టం చేశారు. గత రెండున్నరేళ్లుగా మాకు పని లేదు. కార్పోరేషన్ లో జరగాల్సిన పని ఏదీ జరగలేవు. మేము అధికారంలో ఉన్న సమయంలో కూడా ఏమీ చేయలేదు. కౌన్సిలర్లుగాఉండటం అనవసరం అని భావించే కొత్త పార్టీ పెట్టాం ' అని ఆమె స్పష్టం చేశారు. తాము ఆప్ లో ఉన్నామనే సంగతినే అధ్యక్షుడు కేజ్రీవాల్ మరిచిపోయినట్లున్నారని మరో కౌన్సిలర్ ముఖేస్ గోయల్ వ్యాఖ్యానించారు.

# కొత్త కరెన్సీ నోట్లు వస్తున్నాయి.. ఆర్బీఐ ప్రకటన

**(లోకల్ గైడ్):**ఢిల్లీ: దేశంలో కొత్త కరెన్సీ నోట్లు వస్తున్నాయి. మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ కింద త్వరలో కొత్త రూ .20 డినామినేషన్ నోట్లను విడుదల చేయనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ నోట్లపై ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకం ఉంటుంది. రాబోయే రూ .20 నోట్ల డిజైన్, ఫీచర్లు మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్ కింద ప్రస్తుతం చెలామణిలో ఉన్న నోట్ల మాదిరిగానే ఉంటాయని సెంట్రల్ బ్యాంక్ స్పష్టం చేసింది. కలర్ స్కీమ్, కొలతలు, సెక్యూరిటీ ఫీచర్లు, వెనుకవైపు ఉండే ఎల్లోరా గుహల చిహ్నం.. అన్నీ అలాగే ఉంటాయి. "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్లో గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో రూ .20 డినామినేషన్ నోట్లను విడుదల చేస్తుంది. ఈ నోట్ల డిజైన్ అన్ని విధాలుగా మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్లోని రూ .20 నోట్లను పోలి ఉంటుంది" అని సెంట్రల్ బ్యాంక్ ఒక నోటిఫికేషన్లో తెలిపింది. కాగా గతంలో జారీ చేసిన అన్ని రూ .20 నోట్లు జారీ చేసే గవర్నర్ సంతకంతో సంబంధం లేకుండా పూర్తిగా చెల్లుబాటు అవుతాయని ఆర్బీఐ స్పష్టం చేసింది. కొత్త గవర్నర్ సంతకంతో కొత్త నోట్లను జారీ చేయడం అనేది ఆర్బీఐ అధి నాయకత్వం మార్పు తరువాత సాధారణంగా జరిగే ప్రక్రియే. ఇది ప్రస్తుత కరెన్సీ నోట్ల వినియోగం లేదా విలువను ప్రభావితం చేయదు.

### టర్కీకి భారత్ డెస్టినేషన్ వెడ్డింగ్ షాక్..

# రూ. 770 కోట్ల మేర దెబ్బ




**(లోకల్ గైడ్):**ఢిల్లీ: పాకిస్థాన్కు అనుకూలంగా వ్యవహరిస్తున్న టర్కీకి భారత్ నుంచి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఇరు దేశాల మధ్య నెలకొన్న దౌత్యపరమైన ఉద్రిక్తతల నేపథ్యంలో భారతీయులు 'బాయ్కాట్ టర్కీ' నిరసన చేపట్టారు. ఈ ప్రభావం టర్కీ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా 'డెస్టినేషన్ వెడ్డింగ్స్' ద్వారా ఆ దేశం ఆర్జించే ఆదాయంపై తీవ్రంగా పడనుంది. ఈ పరిణామాల వల్ల టర్కీ దాదాపు 90 మిలియన్ డాలర్లకు పైగా ఆదాయాన్ని నష్టపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. గత కొంతకాలంగా విదేశాల్లో వివాహాలు చేసుకోవాలనుకునే భారతీయ సంపన్నులకు టర్కీ ఒక ప్రధాన ఆకర్షణగా మారింది. అక్కడి ఇస్తాంబుల్లోని చారిత్రక రాజభవనాలు, అందమైన సముద్ర తీర ప్రాంతాలు నూతన వధూవరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దీంతో 2018లో కేవలం 13 భారతీయ జంటలు టర్కీలో పెళ్లి చేసుకోగా, గత ఏడాది నాటికి ఈ సంఖ్య ఏకంగా 50కి చేరింది. ప్రముఖ వెడ్డింగ్ ప్లానింగ్ సంస్థ కెస్టోన్ ఉత్సవ్ సీనియర్ ప్రతినిధి నిఖిల్ మహాజన్ మాట్లాడుతూ "భారత్ నుంచి డెస్టినేషన్ వెడ్డింగ్ల కోసం టర్కీకి వెళ్లే వారి ద్వారా ఆ దేశ పర్యాటక రంగానికి ఏటా సగటున 140 మిలియన్ డాలర్ల ఆదాయం లభిస్తోంది" అని తెలిపారు. సాధారణంగా ఒక్కో వివాహానికి సగటున 3 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 25 కోట్లు) వరకు ఖర్చవుతుందని, కొన్ని సందర్భాల్లో ఇది 8 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 68 కోట్లు) వరకు కూడా ఉంటుందని అక్కడి గణాంకాలు తెలియజేస్తున్నాయి. పెళ్లికి హాజరయ్యే అతిథులు స్థానికంగా పర్యటించడం వల్ల కూడా టర్కీకి అదనపు ఆదాయం సమకూరుతోంది. అయితే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్కు 'ఆపరేషన్ సిందూర్' సమయంలో టర్కీ బహిరంగంగా మద్దతు ప్రకటించడం భారతీయుల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. దీంతో దేశవ్యాప్తంగా 'బాయ్కాట్ టర్కీ' నినాదం ఊపందుకుంది. ఇప్పటికే దాదాపు 2,000 మంది భారతీయ పర్యాటకులు తమ టర్కీ పర్యటనలను రద్దు చేసుకున్నారు. ఈ ఏడాది టర్కీలో వివాహం చేసుకోవడానికి సుమారు 30 భారతీయ జంటలు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి. కానీ ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో వీరంతా ప్రత్యామ్నాయ వివాహ వేదికలను ఎంచుకునే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీనివల్ల టర్కీ సుమారు 90 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 770 కోట్లు) ఆదాయాన్ని కోల్పోతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నిరసన పర్యాటకం, వివాహాలకే పరిమితం కాలేదు. టర్కీతో వ్యాపార సంబంధాలను కూడా భారతీయులు క్రమంగా తగ్గించుకుంటున్నారు. పండ్లు, ఆభరణాల వ్యాపారులు టర్కీ నుంచి దిగుమతులను నిలిపివేయాలని నిర్ణయించుకున్నారు. అఖిల భారత వ్యాపారుల సమాఖ్య (కెయిట్) కూడా టర్కీ కంపెనీలతో ఎలాంటి వ్యాపార సంబంధాలు పెట్టుకోవద్దని పిలుపునిచ్చింది.

# ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలి



**(లోకల్ గైడ్):**హైదరాబాద్: పార్టీలకు అతీతంగా హైదరాబాద్ అభివృద్ధికి ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా పనిచేయాలని కేంద్ర మంత్రి కిషన్రెడ్డి పిలుపునిచ్చారు. ఎంపీ, ఎమ్మెల్యే పదవులు, రాజకీయ పార్టీలు శాశ్వతం కాదన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎస్పీఆర్ హిల్స్లో రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన రిజర్వాయర్ను మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రం చెబుతోందన్నారు. మెట్రో డీపీఆర్ను పూర్తిస్థాయిలో కేంద్రానికి పంపలేదని.. సమగ్రంగా పంపిస్తే ఆలోచిస్తుందని చెప్పారు. ప్రజలకు ఎలా మేలు చేస్తున్నామనేది నేతలు ఆలోచించాలని తెలిపారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.

# కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే మా లక్ష్యం

మొదటి పేజి తరువాయి



"రాష్ట్రంలో మహిళలను ప్రోత్సహించాలి. వారిని ఆర్థికంగా నిలబెట్టాలి. ఆర్థిక క్రమ శిక్షణతో ముందుకు వెళుతున్నారు. గడిచిన ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పించింది. తెలంగాణ, వన్ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం సాధంచాలంటే రాష్ట్రంలో కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. ఆ లక్ష్య సాధనలో భాగంగానే మహిళలకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా ఒక్కో మహిళ నెలకు దాదాపు 5 వేల రూపాయల మేరకు ఆదా అయింది. ఆర్టీసీ కూడా లాభాల బాట పట్టింది. ఆర్టీసీ ద్వారా నడుపుకోవడానికి మహిళా గ్రూపులకు ఇప్పటికే 150 బస్సులను కేటాయించాం. 600 బస్సులను వెంటనే తీసుకుని నడిపించాలి. అవసరమైతే భవిష్యత్తులో మరిన్ని కేటాయిస్తాం. రూ. 500 లకే సిలిండర్, పాఠశాలల నిర్వహణ మహిళా సంఘాలకే అప్పగించాం. పాఠాశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు 1 కోటి 30 లక్షల యూనిఫామ్ డ్రెస్సుల బాధ్యత కూడా వారికే అప్పగించాం. పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలు మాత్రమే నిర్వహించే వ్యాపారాల్లో సైతం మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నాం. ఆడపడుచులకు పెట్రోల్ బంకులు పెట్టుకునే అవకాశం కల్పిస్తున్నాం. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తికి మహిళా సంఘాలను ప్రోత్సహించి రాష్ట్ర విద్యుత్ శాఖ ద్వారా ఒప్పందాలు చేస్తున్నాం. ప్రఖ్యాత సాఫ్ట్ వేర్ కంపెనీలున్న హైటెక్ సిటీ దగ్గరలో మూడున్నర ఎకరాల స్థలంలో మహిళా సంఘాల ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునే సౌలభ్యం కల్పించాం. ఇలా ప్రతి చోటా, ప్రతి సందర్భంలోనూ మహిళలకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నాం. మహిళా శక్తిని ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం. గతేడాది 20 వేల కోట్ల మేరకు బ్యాంకుల నుంచి రుణాలు అందిస్తే ఒక్క రూపాయి కూడా ఎగవేయకుండా ఎంతో ఆర్థిక క్రమశిక్షణతో తిరిగి చెల్లించారు. స్వయం సహాయక సంఘాల (ఎస్హెచ్జీ సభ్యులకు ఇస్తున్న గుర్తింపు కార్డు స్థానంలో ఒక యూనిక్ ఐడీ కార్డు జారీ చేయడానికి ఒక స్పెషల్ డ్రైవ్ పెట్టాలి. ముఖ్యంగా మహిళలకు అవసరమైన హెల్త్ చెకప్ చేయించడం, హెల్త్ ప్రొఫైల్స్ తయారు చేయించడం, ఆరోగ్యం దెబ్బతిన్న తర్వాత సహాయం అందించడం కాదు. వైద్య పరీక్షలు నిర్వహించడం ద్వారా ఆరోగ్య పరమైన సమస్యలు రాకుండా సహాయం అందించవచ్చు. పట్టణ ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున సభ్యులను మహిళా సంఘాల్లో చేర్పించాల్సిన అవసరం ఉంది. ఆడబిడ్డలు వ్యాపారాల్లో నిలదొక్కుకున్నప్పుడే కుటుంబాలు ఆర్థికంగా నిలబడుతాయి. 1967 లో చైనాతో, 1971 లో పాకిస్తాన్ తో యుద్ధం జరిగిన సందర్భంగా ఇందిరా గాంధీ గారు మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారు. మహిళా శక్తి అండగా ఉంటే దేశం అభివృద్ధి పథం వైపు నడుస్తుంది" అని సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి గారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘువీర్ రెడ్డి గారు, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ రెడ్డి గారు, వీహబ్ ప్రతినిధులు, వివిధ సంస్థలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నుంచి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం




మొదటి పేజి తరువాయి

"రాష్ట్రంలో 125 రైతు బజార్లు ఉన్నాయి. కాలక్రమంలో వాటిపై దృష్టి పెట్టలేదు. వీటిని ఆదర్శ రైతు బజార్లుగా తయారు చేస్తాం. 175 నియోజకవర్గాల్లో 175 రైతు బజార్లు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర, ప్రజలకు సరసమైన ధరలకు కూరగాయలు అందిస్తాం. మూడో శనివారం ఎవరూ ఆఫీసుల్లో పని చేయొద్దు. ఆఫీసును శుభ్రం చేసి పచ్చని చెట్ల కింద విశ్రాంతి తీసుకోవాలి. వైజాగ్లో ప్రధాని మోదీ ఆధ్వర్యంలో యోగా దినోత్సవంను ప్రపంచం మెచ్చేలా యోగా డే నిర్వహిస్తాం. సెల్ ఫోన్ ప్రభావం వల్ల పిల్లలు పెద్దలు అనారోగ్యానికి గురవుతున్నారు. యోగా వల్ల ఆరోగ్యంగా ఉంటారు." అని చంద్రబాబు అన్నారు "ప్రపంచంలో ఏదీ వేస్ట్ కాదు. ప్రతి ఒక్కటీ విలువైనది. తడి చెత్త, పొడి చెత్త కాన్సెప్ట్ను తీసుకొచ్చి పవర్ గ్రిడ్కు శ్రీకారం చుట్టాను. ప్రస్తుతం ఇవి రెండు ఉన్నాయి. గత ప్రభుత్వం 84 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రోడ్లపై వదిలేసింది. మంత్రి నారాయణకు అక్టోబర్ రెండో తేదీ నాటికి ఆ చెత్తను తొలగించాలని ఆదేశించా. ఇప్పటి వరకూ రోడ్లపై 54 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించారు. మెప్మా డ్వాక్రా సంఘాలను సమన్వయం చేస్తా. సుధారాణి అనే మహిళ మిద్దె తోటలపై ప్రపంచ వ్యాప్తంగా విప్లవం తీసుకొచ్చారు. డ్వాక్రా సంఘాల ద్వారా ప్రపంచానికి ఆడ బిడ్డల శక్తి ఏమిటో తెలియజేశాం. చెత్త నుంచి కంపోస్టు ఎరువులను తయారు చేసి రైతులకు సప్లై చేసే బాధ్యత డ్వాక్రా సంఘాలకు అప్పగిస్తున్నా." అని చంద్రబాబు తెలిపారు. "జపాన్లో రోడ్లపై ఎక్కడా చెత్త కనపడదు. రోడ్లపై ఉన్న పేపర్లను ఇంటికి తీసుకెళ్లి డస్ట్ బిన్లో వేయడం సామాజిక బాధ్యత. పల్లె పుష్కరిణి అనే కార్యక్రమం ద్వారా చెరువులు శుభ్రం చేసి చెరువు చుట్టూ పచ్చదనం ఉండేలా చూస్తాం. అనంతపురం జిల్లాలో ఓడిఎఫ్ గ్రామాలు సక్సెస్ అయింది. దేశంలోనే ఎక్కడా లేనిది మన రాష్ట్రంలో త్వరలో పేదల సేవలో అనే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నా. త్వరలోనే దీపం పథకం లబ్ధిదారులకు డబ్బులు అకౌంట్లలో జమ చేస్తాం. డిఎస్సీ ద్వారా 16500 ఉద్యోగాలు స్కూల్లు ఓపెన్ చేసే లోపు పూర్తి చేస్తాం. ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ పాఠశాలలు తెరిచేలోగా తల్లికి వందనం ఇస్తాం. అని చంద్రబాబు చెప్పారు. "నాకు ఎన్ని కష్టాలు వచ్చినా భరిస్తా.. కానీ ప్రజలకు కష్టాలు రానివ్వను. కేంద్రం రైతులకు ఇచ్చే అమౌంట్కు సమానంగా మూడు విడతల్లో రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేస్తాం. ఆగస్టు 15న ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. నేను రాయలసీమ బిడ్డనే. రాయలసీమను రతనాల సీమ చేయడమే నా లక్ష్యం. రాయలసీమలో ఒకప్పుడు ఫ్యాక్షన్ సంస్కృతి ఉండేది. దానిని కూకటివేళ్లతో పెకిలించా. దీనివల్ల అభివృద్ధికి అవకాశం ఏర్పడింది. రాయలసీమ నాలుగు జిల్లాల్లో నాలుగు ఏయిర్ పోర్టులు ఉన్నాయి. దేశంలో ఎక్కడా నాలుగు జిల్లాల్లో నాలుగు ఏయిర్ పోర్టులు లేవు. త్వరలోనే ఓర్వకల్లు మండలంలోని గ్రీన్ ఎనర్జీ సంస్థ నుంచి దేశ వ్యాప్తంగా కరెంటు సరఫరా కానుంది... మండు వేసవిలో కూడా రాయలసీమ చెరువుల్లో నీరు నిండుగా ఉంది. ఇది నా చొరవ. పోలవరం - బనకచర్ల అనుసంధానం గేమ్ చేంజర్ కానుంది. దీని ద్వారా రాయలసీమలోని ప్రతి ఎకరాకు నీరు అందించవచ్చు. ఓర్వకల్లు పారిశ్రామిక వాడకు నీళ్లు, రైల్వే ట్రాక్ తీసుకొచ్చే బాధ్యత నాది. కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని 16 వార్డుల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం." అని చంద్రబాబు వెల్లడించారు.

# నా హత్యకు కుట్రపన్నాడు

# ఎఫ్బీఐ మాజీ అధికారిపై ట్రంప్ ఫైర్

**(లోకల్ గైడ్):** అమెరికా : ఎఫ్బీఐ మాజీ డైరెక్టర్ జేమ్స్ కోమీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు. తనను హత్య చేసేందుకు కోమీ కుట్ర పన్నారని, ఇందుకోసం కోడ్ భాషలో బెదిరింపులకు పాల్పడ్డారని ట్రంప్ ఆరోపించారు. తాజాగా ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. జేమ్స్ కోమీ ఒక 'బ్యాడ్ కాప్' (చెడ్డ పోలీసు అధికారి) అని ట్రంప్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జేమ్స్ కోమీ ఇటీవల తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో '86 47' అనే కోడ్ను పోస్ట్ చేసి, ఆ తర్వాత దానిని తొలగించారు. ఈ కోడ్కు "అమెరికా 47వ అధ్యక్షుడిని చంపడం" అనే అర్థం వస్తుందని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ట్రంప్ స్పందిస్తూ, "ఆ కోడ్ అర్థం జేమ్స్ కోమీకి కచ్చితంగా తెలుసు. నన్ను హత్య చేయాలనేది అతని ఉద్దేశమని స్పష్టమవుతోంది. కోమీ సమర్థుడు కాకపోవచ్చు, కానీ ఆ కోడ్ అర్థం చేసుకునేంత తెలివి అతనికి ఉంది. దేశాధ్యక్షుడిని చంపాలని కోమీ పిలుపునిచ్చాడు" అని విమర్శించారు. అయితే, ఈ ఆరోపణలపై జేమ్స్ కోమీ స్పందించారు. తాను బీచ్లో షెల్స్ చిత్రాన్ని పోస్ట్ చేశానని, అధికారులు దానిని తప్పుగా అర్థం చేసుకున్నారని తెలిపారు. ఆ నంబర్లను హత్యలకు ఉపయోగిస్తారనే విషయం తనకు తెలియదని, అమెరికా అధ్యక్షుడిని చంపాలనే ఉద్దేశం తనకు ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు. అనవసర ఆరోపణలు రావడంతోనే పోస్టును డిలీట్ చేసినట్లు కోమీ వివరణ ఇచ్చారు. కోమీ పోస్ట్పై అమెరికా సీక్రెట్ సర్వీస్ సంస్థలు దర్యాప్తు చేస్తున్నాయని ఎఫ్బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ తెలిపారు. ఇప్పటికే సీక్రెట్ సర్వీస్ అధికారులు కోమీని ప్రశ్నించినట్లు అక్కడి మీడియా వర్గాలు పేర్కొన్నాయి. కాగా, గతంలోనూ డొనాల్డ్ ట్రంప్పై పలుమార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. గత ఏడాది ఎన్నికల ప్రచారంలో పెన్సిల్వేనియాలో దుండగుడి కాల్పుల్లో ట్రంప్కు స్వల్ప గాయాలయ్యాయి. ఫ్లోరిడాలో గోల్ఫ్ ఆడుతుండగా ఓ వ్యక్తి తుపాకీతో ఫెన్సింగ్ వద్దకు రావడం, మరో సమావేశం సమీపంలో ఏకే-47తో ఓ వ్యక్తిని అరెస్టు చేయడం వంటి ఘటనల నేపథ్యంలో ట్రంప్కు భద్రతను భారీగా పెంచారు. తాజా పరిణామాల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేసినట్లు తెలుస్తోంది.

### కేంద్రం అప్పగించిన బాధ్యతను

# సమర్థవంతంగా నిర్వర్తిస్తా

మొదటి పేజి తరువాయి

ఈ బృందాలు విదేశాలకు బయలుదేరనున్నాయి. ఈ బృందాలు యూకే, ఫ్రాన్స్, బెల్జియం, జర్మనీ, ఇటలీ, డెన్మార్క్ దేశాల్లో పర్యటించనున్నాయి. తెలంగాణ నుంచి ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి కూడా ఒక బృందంలో చోటు దక్కింది. ఆయన బీజేపీ నేత బైజయంత్ జే పాండా నేతృత్వంలోని బృందంలో సభ్యుడిగా వ్యవహరించనున్నారు. ఈ బృందంలో నిశికాంత్ దుబే, ఫంగ్నోన్ కొన్యాక్, రేఖ శర్మ, సత్నామ్ సింగ్ సంధు, గులాం నబీ ఆజాద్ కూడా ఉన్నారు. వీరు యూకే, ఫ్రాన్స్, బెల్జియం, జర్మనీ, ఇటలీ, డెన్మార్క్ దేశాల్లో పర్యటించనున్నారు. ఈ అవకాశంపై అసదుద్దీన్ ఒవైసీ స్పందిస్తూ, "ఇది దేశానికి సంబంధించిన ముఖ్యమైన బాధ్యత. పాకిస్థాన్ ఉగ్రవాదానికి మద్దతిస్తున్న తీరును అంతర్జాతీయ సమాజానికి వివరిస్తాం. కేంద్ర ప్రభుత్వం అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించడానికి నా వంతు కృషి చేస్తాను. అంతర్జాతీయ స్థాయిలో పాక్ నిజస్వరూపాన్ని బయటపెడతాం" అని తెలిపారు. ఈ పర్యటన పార్టీలకు అతీతమైనదని, బయలుదేరే ముందు మరింత వివరణాత్మక సమావేశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు.. రష్యా కీలక సూచన

ఢిల్లీ: భారత్, పాకిస్థాన్ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరు దేశాలు తమ విభేదాలను పరిష్కరించుకునేందుకు చర్చల మార్గాన్ని ఎంచుకోవాలని రష్యా సూచించింది. ఇదివరకే అమెరికా, చైనా వంటి దేశాలు ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేయగా, తాజాగా రష్యా కూడా ఈ జాబితాలో చేరింది. ఇరు దేశాల మధ్య ఉన్న సమస్యలను శాంతియుత చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని తాము ఆశిస్తున్నట్లు రష్యన్ ఫెడరేషన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా తెలిపారు. "భారత్, పాకిస్థాన్ ప్రత్యక్షంగా శాంతి ఒప్పంద చర్చలు జరపాలి. ఈ విషయంలో ఇరు దేశాలు పరస్పర విశ్వాసంతో ముందుకు సాగాలని కోరుకుంటున్నాం" అని పేర్కొన్నారు. గతంలో 'ఆపరేషన్ సిందూర్' అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ఇప్పటికీ కొనసాగుతుండటాన్ని అమెరికా స్వాగతించింది. ఇరు దేశాల మధ్య సంఘర్షణ నివారణకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రకటించింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శాంతి మార్గాన్ని అనుసరించడాన్ని అభినందిస్తున్నామని అమెరికా అధికారులు వ్యాఖ్యానించారు. ప్రత్యక్ష చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియోలు కూడా ఆకాంక్షించారు. మరోవైపు, భారత్-పాక్ ఉద్రిక్తతల సమయంలో పాకిస్థాన్కు మద్దతు ప్రకటించిన చైనా కూడా ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణను సమర్థించింది. చర్చలు, సంప్రదింపుల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించింది.

### ఉగ్రవాదం పైనే... భారత్ స్పష్టీకరణ

ఈ అంతర్జాతీయ సూచనలపై భారత్ స్పందిస్తూ, పాకిస్థాన్తో చర్చలు ద్వైపాక్షికంగానే జరుగుతాయని, అయితే ఆ చర్చలు ప్రధానంగా ఉగ్రవాదం పైనే ఉంటాయని స్పష్టం చేసింది. మరోవైపు, భారత్తో చర్చలకు పాకిస్థాన్ కూడా సుముఖత వ్యక్తం చేసింది. శాంతి స్థాపన కోసమే ఈ ప్రతిపాదన చేస్తున్నామని, అయితే కశ్మీర్ అంశాన్ని కూడా చర్చల్లో తప్పనిసరిగా చేర్చాలనేది తమ షరతు అని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు.

## ఫ్యూచర్ సిటీలో భూగర్భ విద్యుత్ : సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: ఫ్యూచర్ సిటీలో భూగర్భ విద్యుత్ కు ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం అక్కడున్న హైటెన్షన్ లైన్లను తొలగించాల ని సీఎం రేవంత్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారు లను ఆదేశించారు. సీఎం విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలన్నా రు. తొలుత సెక్రటేరియట్, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను తీసుకురావాలన్నారు. 60 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్ లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం కావాల్సిన ప్రణా ళికలను సిద్ధం చేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ఫుట్ పాత్ లు, నాలా ల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆదేశిం చారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయాలన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవస రాలపైన హెచ్ఎండీఏ తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మార బోతుందని, డేటా సిటీగా మారబోతోందని, ఇందుకు అవసరమైన విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర కార్పొరేష న్ల విద్యుత్ అవసరాల ను పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించారు. రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్ పోర్ట్ ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవా ని అన్నారు. ఇలా రాబోయే మూడేండ్ల వరకు విద్యుత్ అవసరాలను అంచనా వేసి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఫ్యూచర్ సిటీలో భూగర్భ విద్యుత్ కు ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం అక్కడున్న హైటెన్షన్ లైన్లను తొలగించాల ని సీఎం రేవంత్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారు లను ఆదేశించారు. ఇవాళ సీఎం విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలన్నా రు. తొలుత సెక్రటేరియట్, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను తీసుకురావాలన్నారు. 60 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్ లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం కావాల్సిన ప్రణా ళికలను సిద్ధం చేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ఫుట్ పాత్ లు, నాలా ల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆదేశిం చారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయాలన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవస రాలపైన హెచ్ఎండీఏ తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మార బోతుందని, డేటా సిటీగా మారబోతోందని, ఇందుకు అవసరమైన విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర కార్పొరేష న్ల విద్యుత్ అవసరాల ను పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించారు. రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్ పోర్ట్ ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవా ని అన్నారు. ఇలా రాబోయే మూడేండ్ల వరకు విద్యుత్ అవసరాలను అంచనా వేసి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

## దేశంలో మొదటిసారిగా తడి చెత్త, పొడి చెత్త సేకరణను తెనాలి మున్సిపాలిటీ ప్రారంభించడం గర్వకారణం

**(లోకల్ గైడ్):**అమరావతి: భారతదేశంలో మొట్టమొదటిసారిగా తడి చెత్త, పొడి చెత్త వేర్వేరు సేకరణను తెనాలి మున్సిపాలిటీ ప్రారంభించడం గర్వకారణం అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర సంకల్పంలో భాగంగా ఈరోజు తెనాలిలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో కలిసి చేపట్టారు. స్వర్ణాంధ్ర -స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉదయం 7 గంటలకు తెనాలి పట్టణం బుర్రిపాలెం రోడ్ లోని శివాజీ చౌక్ వద్ద నుండి బయలుదేరి రాముల వారి గుడి మీదుగా మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్ వరకు మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది చేపడుతున్న వివిధ పారిశుద్ధ్య కార్యక్రమాలను మంత్రి నాదెండ్ల పరిశీలించారు. అవ్వ తాత, అమ్మ ఎలా ఉన్నారు అంటూ మంత్రి ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. తెనాలి పట్టణం బండ్లమూడి వారి వీధి లో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మంత్రి స్వయంగా సైడ్ కాలువలోని చెత్తను తొలగించారు. మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్ మరియు చెంచుపేటలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల వద్ద నుండి శ్రీ కొడాలి వీరయ్య మున్సిపల్ పార్క్ మీదుగా రావి టవర్స్ వరకు మున్సిపల్ సిబ్బంది చేపడుతున్న వివిధ పారిశుద్ధ్య కార్యక్రమాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల్లో పారిశుద్ధ్యంపై అవగాహన పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రజలు, ప్రభుత్వ భాగస్వామ్యంతో అందరం కలిసికట్టుగా చేసే స్వచ్ఛంద కార్యక్రమం అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొనాలి మంత్రి పిలుపునిచ్చారు. పారిశుద్ధ్య పై అవగాహన పెంచుకోవాలని... మన గ్రామం మన పట్టణం స్వచ్ఛంగా ఉంచుకునేలా ప్రతి ఒక్కరు ఈ డ్రైవ్ లో పాలుపంచుకోవాలన్నారు. అందరం కలిసికట్టుగా మన పట్టణాన్ని, మన నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. పట్టణంలోని డంపింగ్ యార్డ్ ను సంవత్సరాల నుంచి నిర్లక్ష్యంగా వదిలేశారని, దాన్ని అక్కడ నుంచి తరలించేందుకుగాను ప్రతిరోజు 75 నుంచి 95 మెట్రిక్ టన్నుల తడి పొడి చెత్త విడివిడిగా సేకరించి, తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు.ప్రభుత్వ అధికారులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలన్నారు.ప్రజల సమస్యలు తెలుసుకునే ఉద్దేశ్యంతో ప్రతి వారంలో ఒక్కో సచివాలయం పరిధిలో అధికారులు ఇంటింటికీ వెళ్లాలని, వారికి మార్గదర్శనం చేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. దోమలు, వీధి కుక్కల సమస్య లేకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గతంలో ఇంటి నిర్మాణం కోసం 50,000 నుంచి 3 లక్షల రూపాయలు ఇచ్చి ఇబ్బంది పడుతున్న లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కాంట్రాక్టులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. ముంపు ప్రాంతాల్లో వర్షాకాలానికి ముందు చర్యలు తీసుకోవాలని, రోడ్ల నిర్మాణం సైడ్ కాలువలు నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుందని వెల్లడించారు. స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం రోజు జరుపుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ఎంచుకుని నిర్వహిస్తామని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. మార్పు ఒక్క రోజు కోసం కాదని నిరంతరం ప్రక్రియలా కొనసాగాలన్నారు. ఎక్కడికక్కడ ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి నాదెండ్ల సూచించారు.

## వంగూరి వాచకం -నవరత్నాలు

(లోకల్ గైడ్ ) :

1.లాభాలలో
భాగానికి
పరుగున పయనం
పాపాలలో పాలుకు
పరివారమంతా
పలాయనం

2.పంచశీల
ప్రపంచశాంతి
భారత బీజం
హద్దు మీరితే
బుద్ధి చెప్పడం మా
నైజం

3.అలుపు
ఆరోగ్యానికి పిలుపు
బలుపు
అనారోగ్యాన్ని
తెలుపు

4.గతం
గందరగోళమైతే
వర్తమానం ఘనం
మనసు నిలిపి
చూస్తే
మనకదే
బహుమానం

5.మదినిండా
మెదిలేది
మధురానుభూతి
మలి సంధ్య కోరేది
సానుభూతి

6.మహాత్ముడి
స్వప్నం
రామరాజ్యం
నాయకాసురుల
స్వర్గం
సంగ్రామరాజ్యం

7.మనిషి బండి
నడిపించేను
మన్నికైన పిడికెడు
గుండె
పద్ధతిగా నీవు
'నడుచు'కుంటేను
పది కాలాలు నీకది
అండే

8.తరువులు తరిగితే
కరువుకు నెలవు
మనసులు విరిగితే
మమతలకు సెలవు

9.శోధించి మధించి
పేర్చి కూర్చి రాస్తారు
కవులు
శ్రమించి చిగురించి
ఓర్చి తీర్చి పూస్తాయి
పూవులు

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్



## నూతన సాంకేతికతతో బోధన చేయాలి

- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం ఉపాధ్యాయులు తమ బోధనను నూతన సాంకేతికతతో నవీకరిం చుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఉపా ధ్యాయులకు తెలిపారు. శని వారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠ శాలలో విద్యా శాఖ ఆధ్వర్యం లో ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన 5 రోజుల జిల్లా స్థాయి సామర్థ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమం -2025 లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజా భివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థిగా తనను తాను అభివృద్ధి చేసుకుంటూ బోధన చేస్తేనే విద్యార్థుల్లో గుణాత్మకమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. సామర్థ్యాల పెంపుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న శిక్షణలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని, వాటిని పాఠశాల స్థాయికి తీసుకెళ్లి విద్యార్థుల్లో ఆశించిన మార్పుల సాధనకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ బోధించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ని ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఈ తరహా ఏఐ ఆధారిత పద్ధతులను ప్రభావవంతంగా వినియోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులతో సంభాషించి వారి బలహీనతలను గమనించి, అవసరమైన మార్గదర్శనం అందిస్తూ వారి విద్యాభివృద్ధికి సహాయం చేయాలన్నారు. విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యాలు, సంభాషణ సామర్థ్యాలను మెరుగుపర్చడంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పదవ తరగతి ఫలితాల్లో జోగులాంబ గద్వాల జిల్లా 91.74 ఉత్తీర్ణత శాతం సాధించి రాష్ట్రంలో 26వ స్థానాన్ని దక్కించుకుందని తెలిపారు. గత సంవత్సరం 81.38శాతంతో 32వ స్థానంలో ఉన్న జిల్లా, ఈ ఏడాది 10.36 శాతం అభివృద్ధితో 26వ స్థానానికి చేరడం గర్వకారణమని తెలిపారు. ఈ విజయంలో పాత్రవహించిన ఉపాధ్యాయులకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం కలెక్టర్ సెల్ఫీ స్టాండ్ వద్దకు వెళ్లి ఉపాధ్యాయులతో కలిసి సెల్ఫీ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ గని, ప్రధానోపాధ్యాయులు వెంకట్ నర్సయ్య,కో ఆర్డినేటర్ ఎస్తర్ రాణి, స్కూల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వ ఆదేశాలతో రెచ్చిపోతున్న అటవీశాఖ

2006 అటవీ హక్కుల చట్టాన్ని అమలు చెయ్యాలి.....

సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి..



లోకల్ గైడ్ మంచిర్యాల. : అధికారంలో ఉండి కూడ చట్టాన్ని అమలు చేయని బిజెపి,కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు.కోటపల్లి మండలంలోని లింగన్న పెట,రొయ్యలపల్లి గ్రామల్లోని ఆదివాసీలు,పేదలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.2006అటవీ హక్కుల చట్టం వచ్చి19 సంవత్సరాలు గడిచిపోయిన నేటికీ పోడు సాగులో ఉన్న భూములకు హాక్కు పత్రాలివ్వలేదన్నారు.కానీ చట్టాన్ని అమలు చెయ్యని ప్రభుత్వాలు,ఫారెస్ట్ శాఖ అధికారులు,నేడు పోడు సాగుదారులను వ్యవసాయం చేయవద్దని గ్రామాల్లో ప్రజలను బెదిరించడం ఎంతో వరకు సమంజసం అని ప్రశ్నించారు. పోడు వ్యవసాయదారులను వేధించడం మానుకొని ముందు చట్టాన్ని అమలు చేసి చట్ట ప్రకారం హక్కు పత్రాలివ్వాలని డిమాండ్ చేసారు.2006 అటవీ హక్కుల చట్టం వచ్చినప్పటి నుండి కేంద్రంలో,రాష్ట్రంలో అధికారాన్ని అనుభవిస్తున్న బిజెపి,కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల ప్రతినిధుల మూలంగానే ఫారెస్ట్ శాఖ అధికారుల జిల్లాలో రెచ్చిపోతున్నారని ఆరోపించారు.చట్టప్రకారంగా సాగులో ఉన్న ప్రతి ఎకరాకు హక్కు పత్రాలివ్వాలి,ఫారెస్ట్ శాఖ అధికారుల దౌర్జన్యాలు,బెదిరింపులు నిలిపివేయాలి లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుర్మ పున్నం,ఉపాధ్యక్షురాలు సిడాం సమ్మక్క,స్థానికులు నాయిని భీమయ్య,ఆత్రం చిన్నన్న,బాగల సమ్మయ్య,బాగల చంద్రన్న,కరపేత పొట్టి,ఆత్రం శ్రావణ్,ఆత్రం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అందాల భామల క్షేత్ర విన్యాసాల మధ్య రైతు పంట నీళ్లలో కరిగిపోతుంటే రాజ్యం ఏం చేయాలి.?

**రైతును అవమానించడం ఇకనైనా మానుకోవాలి.**

**ధాన్యం అమ్ముకోవడానికి రైతు పడుతున్న యాతన మనకు సంబంధం లేనిఅంశమా?**

**సమాజం మౌనం వీడాలి.**

**- వడ్డేపల్లి మల్లేశం 90142 06412**

**-16...05....2025**



(లోకల్ గైడ్ ) :ప్రతి సంవత్సరం వేసవి కాలంలో అతివృష్టి అనావృష్టి సమస్యలను ఎదుర్కొంటున్న వ్యవసారంగం వడగండ్ల వర్షాలతో పంటలు నష్టపోతుంటే పండించిన పంట మార్కెట్ కు చేరవేసేలోపు ఆరవేసిన చోట మార్కెట్ యార్డుల్లో కూడా తడిసి ముద్ద కావడమే కాదు క్వింటాళ్లకొద్ది ధాన్యం కొట్టుకొని మట్టిలో కలిసిపోతుంటే బాధ్యత కల పాలకులు మౌనంగా ఉంటే ఉండవచ్చు కానీ సమాజంలో భిన్న వర్గాలుగా ఉన్న రైతుల చేతి కష్టాన్ని మెతుకుల రూపంలో తింటున్న మనం వారికి కనీస సానుభూతి చూపకపోతే మనం మనుషులమేనా ?ప్రతి సంవత్సరం ఇలాంటి అకాల వర్షాల కారణంగా చేతికందిన పంట చేలలోను, ఆరబోసిన చోట, కల్లాల వద్ద, చివరికి మార్కెట్ యార్డుల్లో తూకం వేసే రోజు కూడా ఏదో రకంగా నష్టపోతూ రైతు దిగాలు పడుతున్నాడు. ప్రభుత్వాలు చేలు పైన నష్టపోతే ఎకరానికి 10000 ఇస్తామని ఇచ్చిన మాట బూటకంగా అనాదిగా మిగిలిపోతే కొట్టుకుపోయి నష్టపోయిన మొలకలెత్తిన తడిసి ముద్దయి రంగు మారిన మాట వరసకు చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని వాగ్దానం చేస్తారే తప్ప వాళ్లకు అందే ఫలం చెందే ఆదాయం అంతంత మాత్రమేనని గుర్తించడం చాలా అవసరం. దాదాపుగా ప్రతి సంవత్సరం ఇదే మాదిరి పరిస్థితులు నెలకొంటున్నాయి వీటికి పరిష్కారాలను వ్యవసాయ రంగనిపును లు మేధావులతో ఏనాడు కూడా ప్రభుత్వాలు ఆలోచించిన దాఖలా లేదు. కష్టపడి చెమటవడ సి బురదలో మట్టి తిని పండించిన పంట కళ్ళముందే నష్టపోతుంటే కన్నీరు తప్ప రైతుకు మిగిలింది ఏమీ లేదు అనే కనీస సోయి ప్రజలకు,ప్రజాస్వామిక వాదులకు కూడా లేకపోతే ఎలా? పాలకులు అనేక వాగ్దానాల రూపంలో తప్పించుకుంటారు కానీ ప్రజలుగా మనం రైతు పక్షాన నిలబడకపోతే మన సమస్యల పరిష్కారంలో రైతుల మద్దతు దొరకదు అని తెలుసుకుంటే మంచిది. అప్పట్లో నెలల తరబడిగా ఢిల్లీ పరిసర ప్రాంతాలలో రైతులు తమ హక్కుల కోసం పోరాడిన సందర్భంగా వందలాదిమంది అసువులు బాసి ఆస్తులు కోల్పోయి అనారోగ్యం పాలైనా తమ డిమాండ్లను ప్రభుత్వానికి ఘాటుగా చెప్పగలిగారు . "తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మనకు దగ్గరగా ఇలాంటి దుస్థితి, పంటచేలు నష్టపోవడం,రైతుల ఆందోళనలు కనిపిస్తున్నాయి కానీ ఈ అకాల వర్షాలకు బహుశా దేశవ్యాప్తంగా కూడా ఇలాంటి దుర్గతియే ఉండి ఉంటుంది అనడంలో అతిశయోక్తి లేదు.అయితే ముఖ్యంగా ప్రస్తుతము తెలంగాణ రాష్ట్రంలో ఇదే సమయంలో ప్రపంచ అందాల పోటీలను ఇక్కడే ప్రారంభించుకోవడం, ఏ ఇతర సమస్యలకు లేని ప్రాధాన్యతను ఆ పోటీలకు ప్రభుత్వం కల్పించడం, అందుకు కోట్ల రూపాయలను ఖర్చు చేయడం, ఇదే సమయంలో రాష్ట్రం ఆర్థికంగా అప్పుల్లో ఉన్నదని వాదన ప్రజల్లో నాటుకుపోవడం, పాలకులు ఆ రకంగా విప్పి చెప్పడం వలన మింగ మెతుకు లేదు కానీ మీసాలకు సంపెంగ నూనె ఎందుకు? అని సామాన్య ప్రజలు కూడా ప్రభుత్వాన్ని నిలదీస్తున్న సందర్భం మనం గమనించవచ్చు. " ఎందుకంటే అందాల పోటీలకు కోట్ల రూపాయలను ఖర్చు చేయడం ప్రభుత్వానికి ప్రాధాన్యత అంశమైతే అంతకుమించినటువంటి అన్నదాతలను ఆదుకునే బాధ్యత పాలకులకు లేదా అని ప్రతి చోటా విమర్శలు వస్తున్నాయి. దానికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికార యంత్రాంగం మంత్రివర్గం ముఖ్యమంత్రితో సహా అధికార పార్టీపై కూడా ఉంటుంది. ప్రభుత్వాలు కూడా ఇలాంటి దయనీయ పరిస్థితులకు సంబంధించి సమగ్రమైనటువంటి శాశ్వత ప్రణాళిక ఆలోచించవలసిన అవసరం ఉంది. వర్షాలు లేక కరువు కాటకాల వలన పండించిన పంట చేతికి రాక ఎంతో మంది రైతులు నష్టపోతూ ఉంటే అరకొర సౌకర్యాల మధ్యన రైతు కష్టపడి పండించిన పంట కూడా చేతికి రాకుండా ఆదాయం లేకుండా అప్పుల పాలు కావడం ఇటీవల కల్లాల వద్ద కుప్పల మీద పడుకున్నటువంటి రైతులు కూడా కొన్నిచోట్ల అసువులు బాసిన సందర్భాలను గమనించినప్పుడు ఎంత ఆందోళనకు రైతు లోకం గురవుతున్నదో మనం అర్థం చేసుకోవచ్చు. "ఎన్నికల్లో నిలబడి గెలిచి అధికారానికి రావడంతోనే పాలకుల బాధ్యత సరిపోదు ప్రజల్లో భాగమైన అన్ని వర్గాల సమస్యలను పరిష్కరించే క్రమంలో సుపరి పాలన అందించకుండా దాటవేతకు పాల్పడిన, వాగ్దానాల రూపంలో భ్రమల్లో ముంచిన, అప్పులు ఆర్థిక పరిస్థితి పేరు చెప్పి వాయిదా వేయడానికి ప్రయత్నించిన ప్రజలు సహించరని తెలుసుకోవడం చాలా అవసరం. పర్యాటక క్షేత్రాల అభివృద్ధి, నూతన నదుల కు పుష్కరాలు, అత్యవసరం లేకపోయినా భవనాల నిర్మాణం, కొత్త రూట్లలో మెట్రో, మహిళలకు ఉచిత బస్సు పేరుతో ఏటా 5000కోట్లు లోటు, ప్రతిష్టకు పోయి ప్రభుత్వం ప్రజలు కోరని ప్రజలు డిమాండ్ చేయని అంశాలకు ప్రాధాన్యతను ఇవ్వడంతో కోట్ల రూపాయలు తక్షణ డిమాండ్ రంగాలకు కాకుండా ఇతర రంగాలకు ఖర్చవుతుఉంటే రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోవడం న్యాయమేనా? "ఒక కుటుంబాన్ని తీసుకున్నప్పుడు ఆదాయాన్ని మించిన ఖర్చు ఉంటే ఏ రకంగా నష్టపోతుందో తెలుసుకొని దానిని భర్తీ చేయడం కోసం కుటుంబ సభ్యులందరికీ తగిన పనిని కల్పించి ఆ లోటును భర్తీ చేస్తారు మరి అలాంటప్పుడు ప్రతినెలా 4500 కోట్లకు పైగా లోటుతో పాలన కొనసాగిస్తే, రావలసినటువంటి ఆదాయాలను ఆలోచించకుండా అశ్రద్ధ చేస్తే, కష్టపడి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న రైతులు కార్మికులు, చేతివృత్తుల వాళ్ళు చిరు వ్యాపారులు ప్రభుత్వం నుండి ఏ సాయం అందకపోయినా స్వయం ఉపాధి పథకాలతో జీవిస్తూ ఉత్పత్తిలో భాగస్వాములై సంపదను పెంచుతూ ఉంటే ప్రభుత్వం ఆలోచించకపోతే ఎలా? అంతకుమించి ప్రజలు ప్రజాస్వామ్యవాదులు, విద్యావంతులు మేధావులు లేదా ఆర్థికంగా ఎదిగిన వర్గాలు కూడా ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యాన్ని రైతులు కార్మికులు చేతివృత్తుల వాళ్ళ వాటాను కృషిని పట్టుదలను ఉత్పత్తిని గమనిం చకుండా ఉన్నంతకాలం కష్టపడి పని చేసే వాళ్లకు ఈ దేశంలో రాష్ట్రంలో గుర్తింపు బహుశా తక్కువే." అంతెందుకు రైతు పండించిన ధాన్యం అనేక రూపాలుగా ఆహార పదార్థాలుగా వినియోగిస్తున్న క్రమం లో హోటల్లు ఫంక్షన్లో కుటుంబంలో విచ్చలవిడిగా దుర్వినియోగం అవుతూ దుబారా జరిగితే ఆకలితో అలమటించే వాళ్ళు ఒకవైపు ఉంటే ఆహారం నేల పాలవుతూ నీటి పాలవుతూ సముద్రం పాలవుతున్న తీరును గమనించినప్పుడు రైతు కష్టాన్ని మనం గుర్తించడం లేదు అని అంగీకరించి తీ రాల్సిందే.ఈ దుబారాను ప్రతి వ్యక్తి అరికట్టడంలో క్రియాశీల భూమిక పోషించ వలసిందే రైతు కష్టాన్ని గౌరవించి గుర్తించవలసింది పోయి ఉత్పత్తిలో భాగస్వాములు అవుతున్న ప్రతి రంగం యొక్క కృషిని గుర్తించకుండా, వారిని అభినందించకుండా ఉంటే చరిత్ర మనలను క్షమించదు. పాలకులుఎప్పుడూ కూడా ప్రజలు రైతులు కార్మికుల డిమాండ్లకు లేదా ఆక్రోసానికి వ్యతిరేకతకు సమాధానమివ్వడానికి ఏదో రకంగా సిద్ధపడతారు తప్పించుకుంటారు.. కానీ ప్రజలుగా విద్యావంతులుగా బుద్ధి జీవులుగా ఎదిగిన పౌర సమాజంగా మనం ఈ కృషిని గుర్తించకుంటే మనం చరిత్రలో నేరస్తులుగా మిగిలిపోయే ప్రమాదం ఉన్నది జాగ్రత్త! ఉత్పత్తిలో భాగస్వాములు అవుతున్న వారి కష్టాలను కన్నీళ్లను పరిష్కరించే క్రమంలో మనం కూడా భాగస్వాములం కావాలి. పాలకుల పైన ఒత్తిడి తీసుకురావాలి! ప్రత్యామ్నాయ మార్గాలను వెతకాలి! మేధావులు ఆయా రంగాల నిపుణులు పరిష్కారాలను కనుగొనాలి! ఆ వైపుగాకు దృష్టి సారించాలని రైతు కంట కన్నీరు రాకుండా దృష్టి పెట్టవలసిన ప్రభుత్వము అందాల పోటీల యావలో పడి రైతును మరిచిపోవద్దని మనసారా కోరు కుందాం!.భిన్న వర్గాల నుండి వస్తున్న విమర్శలకు సరైన సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండాలని ఉంటుందని ఆశిద్దాం.



( ఈ వ్యాసకర్త సామాజిక రాజకీయ విశ్లేషకుడు రాష్ట్ర కమిటీ సభ్యులు చౌటుపల్లి హుస్నాబాద్ జిల్లా సిద్దిపేట తెలంగాణ )

# ఇసుక రిచ్ ప్రారంభించిన మంచిర్యాల ఎమ్మెల్యే..

మాటలు కాదు అభివృద్ధి చేసి చూపిస్తాను...

మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు.

లోకల్ గైడ్ మంచిర్యాల.




మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని నస్పూర్ మున్సిపాలిటీ తాళ్ళపెల్లి గ్రామంలో ఇసుక రిచ్ ను మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేం సాగర్ రావు శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఇసుక అక్రమ రవాణాన అరికట్టేందుకే ఆన్ లైన్ సేవలు ప్రారంభించినట్లు తెలిపారు.ప్రజలు ఇసుకను ఆన్ లైన్ సేవల ద్వారా ప్రభుత్వం నుండి పొందాలని అక్రమ ఇసుక రవాణా దారులకు సహకరించవద్దని కోరారు.ఇకనుండి నియోజకవర్గంలో అక్రమ ఇసుక రవాణా ఉండబోదదని తెలిపారు.అనంతరం మంచిర్యాల పట్టణంలోని మార్కెట్ చౌరస్తాలో స్థానిక వ్యాపారస్తులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.మంచిర్యాల నగరపాలక సంస్థలోని వ్యాపార ప్రాంతాల రహదారుల సుందరీకరణకు 78కోట్ల రూపాయలు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు.మార్కెట్ రోడ్,శ్రీనివాస టాకీస్ రోడ్,వాటర్ ట్యాంక్,వెంకటేశ్వర టాకీస్,శ్రీ విశ్వనాథ ఆలయం,కాలేజ్ రోడ్ లు సుందరీకరణకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు.రహదారుల విస్తరణ,భూగర్భ మురికి కాలువలు,ఫుట్ పాత్ నిర్మాణ పనులను జూన్ మాసంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఆలయం దుకాణాల సముదాయంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న కట్టడాలను తొలగిస్తామన్నారు.తన ఇంటి ముందు నుంచి టూ టౌన్ అనుసంధానంగా ఓవర్ బ్రిడ్జి నిర్మాణం మరో 2నెలలలో చేపట్టనున్నట్లు తెలిపారు.2027 లోపు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించి ప్రజలకు అంకితం చేస్తానని ధీమా వ్యక్తం చేశారు.ఆసుపత్రిలో పేద వారికి ఆధునిక వైద్య సేవలు అందిస్థానని భరోసా ఇచ్చారు.వేంపల్లిలో ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాట్ల ప్రక్రియ వారం రోజుల్లో పూర్తవుతుందని తెలిపారు.లే అవుట్,భూమి కేటాయింపు ఎలా అనే అంశాలపై నిర్ణయం తీసుకుని సకల సౌకర్యాలతో వ్యాపారస్తులకు భూమి విక్రయించనున్నట్లు ఆయన తెలిపారు.ఐటి పార్కులో తాను కూడా అందులో కోడిగుడ్ల ఎగుమతి,మామిడి ఇతర పండ్లు నిలువ చేసే కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయన్నట్లు తెలిపారు.ముల్కల్ల నుండి గోదావరి నదిపై వంతెన నిర్మాణం ప్రక్రియ జరుగుతోందని,అదేవిధంగా ఐటీ పార్కుకు అనుసంధానంగా బసంత్ నగర్ వద్ద విమానాశ్రయం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని తెలిపారు.45కోట్లతో ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపర్చడం వలన విద్యార్థుల సంఖ్య 4వేల800 పెరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తన నిర్ణయం నచ్చడంతో రాష్ట్రంలోని పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు పూనుకున్నారని తెలిపారు.



### అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?

అభివృద్ధి విషయంలో ఎవరు చర్చకు వచ్చిన లెక్కలతో సహా వివరించడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన సవాల్ చేశారు.బిఆర్ఎస్ లా జీఓ లు తీసుకువచ్చి పాలాభిషేఖం చేయడం లేదని పక్కాగా నిధులు తీసుకువస్తున్నానని తెలిపారు.వచ్చే శాసనసభ ఎన్నికల ఏడాది ముందు అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రజల్లో మమేకం అవుతానని తెలిపారు.అంతేకాకుండా స్పోర్ట్స్ స్టేడియం నిర్మించాల్సి ఉందని,నియోజకవర్గంలో 6వేల మందికి రాజీవ్ యువశక్తి పథకం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హాజీ యాత్రకు 4200 మంది బయల్దేరి వెళ్లారు




హైదరాబాద్ (లోకల్ గైడ్ )మే 17:హజ్ యాత్ర యాత్రికులకు వీడ్కోలు హాజీ హౌస్ నుండి పవిత్రమైన మక్కాకు వెళ్లడం జరిగింది మక్తల్ నుండి జిల్లా నారాయణపేట నుండి ఈ పవిత్ర యాత్ర వారి జీవితంలో ఆధ్యాత్మిక శాంతిని సంతోషాన్ని తీసుకురావాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి సయ్యద్ ఫసి హుస్సేన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం యాత్రికులకు అన్ని సౌకర్యాలు కల్పించిందని సయ్యద్ పసి హుస్సేన్ తెలిపారు హాజ్ కమిటీ ఆఫ్ ఇండియా సమన్వయంతో రవాణా వసతి సౌకర్యం వైద్యం సదుపాయం వంటి ఏర్పాట్లు చేశామని ఆయన పేర్కొన్నారు 2025 హాజీ యాత్రికులు కోసం తెలంగాణ నుంచి సుమారు 4200 మంది యాత్రికులు మొక్కకు వెళ్లారు హైదరాబాద్ ద్వారా సౌదీ అరేబియాకు బయలుదేరుతున్నారు జూన్ 10వ తేదీ నుంచి జూలై 10వ తేదీ వరకు మదీనాలోని హాజీ కార్యక్రమాల్లో పాల్గొనుటకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అది యాత్రికులకు మంచి సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు హాజీ కమిటీ చైర్మన్ కుసో పాషా బియ్యం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓ బేధుల కొత్వాల్ తెలిపారు హాజ్ యాత్రకు తిరిగి రావలసింది రావాలని దేవుని కోరుతున్నామని ఆయన తెలిపారు

## ఎక్సలెన్స్ ఇన్ యాంటీ నార్కొటిక్స్ అవార్డును అందుకున్న హైదరాబాద్ సిపి సివి ఆనంద్



హైదరాబాద్ **(లోకల్ గైడ్ ) :** సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్. దుబాయ్‌లో జరిగిన అంతర్జాతీయ పోలీస్ సమ్మిట్‌లో అవార్డు అందుకున్న సీపీ 138 దేశాలతో పోటీపడి ప్రపంచంలోనే తెలంగాణ నంబర్ వన్ గా నిలవడంపై సీవీ ఆనంద్ ను అభినందించిన సీఎం.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ..



మంచిర్యాల లోకల్ గైడ్. : బెల్లంపల్లి పట్టణం15వ వార్డుకు చెందిన పులాల ప్రతాప్ కు 25వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును స్థానిక కాంగ్రెస్ నాయకులు చింతల లోకేశ్వర్ శనివారం అందజేశారు. బాదితుడికి అనారోగ్య కారణంగా శస్త్రచికిత్స జరుగగా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడని, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డ వినోద్ ఆయన దరఖాస్తును పరిశీలించి సహాయనిధి మంజూరయ్యేలా కృషి చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదల పాలిట వరం లాంటిదని,ఈ పథకం ఎంతో మంది పేదలకు అత్యవసర సమయాల్లో వైద్య ఖర్చులకు ఉపయోగపడుతుందని అన్నారు.

## ప్రపంచ సుందరి పోటీల్లో గచ్చిబౌలి లో పోటీలు






హైదరాబాద్ (లోకల్ గైడ్) మే 17: భాగంగా గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న స్పోర్ట్స్ ఫైనల్స్ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, మిస్ వరల్డ్ ఫౌండర్ జూలియా మోర్లీ, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, ఎంపీ, బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీబాల, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ మల్లారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ టూరిజం హనుమంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు. హాజరైన మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు : క్రీడాకారులు తాంగ్ -త మార్షల్ ఆర్ట్స్ , రోలర్ స్కేటింగ్ ప్రదర్శన చేశారు. మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ యోగాసనాలు చేశారు




అనంతరం బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడారు.

## దివ్యాంగులకు వీల్ చైర్ లను అందజేసిన జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్




లోకల్ గైడ్: ఖమ్మం : బోనాల నిలయం ఎన్నారై ఫౌండేషన్ కార్యాలయంలో ఆరుగురు దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ వీల్ చైర్ లను అందజేశారు . వికలాంగులకు వారికి మెరుగైన జీవన సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తున్న ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సేవలను అభినందించారు . ఈ కార్యక్రమంలో ఎన్నారై ఫౌండేషన్ యూఎస్ఏ అధ్యక్షులు శ్రీ బయ్యన బాబురావు , ఎన్నారై ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీ బోనాల రామకృష్ణ , కార్యదర్శి బండి నాగేశ్వరరావు , పసుమర్తి రంగారావు , వాసిరెడ్డి శ్రీనివాస్ , బత్తుల రాజేశ్వరి , సునీత , దొడ్డపనేని కృష్ణారావు , అర్జునరావు , అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు .

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన,జైలు శిక్షలే...

**ప్రమాదాల నివారణే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు...**

**మద్యం సేవించి ప్రమాదాలకు కారణమైతే కేసులు నమోదు.**

**మద్యం సేవించి పట్టుబడిన1785 మందిపై కేసులు నమోదు.**

**జిల్లా ఎస్ పి డివి శ్రీనివాస రావు...**




లోకల్ గైడ్ మంచిర్యాల. : జిల్లా వ్యాప్తంగా గడిచిన నాలుగు నెలల్లో జిల్లాలోని పోలీస్ స్టేషన్ లలో మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన1785మందిపై కేసులు నమోదు,వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి కోర్ట్ ద్వారా 646మందికి,మొత్తం 9 లక్షల 33వేల 331రూపాయల జరిమానాలు విధించినట్లు ఆయన తెలిపారు.మరో 1139 కేసులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు.ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు,వాహన తనిఖీలు నిర్వహిస్తామని,తరచు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తు పట్టుబడిన వ్యక్తుల డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫార్సు చేస్తామని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు,ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు ప్రమాదాల నివారణ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అదేవిధంగా మైనర్లు వాహనాలు నడుపుతు పట్టుపడితే వారి తల్లిదండ్రులే బాధ్యత వహించాలని హెచ్చరించారు.వాహనదారులు,రోడ్డు నియమాలు పాటిస్తు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.మద్యం సేవించి వాహనాలు నడపవద్దని,తద్వారా జరిగే ప్రమాదాల వలన కుటుంబ ఆర్థిక పరిస్థితులు చితికిపోయే అంశాలపై పోలీస్ శాఖ కౌన్సిలింగ్ ద్వారా వివరించనున్నట్లు తెలిపారు.మద్యం సేవించి పట్టుబడిన వారికి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తు కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.మద్యం సేవించి మొదటిసారి పట్టుబడినా,2వసారి పట్టుబడిన వారు సేవించిన మద్యం మోతాదులను బట్టి తప్పనిసరిగా శిక్షలు విధించబడతాయని,ట్రాఫిక్ నియంత్రణపైన,మద్యం తాగి వాహనాలు నడిపేవారిపైన కఠినంగా వ్యవహరించడమే కాకుండా వారికి నిరంతరం కౌన్సిలింగ్‌లు ఇవ్వడం, సూచనలు చేయనున్నట్లు తెలిపారు.అంతేకాకుండా రోడ్డు ప్రమాదాల వలన కలిగే నష్టాలను పాఠశాలలు,కళాశాలలకు వెళ్లి విద్యార్థులతో మమేకమై పాటించాల్సిన నియమాలు వివరించడం వంటి కార్యక్రమాలు జిల్లా పోలీస్ శాఖ చేపడుతుందని తెలిపారు.

## పాకిస్థాన్ తో యుద్ధం జరిగినపుడు ఇందిరమ్మ మహిళా శక్తిని ప్రపంచానికి చాటారు

**విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాంలో**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీచ్ స్క్రోలింగ్ పాయింట్స్..**





హైదరాబాద్ (లోకల్ గైడ్) మే 17: ఇండియా చైనా యుద్ధం జరిగినపుడు, 1971 లో పాకిస్థాన్ తో యుద్ధం జరిగినపుడు ఇందిరమ్మ మహిళా శక్తిని ప్రపంచానికి చాటారు. దేశాన్ని గెలిపించిన శక్తి మహిళా శక్తి మహిళా శక్తిని కాంగ్రెస్ ఎప్పుడూ తక్కువ అంచనా వేయలేదు దేశానికి మహిళలు ఆదర్శం%॰% మహిళా శక్తి దేశానికి అండ అని నిరూపించినా ఘనత కాంగ్రెస్ ది రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తికి చేయూతనిచ్చే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తోంది ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి మహిళలకు సోనియమ్మ నజరానా అందించారు మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ లాభాల బాటలో నడుస్తోంది ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ఆడబిడ్డలకు అప్పగించాం విద్యార్థుల యునిఫార్మ్ కుట్టుపనిని మహిళా సంఘా లకు అప్పగించి వారికి భరోసా





అందించాం వ్యాపారంలో మహిళలను ప్రోత్సహిస్తున్నాం పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాలను చేసేందుకు మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నాం అదానీ, అంబానీలకు పరిమితమైన వ్యాపారాలను మహిళలు చేసేలా ప్రోత్సహిస్తున్నాం శిల్పారామంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు స్టాల్స్ ను కేటాయించాం ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడినప్పుడే రాష్ట్రం ఆర్థికంగా పురోగతి సాధిస్తుందని మేం నమ్ముతున్నాం



స్వయం సహాయక సంఘాల సభ్యుల సంఖ్యను కోటికి పెంచుకోవాలని కోరుతున్నా మీ రేవంతన్నగా మీకు ప్రోత్సాహం అందిస్తా%॰ %దేశంలో 16 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు అప్పు ఇస్తే ఎగ్గొట్టి దేశం విడిచి వెళ్లారు కానీ ఆడబిడ్డలకు అప్పు ఇస్తే.. ఒక్క రూపాయి ఎగ్గొట్టకుండా వడ్డీతో సహా చెల్లిస్తున్నారు ఆర్థిక క్రమశిక్షణ మా ఆడబిడ్డల సొంతం ఇప్పటికే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని మహిళలకు అప్పగించాం మీరు సమర్థవంతంగా నిర్వహిస్తే అవసరమైతే మరో వెయ్యి మెగావాట్ల సోలార్విద్యుత్ ఉత్పత్తి వ్యా పారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నాం స్వయం సహాయక సంఘాల మహిళలు ఉత్పత్తి చేసిన వాటినే రాష్ట్రా నికి వచ్చే అతిథులకు బహుమతులుగా అందిస్తున్నాం మా ఆడబిడ్డలను ప్రోత్సహించడమే మా ప్రభుత్వ విధా నం పట్టణ ప్రాంతాల్లో ఉన్న మహిళలను స్వయం సహాయక సంఘాలలో చేర్చేందుకు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం




# జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టే బాధ్యత డీలర్లదే

## – జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ : జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టే పూర్తి బాధ్యత డీలర్లపై ఉన్నదని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. శనివారం ఐడీఓసీ సమావేశం హాల్ నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సౌజన్యంతో డీలర్లకు ఈ-పోస్ యంత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస రావుతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నకిలీ విత్తనాలను అరికట్టి, అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈసారి రుతుపవనాలు ముందుగానే వస్తుండటంతో, వానలు ముందుగానే కురిసే అవకాశముందని వాతావరణ శాఖ చేసిన సూచనల మేరకు రైతులు ఖరీఫ్ పంటకు సిద్ధమవుతున్నారన్నారు. జిల్లాలో రైతులు ఎన్నో ఆశలతో పత్తి సాగు చేస్తారని, నకిలీ విత్తనాల వలన వారి శ్రమ వృథా కాకుండా చూడాల్సిన బాధ్యత డీలర్లపై ఉందని పేర్కొన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించకుండ నాణ్యమైన ప్రభుత్వ గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలు మాత్రమే విక్రయించాలన్నారు. ఇట్టి విషయంలో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. విత్తనాలు, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం తగదని హితవు పలికారు. దుకాణాలను స్వయంగా సందర్శించి తనిఖీలు చేస్తామని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, తప్పనిసరిగా పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రథమ లక్ష్యంగా అధికారులు, డీలర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం మేరకు రైతులు నకిలి విత్తనాలతో మోసపోకుండా వాటి సరఫరా పై పూర్తి స్థాయిలో నిఘా ఉంచి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని అన్నారు. నకిలీ విత్తనాల పై రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అలాగే వ్యవసాయ శాఖ అధికారులతో కలసి తనిఖీలు చెయ్యడం జరుగుతుందని అన్నారు. గతంలో నకిలీ సీడ్స్ విషయంలో చాలా కేసులు నమోదు అయ్యాయని, గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ యంత్రాంగం తీసుకున్న చర్యల వల్ల నకిలీ విత్తనాల కేసులు తగ్గాయని అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాలోకి వరి ధాన్యం రాకుండా జిల్లా సరిహద్దులో 6 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నివారించడం జరిగిందన్నారు. ఈసారి ఋతు పవనాలు ముందస్తుగా వచ్చే అవకాశం ఉన్నందున డీలర్లు రైతులకు మంచి నాణ్యమైన విత్తనాలు అందజేయాలని, రైతులను మోసం చెయ్యాలనే ఉద్దేశ్యంతో నకిలీ విత్తనాలు అమ్మిన, సరఫరా చేసేవారిపై పీడీ యాక్ట్ కేసులు సైతం నమోదు చేయబడతాయని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా వాటి సమాచారం ఉన్న పోలీస్ లేదు వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని, డీలర్స్, షాపు యజమానులు బాధ్యులు కావద్దని కోరారు. అనంతరం కలెక్టర్ విత్తనాల సరఫరాలో పారదర్శకత కోసం కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి సౌజన్యంతో కొత్త ఈ-పాస్ మిషన్ యంత్రాలను 511 మందికి డీలర్లకు అందజేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంలో ఈ మిషన్ ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సంగీత లక్ష్మి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, డిఎస్పీ మొగలయ్య, మండల వ్యవసాయ శాఖ అధికారులు, కోరమాండల్ ప్రతినిధి గోవింద్ రావు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారం ఎలా సాగుతోందమ్మా..?

**కొత్తగూడెం కలెక్టరేట్ లోని మహిళా శక్తి క్యాంటీన్ సందర్శనలో డిప్యూటీ సీఎం భట్టి, ఎంపీ రఘురాం రెడ్డి**



లోకల్ గైడ్/ ఖమ్మం కొత్తగూడెం: “ఎలా ఉన్నారమ్మా.. వ్యాపారం బాగా జరుగుతోందా..?” అంటూ..కొత్తగూడెం కలెక్టరేట్ లోని ఇందిరా మహిళా శక్తి కాంటీన్ నిర్వాకులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఆత్మీయంగా పలకరించి వివరాలు తెలుసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శనివారం పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు విచ్చేసిన సందర్భంగా.. కలెక్టరేట్ లోని హెలిప్యాడ్ కు చేరుకున్న డిప్యూటీ సీఎం, ఎంపీ రఘురాం రెడ్డి...కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లతో కలిసి లిఫ్ట్ సమీపంలో గల కాంటీన్ ను సందర్శించి.. లాభసాటిగా నిర్వహిస్తున్నారా..? అంటూ అడిగారు. “బాగుంది సార్.. క్యాంటీన్ బాగానే నడుస్తోంది..”అంటూ నిర్వాకులైన మహిళలు బదులివ్వగా.. సంతోషం వ్యక్తం చేశారు. ఆ తర్వాత.. డిప్యూటీ సీఎం భట్టి, ఎంపీ రఘురాం రెడ్డి అక్కడ కాఫీ సేవించి.. అధికారులతో సమావేశానికి వెళ్లారు.

## మినీ అంగన్వాడి టీచర్లకు 13,650 జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఆడే పు వరలక్ష్మి




హైదరాబాద్(లోకల్ గైడ్) మే 17:తెలంగాణ రాష్ట్ర మినీ అంగన్వాడీ టీచర్ల అసోసియేషన్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షు రాలు ఆడెపు వరలక్ష్మి కోరారు శనివారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 12 నెలలుగా పెండింగ్లో జీతాన్ని ఇప్పటికైనా ప్రభుత్వ ఖాతాలో జమ చేయాలని కోరారు అంగన్వాడి కేంద్రాల్లో హెల్పర్లను నియమించాలని ఆమె డిమాండ్ చేశారు మినీ అంగన్వాడీలకు ప్రభుత్వ భద్రత కల్పించాలని ఆమె కోరారు ప్రభుత్వం ఇప్పటికైనా మమ్మల్ని గుర్తించి మా సమస్యలకు పరిష్కారం చూపి ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాన్ని జమ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు గతంలో 7800 మాత్రమే జీతం ఇచ్చేదని ప్రభుత్వం 13 వేలకు జీతం ఇస్తూ జీవోను జారీ చేసిందని మూడు నెలలు జీతాలు ఇచ్చి తర్వాత 7800 మాత్రమే ఇస్తున్నారని ఆమె ఆరోపించారు ప్రభుత్వం మానవత దుఃఖంతో ఆలోచించి తమకు న్యాయం చేయాలని ఆమె కోరారు ప్రభుత్వం 13,650 రూపాయలు మాత్రమే జీతం పెంచి ఇచ్చేదని ఆమె గుర్తు చేశారు ఈ సమావేశంలో పలువురు మహిళా సంఘం నేతలు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# కడెం పరివాహక ప్రాంతాల్లో ముంపు నివారణకు పటిష్టమైన చర్యలు

## కడెం ప్రాజెక్టును పరిశీలించిన ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ : లోకల్ గైడ్ : కడెం నది పరివాహక ప్రాంతాలు ముంపునకు గురికాకుండా అవసరమైన పటిష్ట చర్యలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన కడెం ప్రాజెక్టును సందర్శించి, గేట్ల పనితీరు, వరద నియంత్రణ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్ డి ఆర్ ఎఫ్ డిప్యూటీ కమాండర్ దామోదర్ సింగ్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ప్రాజెక్టు వద్ద జరిగిన విస్తృత సమీక్షలో ప్రత్యేక కార్యదర్శి పాల్గొన్నారు. గతంలో ప్రాజెక్టులో నీటి మట్టం పెరిగిన సమయంలో గేట్లు ఎత్తే ప్రక్రియలో లోపాలు తలెత్తిన నేపథ్యంలో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినట్టు జిల్లా కలెక్టర్ వివరించారు. దీనిపై స్పందించిన అర్వింద్ కుమార్, అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కడెం, దస్తురాబాద్ మండలాల్లో వరద ముప్పుకు గురయ్యే 10 నుంచి 12 గ్రామాల్లో మెరుగైన అలారం వ్యవస్థ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వర్షాలు అధికంగా కురిసినప్పుడు వరద నీటిని సమర్థవంతంగా నియంత్రించేందుకు నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం ప్రాజెక్టు నిర్వహణ తీరును పరిశీలించిన ప్రత్యేక కార్యదర్శి ఇంజనీరింగ్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, ఎస్ ఈ రవీందర్, ఈఈ విట్టల్, తహసిల్దార్లు ప్రభాకర్, సర్ఫరాజ్, ఎం పి డి ఓ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు.



గద్వాల, లోకల్ గైడ్ : జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులను ఆదేశించారు. శనివారం తమ ఛాంబర్ నందు ఇంటర్ పరీక్షల నిర్వహణపై ఆయా శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ, ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 22 నుండి 29 వరకు రెండు సెషన్లలో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయని వివరించారు. సప్లిమెంటరీ పరీక్షలకు 3,421 మంది విద్యార్థులు (ఫస్ట్ ఇయర్: 2,248, సెకండ్ ఇయర్: 1,173) హాజరవుతారని, ఇందుకు అవసరమైన 11 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలన్నారు. మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని ఆదేశించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు రవాణా సౌలభ్యం కల్పించేందుకు ఆర్టీసీ బస్సులు నడపాలంటూ అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో మెడికల్ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ : లోకల్ గైడ్: ఉపాధ్యాయులే సమాజ నిర్మాణానికి మూలస్తంభాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. పట్టణంలోని నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో శనివారం నుంచి ప్రారంభమైన ఐదు రోజులపాటు ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ బోధకుడిగా ఎదిగితేనే విద్యార్థులు విజేతలుగా మారగలరన్నారు. బోధనా నైపుణ్యాలు మెరుగుపడితే పఠన, లెక్కింపు, విశ్లేషణాత్మక ఆలోచనా సామర్థ్యాలు విద్యార్థుల్లో పెరుగుతాయన్నారు. పాఠశాల దశ నుండే విద్యార్థుల్లో లక్ష్య నిర్ధారణ అలవాటు చేయాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన బోధన పద్ధతులను అవలంబించాలన్నారు. ఉపాధ్యాయులు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ విద్యార్థులకు ఉత్తమ విద్య అందించాలని సూచించారు. ఐదు రోజుల శిక్షణ తరగతులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పి. రామారావు, విద్యాశాఖ అధికారులు వి. నర్సయ్య, లింబాద్రి, జిల్లా ఉపాధ్యాయ శిక్షణ నిపుణులు, తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి హాస్పిటల్ ను సందర్శించిన-ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి లోకల్ గైడ్ : వనపర్తి పట్టణం గంజి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మీనాక్షి హాస్పిటల్ ను శనివారం వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి నిర్వాహకురాలు శ్రావ్యతో ఎమ్మెల్యే మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో పూర్తి స్థాయి డయాబెటికల్ ఆసుపత్రిగా దీనిని ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వండి ...ఏ సంస్థలు/ కార్యకర్తలు వాహనాలను స్వయంగా అడ్డుకోవద్దు

## ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు: పోలీస్ కమిషనర్



లోకల్ గైడ్: ఖమ్మం: పశువుల అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం వుంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఏ సంస్థలు/ కార్యకర్తలు/ఇతరులు ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి వాహనాలను స్వయంగా అడ్డుకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ఇప్పటికే ఏడు చెక్ పోస్టుల ద్వారా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరిగిందని, చట్టవిరుద్ధంగా ఆవులు, దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించామని తెలిపారు. పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు స్పష్టం చేశారు. అక్రమ రవాణానియంత్రించేందుకు నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారివాహనాలు సీజ్ చేస్తారని పెర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకునేలా అవసరమైన చోట్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# అనుమానిత కేసులో వ్యక్తి అరెస్టు



మంచిర్యాల లోకల్ గైడ్ : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం పెద్దబూద గ్రామంలో ఈనెల 8న జరిగిన గొడవలో గాయాల పాలైన ఉరడి లక్ష్మణ్ అనే వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందడంతో దాడికి పాల్పడిన నిందితుడు ఉరిడి శంకర్ ను అరెస్టు చేసి కోర్టులో హజరుపరిచినట్లు రూరల్ సిఐ అబ్జలుద్దీన్ తెలిపారు. శనివారం సిఐ కార్యాలయంలో ఆయన వివరాలు తెలిపారు. పెద్దబూద గ్రామానికి చెందిన ఊరడి లక్ష్మణ్,ఊరడి లచ్చయ్య లకు మధ్య 4గుంటల భూమి విషయంలో చిన్న చిన్న గొడవలు జరుగుతుండేవని తెలిపారు. భూమి వివాదం పరిష్కరించుకునేందుకు మాట్లాడుకుందామని లక్ష్మణ్,లచ్చయ్య కు తెలియజేసినప్పటికీ వచ్చేవాడు కాదని దీంతో వారి మధ్య భూమి సమస్య అలానే ఉన్నదని,భూమి సమస్యను పరిష్కరించుకోవడానికి ఈనెల 8న రాత్రి 8 గంటల సమయంలో మృతుడు లచ్చయ్య ఇంటికి వెళ్లి అడుగుతుండగా అతని కొడుకు శంకర్ నీతోటి ఏంటి మాట్లాడేదని అతని బలంగా కడుపులో పిడిగుద్దులు గుద్దినట్లు తెలిపారు. మృతుని కుమారుడు రమేష్ కూడ విషయం తెలిసి అక్కడికి వెళ్లి తన తండ్రిని తీసుకొని ఇంటికి వెళ్ళాడు అర్ధరాత్రి వేళ తండ్రి కడుపు నొస్తుందని తెలియజేయడంతో స్థానిక ఆర్ఎంపి డాక్టర్ వద్దకు తీసుకెళ్లి ఇంజక్షన్ ఇప్పించ్చి ఇంటికి తీసుకెళ్లాడని,మరుసటి రోజు కూడా కడుపు నొస్తుందంటే బెల్లంపల్లి ఆసుపత్రి అక్కడి నుండి మంచిర్యాల ఆసుపత్రికి వెళ్లాలని అక్కడ చికిత్స పొందుతు ఈనెల 13న లక్ష్మణ్ మృతి చెందాడని,దీంతో మృతుని కొడుకు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని వైద్యుల పోస్టుమార్టం రిపోర్ట్ ప్రకారం నిందితుని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సిఐ తెలిపారు. ఈ సమావేశంలో తాళ్లగురిజాల రమేష్ సిబ్బంది పాల్గొన్నారు .

# విత్తనాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

- లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ శ్రీనివాసులు.



గద్వాల, లోకల్ గైడ్ : విత్తనాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలని లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ బి. శ్రీనివాసులు, లక్ష్మణస్వామి అన్నారు. శనివారం గద్వాల మండలం కుర్వపల్లి గ్రామలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ బి. శ్రీనివాసులు, లక్ష్మణస్వామి పాల్గొని రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయం రైతుల చట్టాలను, సీడ్ చట్టాలపై రైతులకు వివరించారు. రైతులు విత్తనాలు ఏ సమయంలో కచ్చితంగా రషీదును అడిగి తీసుకోవాలని కోరారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకు నాణ్యమైన విత్తనాలను ఎరువులను, మందులను కొనుగోలు చేయాలని చెప్పారు. పట్టణంలో నకిలీ విత్తనాల విషయంలో రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. రైతులకు ఏమైనా చట్టపరమైన సమస్యలు ఎదురైనప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు గాని, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 08546-272677 కు ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గాయత్రి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ బి. శ్రీనివాసులు, లక్ష్మణస్వామి పాల్గొన్నారు.

# డి.ఎస్.పి కార్యాలయం ప్రారంభించిన -ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పి డి.ఎస్.పి

- ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరం పాటుపడదాం,



వనపర్తి లోకల్ గైడ్ : ప్రతి ఒక్కరం కలిసి పనిచేస్తూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడదామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో డి.ఎస్.పి కార్యాలయం ప్రారంభించిన కార్యక్రమంలో కలెక్టర్ ఆదర్శ సురభి, ఎస్పి రావుల గిరిధర్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. గతంలో మర్రికుంట లోని ఒక అద్దె భవనంలో కొనసాగే డి.ఎస్.పి కార్యాలయం శనివారం వనపర్తి ఆర్డిఓ కార్యాలయం పక్కన గల డి.ఎస్.పి కార్యాలయ సొంత భవనాన్ని పునరుద్ధరించుకొని పునః ప్రారంభించుకున్నట్లు వారు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...

శాంతి భద్రతల పరిరక్షణలో వనపర్తి నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందుండాలని అందుకు తను అన్ని విధాల సహకరిస్తారని పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలో, వనపర్తి మండలంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు తనవంతుగా 20 లక్షల రూపాయలు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. వనపర్తి పట్టణంతోపాటు పెబ్బేర్ పట్టణానికి సైతం మరో సర్కిల్ కార్యాలయం, వనపర్తి పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నేరాలు, దొంగతనాలు ఇతరత్రా సంఘ వ్యతిరేక కార్యక్రమాలను పూర్తిస్థాయిలో అణిచివేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా పోలీసు వ్యవస్థ వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనటి కృష్ణయ్య, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు కొత్తకోట వనపర్తి సీఐ లు, ఎస్సై లు, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోవధ చట్టాన్నినిషేధ చేయాలని యుగ తులసి ఫౌండేషన్ చైర్మన్ కే శివకుమార్ డిమాండ్ చేశారు






హైదరాబాద్ (లోకల్ గైడ్ )మే 17: శనివారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోవధ చేస్తూనే ఉన్నారని అరికట్టడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తిగా




విఫలమయ్యారని విమర్శించారు ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ పేరుతో హిందువులకు గోమాత ఎంతో పవిత్రమైనదని దాన్ని పక్కనపెట్టి గోవధ చేస్తున్నారని ఆయన ఆరోపించారు బక్రీద్ పండుగ రోజున హిందువుల మనోభావాలను దెబ్బతీయవొద్దని ముస్లిం నేతలు కూడా సహకరించాలని ఆయన కోరారు ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని ఆయన కోరారు డిజిపి ,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు గోశాలకు గోమాతలను తీసుకుని వస్తుంటే ముస్లిం నేతలు అడ్డుకుంటున్నారని తమ సభ్యులపై కేసులు నమోదు చేస్తున్నారని ఆయన ఆరోపించారు ప్రపంచ సుందరీమణులకు ఇస్తున్న ప్రాముఖ్యత గోమతలకు ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు మహిళలకు 250 కోట్ల రూపాయలు కేటాయించి ఖర్చు చేస్తున్నారని 8 తులాల బంగారాన్ని ఒక్కొక్కరికి అందజేస్తున్నారని ఆయన ఆరోపించారు పశువులను ఎద్దు దున్నే గేదె చంపాలంటే వారికి మనసు ఎలా వస్తుందని ఆయన ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఆంజనేయులు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు

# బెల్లంపల్లి తాహసిల్దార్ గా ఎల్ కృష్ణ...



లోకల్ గైడ్ మంచిర్యాల. : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండల తాహసిల్దార్ గా ఎల్ కృష్ణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బెల్లంపల్లి ఆర్డిఓ కార్యాలయంలో సూపరిండెండెంట్ గా పనిచేస్తున్న ఆయనను జిల్లా కలెక్టర్ బెల్లంపల్లి తాహసిల్దార్ గా నియమించారు. గతంలో ఇక్కడ పనిచేసిన జోత్స్న ను బెల్లంపల్లి మండలంలో పలు వివాదాల కారణంగా తాండూర్ తాహసిల్దార్ గా బదిలీ చేశారు.

# సిపిఐ కార్యదర్శిగా సమ్మయ్య



శంకరపట్నం,, లోకల్ గైడ్,,, శంకరపట్నం మండలం శాఖ సిపిఐ కార్యదర్శిగా పిట్టల సమ్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,, శనివారం శంకరపట్నం మండల కేంద్రంలో సిపిఐ కార్యకర్తల సమావేశం నిర్వహించారు, ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి హాజరైనారు సందర్భంగా మండల శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు అశోక్ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మల్లవ్వ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# స్వయం ఉపాధి పై దృష్టి సారించి సన్మార్గంలో టీ స్టాల్ ను ప్రారంభించిన -ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి లోకల్ గైడ్ : యువత ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలను సద్వినియోగ పరుచుకుంటూనే స్వయం ఉపాధిపై దృష్టి సారిస్తే భవిష్యత్తు బాగుంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణం జంగిడి పురంలో పామిరెడ్డిపల్లి గ్రామ యువకుడు పానుగంటి భాస్కర్ ఏర్పాటు చేసుకున్న "టీ స్టాల్ "ను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శనివారం ప్రారంభించారు. యువకులు స్వయం ఉపాధి పై దృష్టి సారించి సన్మార్గంలో నడిస్తూ తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండాలని టీ స్టాల్ ఏర్పాటు చేసుకున్న భాస్కర్ తో పాటు పలువురు యువకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్లు, లక్కాకుల సతీష్, పామిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీశైలం, తిక్కన్న, మణిగిల్ల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి జాతర



కొత్తగూడెం (లోకల్ గైడ్) ప్రతినిధి : మండల పరిధిలోని చుంచుపల్లి తండా లో పెద్దమ్మ తల్లి జాతర ను శనివారం ఘనంగా నిర్వహించారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతర సందర్భంగా అక్కడ పూజారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా అడవి నుండి పెద్దగుట్ట నుండి సర్వల్ కర్రలను తీసుకొస్తారు. ఈ కర్రలు తేవడానికి రెండు రోజులుగా కమిటీ సభ్యులు ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తారు. సాయంత్రము ఈ సర్వేలను తీసుకువచ్చి గుడి చుట్టూ మూడు ప్రదర్శనలు నిర్వహిస్తారు. ఈ ఊరేగింపులో అనేకమంది యువకులు గ్రామస్తులు భారీగా పాల్గొంటారు. ఈ జాతరలు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరేగింపు అనంతరం ఆ కర్రలను కనులను నరికి మొక్కలు చేసి ఆదివారం ఉదయం తెల్లారి జామున. హెూమ గుండము నిర్మిస్తారు. అమ్మవారికి మేకపోతులు కోళ్లను బలిస్తారు.

## వరి కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని -అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు ఆదేశించారు.





వనపర్తి లోకల్ గైడ్ : శనివారం బుద్ధారం, పొల్కే పహాడ్, గోపాల్ పేట, ఎదుట్ల, చెన్నారం వరి కొనుగోలు కంద్రాలతో పాటు చిట్యాల గోదామును అదనపు కలెక్టర్ సందర్శించారు. వరి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, తూకం చేసిన వెంటనే ధాన్యాని మిల్లులు, గోదాములకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. అకాల వర్షాలు పడుతుండటంతో వడ్లు తడచిపోకుండా టార్పాలిన్ కప్పాలని నిర్వాహకులను ఆదేశించారు. వడ్లకు సరైన తేమ నమోదు అయిన వెంటనే తూకం చేసి ధాన్యం మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు ప్రతి కొనుగోలు కేంద్రానికి లారీలు ప్రతిరోజూ వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు నిబంధనల ప్రకారం తాలు, గడ్డి లేని నాణ్యమైన వడ్లను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులను సూచించారు.

## చట్ట ప్రకారమే భూభారతి



కామారెడ్డి:లోకల్ గైడ్: భూ భారతి డెస్క్ వర్క్ చట్టం ప్రకారం నిర్వహించాలని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.విక్టర్ అన్నారు. శుక్రవారం లింగంపేట్ మండలం మోతె, లింగంపల్లి కుర్ద్ గ్రామాలలో చేపడుతున క్షేత్ర పరిశీలనలు, డెస్క్ వర్క్ లను ఆయన పరిశీలించారు. ఆయన వెంట రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పాల్వంచలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం (లోకల్ గైడ్) ప్రతినిధి: కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనగర్ కాలనీ నెహ్రూ నగర్ శివనగర్ పేట చెరువు శ్రీనివాస్ కాలనీ అయ్యప్ప నగర్ ప్రాంతాలలో రూ 1 కోటి 95 లక్షల 90 వేల నిధులతో సీసీ రోడ్లు సిసి డ్రైన్లకు కూనంనేని సాంబశివరావు శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పాల్గొన్నారు. ఈ సందర్బంగా నాగా సీతారాములు మాట్లాడుతు శనివారం పాల్వంచ పరిధిలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఎంపీ రామ సహాయం రఘు రాంరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రానున్నారని వారి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ధారా ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ సుజాత డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు స్థానిక కాంగ్రెస్ సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం తెలంగాణ ప్రభుత్వ పథకం

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత:



రాజన్న సిరిసిల్ల జిల్లా: లోకల్ గైడ్: సిరి సిల్లా: లబ్ధిదారులకు గణేష్ నగర్ 21 వ వార్డు టి ఆర్ఎస్ నాయకులు ఎలుక వెంకన్న చేతుల మీదుగా కోడం వనిత కు టుంబానికి 13,500/- రూపా యల సీఎం సహాయ నిధి నుండి చెక్కు మంజూరు చేసి పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా 21 వ వార్డు టిఆర్ ఎస్ నాయకులు ఎలుక వెంకన్న మాట్లాడుతూ ఇట్టి సహాయాన్ని నిరుపేదలకు అందించిన మంత్రి తారక రామారావు చొరవతో నిరుపేదలకు సహాయం అందిందని ఈ పథకం వల్ల నిరుపేదలు ఎంతో ధీమాగా ఉన్నారని తెలిపారు, చెక్కును అందుకున్న కోడం వనిత కుటుంబ సభ్యులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు, ఇందుకు సహకరించిన కల్వకుంట్ల మంత్రి తారక రామారావు కు మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తామెంతో రుణపడి ఉన్నామని తెలిపారు, ఇట్టి కార్యక్రమంలో ఎలుక వెంకన్న 21వ వార్డు టిఆర్ఎస్ నాయకులు మరియు శీను, రాజేందర్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం భవనం రెనోవేషన్ కు నిధులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్

-సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం ప్రారంభించిన

-ఎమ్మెల్యే కలెక్టర్ ఎస్పీ డీఎస్పీ

వనపర్తి లోకల్ గైడ్ : శాంతి భద్రతలు, ఫ్రెండ్లీ పోలీస్ గా వనపర్తి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచేందుకు పోలీస్ శాఖకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని స్తానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. శనివారం పోలీస్ హెడ్ క్వార్టర్ వద్ద పాత భవనానికి రెన్యువేషన్ చేసిన సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలు బాగుండాలంటే పోలీస్ శాఖకు మౌలిక సదుపాయాలు బాగుండాలని అందుకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. శాంతి భద్రతలు, ఫ్రెండ్లీ పోలీస్ విషయంలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో







వనపర్తి జిల్లాను అగ్రస్థానంలో ఉంచాల్సిన బాధ్యత పోలీసు అధికారులపై ఉందని అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించే పోలీస్ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో డీఎస్పీ కార్యాలయాన్ని రెనోవేషన్ చేయించి శనివారం పునఃప్రారంభోత్సవం చేశారు. భవనం రెనోవేషన్ కు నిధులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. వనపర్తి పట్టణానికి, మండలాలకు పోలీస్ శాఖకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చుకునేందుకు తన స్వంత నిధుల నుండి రూ. 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలో కొత్తగా మూడు మండలాల్లో కొత్త తహసిల్దార్ కార్యాలయాలు ఒక్కోటి రూ. 32 లక్షల వ్యయంతో నిర్మించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, సంబంధిత మండలాల్లో స్టేషన్ హౌస్ ఆఫీస్ లు సైతం కొత్త భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పట్టణంలో ఒక సర్కిల్ కార్యాలయం, మరో ఎస్. హెచ్. ఒ మంజూరు కు సైతం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం పట్టణంలో ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటే బాగుంటుందని, జిల్లా ఎస్పీ, డీఎస్పీ చొరవ చూపడం వల్ల నిధులు మంజూరు చేయడంతో రెనోవేషన్ అనంతరం నేడు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, ప్రభుత్వం నుండి అద్దె చెల్లించే బాధ కూడా తప్పిందని అన్నారు. అదేవిధంగా పోలీస్ శాఖకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ పోలీస్ శాఖ జిల్లా యంత్రాంగం, రాజకీయ నాయకులతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో ప్రజలకు శాంతి భద్రతల






విషయంలో రాజీలేని కృషి చేస్తున్నామని అన్నారు. ఇక ముందు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి వనపర్తి జిల్లాకు మంచిపేరు తెస్తామని హామీనిచ్చారు. ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతి భద్రతల విషయంలో తన పోలీస్ అధికారులు ఒళ్ళు దాచుకోకుండా పనిచేస్తారని కొనియాడారు. పోలీస్ శాఖకు అండగా నిలుస్తున్న జిల్లా కలెక్టర్, శాసన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అంతకు ముందు శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కలిసి డీఎస్పీ వెంకటేశ్వర రావును గౌరవ ప్రదంగా తన కుర్చీలో కూర్చోబెట్టారు. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. డీఎస్పీ వెంకటేశ్వర రావు, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, తహసీల్దార్ రమేష్ రెడ్డి, వనపర్తి సి.ఐ కృష్ణయ్య ఎస్సై లు, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు

**సమన్వయంతో పని చేస్తూ సమస్యలు తలెత్తకుండా చూడాలి**

**బక్రీద్ సందర్భంగా సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్, సీ.పీ**

నిజామాబాద్:లోకల్ గైడ్ : పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు గట్టి నిఘా కొనసాగించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అధికారులను ఆదేశించారు. బక్రీద్ వేడుకను పురస్కరించుకుని కలెక్టర్ అధ్యక్షతన శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జంతు సంక్షేమం, గోవధ నిషేధంపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పశువుల అక్రమ రవాణా నిరోధం, జంతు సంక్షేమ నియమాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్, సీ.పీ సమీక్షించారు. బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. జంతు సంక్షేమం కోసం ఉద్దేశించిన చట్టాల ఉల్లంఘన జరగకుండా చూడాలని అన్నారు. గోవధ నిషేధ చట్టం 1977 ప్రకారం గోవులను వధించడంపై నిషేధం ఉందని, తెలంగాణాలో ఒంటెలను కూడా వధించకుండా నిషేధం అమలులో ఉందని సూచించారు. ఈ విషయాలపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తూ, ఎక్కడ కూడా గోవులు, ఒంటెలను వధించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పశువులను స్లాటర్ హౌజ్ లలోనే వధించాలని, రోడ్లపై ఎక్కడబడితే అక్కడ వధించరాదని సూచించారు. పశువులను తరలించడానికి, వాటిని వధించడానికి ముందు తప్పనిసరిగా పశు వైద్యాధికారిచే ధ్రువీకరణ పొందాలని అన్నారు. బక్రీద్ పండుగ దృష్ట్యా వెటర్నరీ వైద్యులు అన్ని చోట్ల సరిపడా





సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లాలోని కందకుర్తి, సాలూర, పోతంగల్, ఖండ్ గావ్ అంతర్రాష్ట్ర చెక్ పోస్టులతో పాటు, సాటాపూర్, యంచ, ఇందల్వాయి, ఉమ్మెడ, జన్నెపల్లి, మామిడిపల్లి తదితర ప్రాంతాల వద్ద ప్రత్యేకంగా అంతర్ జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని సీ.పీ తెలిపారు. రెవెన్యూ, పోలీస్, రవాణా శాఖలకు చెందిన అధికారులు నిరంతరం నిఘా ఉండేలా పర్యవేక్షణ జరపాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పశువులను తరలిస్తే వెంటనే సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పశువుల అక్రమ రవాణాకు సంబంధించి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాలని, క్షేత్రస్థాయికి వెళ్లి శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా సంయమనంతో వ్యవహరిస్తూ అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు హితవు పలికారు. సీజ్ చేసిన పశువులకు తగిన షెల్టర్ కల్పిస్తూ, వాటికి పశుగ్రాసం, నీటి వసతి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సాటాపూర్, ఇందల్వాయి తదితర చోట్ల కొనసాగే పశువుల వారాంతపు సంతలలో నిబంధనలకు అనుగుణంగా, పశు సంరక్షణ చట్టానికి లోబడి క్రయవిక్రయాలు జరిగేలా చూడాలన్నారు. వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పారవేయకుండా చూడాలని, వ్యర్థాలను వెంటదివెంట జనావాసాలకు దూరంగా తరలించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులకు సూచించారు. సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో బక్రీద్ వేడుక జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర రావు, ట్రాన్స్కో ఎస్.ఈ రవీందర్, నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ ఏ.సీ.పీలు రాజా వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, పోలీస్, రెవెన్యూ, పశు సంవర్ధక, పంచాయతీ, మున్సిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయ భవనాన్ని పున: ప్రారంభించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి

-ఎస్పీ చొరవతో వినియోగంలోకి తెచ్చిన డిఎస్పీ కార్యాలయ భవనం

సొంతభవనం లేక గతంలో ఇబ్బందులు

-ఎస్పీ ని ఘనంగా సన్మానించిన శాసనసభ్యులు, కలెక్టర్,

వనపర్తి లోకల్ గైడ్ : శాంతి భద్రతల పరిరక్షణలో వనపర్తి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచేందుకు పోలీస్ శాఖకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. శనివారం రోజు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్,చొరవతో తీసుకొని పూర్వ డీఎస్పీ శాశ్వత కార్యాలయ భవనం శిథిల వ్యవస్థలో ఉన్న విషయం తెలుసుకొని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఐఏఎస్ సమన్వయంతో నిధుల మంజూరు చేయించిన ఇవ్వగా డీఎస్పీ వెంకటేశ్వరరావు పనులు మొదలుపెట్టగా పనులు పూర్తి కావడానికి మరికొంత పైకం అవసరం కాక ఇతర అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి సేకరించి భవనాన్ని కావాల్సిన మరమ్మత్తులన్నీ పూర్తి చేయించి సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం పాత భవనాన్ని త్యాధునిక హంగులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన భవనాన్ని మరమ్మతులు పూర్తి చేసిన సబ్ డివిజనల్ పోలీస్





కార్యాలయాన్ని ఈ రోజు వనపర్తి శాసనసభ్యులు తూడి మేగా రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,ఐఏఎస్ జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ... జిల్లాలో శాంతి భద్రతలు బాగుండాలంటే పోలీస్ శాఖకు మౌలిక సదుపాయాలు బాగుండాలని అందుకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. శాంతి భద్రతలు, ఫ్రెండ్లీ పోలీస్ విషయంలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో వనపర్తి జిల్లాను అగ్రస్థానంలో ఉంచాల్సిన బాధ్యత పోలీసు అధికారులపై ఉందని అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించే పోలీస్ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో డీఎస్పీ కార్యాలయాన్ని మరమ్మత్తులు చేయించి శనివారం పునఃప్రారంభోత్సవం చేశారు. భవనం మరమత్తులు చేయించేందుకు నిధులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. వనపర్తి పట్టణానికి, మండలాలకు పోలీస్ శాఖకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చుకు నేందుకు తన స్వంత నిధుల నుండి రూ. 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలో కొత్తగా మూడు మండలాల్లో కొత్త తహసిల్దార్ కార్యాలయాలు ఒక్కోటి రూ. 32




లక్షల వ్యయంతో నిర్మించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, సంబంధిత మండలాల్లో పోలీస్టేషన్ కొత్త భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పట్టణంలో ఒక సర్కిల్ కార్యాలయం, మరో ఎస్. హెచ్. ఒ మంజూరు కు సైతం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.. సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం పట్టణంలో ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటే బాగుంటుందని, జిల్లా ఎస్పీ, డీఎస్పీ చొరవ చూపడం వల్ల నిధులు మంజూరు చేయడంతో మరమ్మత్తులు చేయించి నేడు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, ప్రభుత్వం నుండి అద్దె చెల్లించే బాధ కూడా తప్పిందని అన్నారు. అదేవిధంగా పోలీస్ శాఖకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖ జిల్లా యంత్రాంగం, రాజకీయ నాయకులతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో ప్రజలకు శాంతి భద్రతల విషయంలో రాజీలేని కృషి చేస్తున్నామని అన్నారు. ఇక ముందు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి వనపర్తి జిల్లాకు మంచిపేరు తెస్తామని హామీనిచ్చారు. ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతి భద్రతల విషయంలో తన పోలీస్ అధికారులు ఒళ్ళు దాచుకోకుండా పనిచేస్తారని కొనియాడారు. పోలీస్ శాఖకు అండగా నిలుస్తున్న జిల్లా కలెక్టర్, శాసన సభ్యులకు ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు. అంతకు ముందు శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కలిసి డీఎస్పీ వెంకటేశ్వర రావును గౌరవ ప్రదంగా తన కుర్చీలో కూర్చోబెట్టారు. డిఎస్పి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. డిఎస్పీ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి ప్రత్యేక చొరవతో చూపిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ని ఎమ్మెల్యే, కలెక్టర్ శాలువాతో సన్మానించారు. డిఎస్పి కార్యాలయం అందుబాటులోకి తీసుకురావడానికి సర్వ చూపిన ఎస్పీ ని పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, హోమ్ గార్డ్ సిబ్బంది, తమ సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూరు సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, మార్కెట్ యార్డు చైర్మన్, శ్రీనివాస్ గౌడ్, వనపర్తి తహసీల్దార్, రమేష్ రెడ్డి, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై, జెలందర్ రెడ్డి, జిల్లాలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇళ్లలో అధికారులదే ఇష్టారాజ్యం..



వికారాబాద్, **(లోకల్ గైడ్ ) :** ఇందిరమ్మ ఇళ్ల జాబితా రూపకల్పనలో అధికారులు ఇస్తాను సారంగా వ్యవహరిస్తున్నారని ఇందిరమ్మ ఇంటి సభ్యుల ను ఇన్వాల్వ్ చేయడం లేదని గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వయాన తెలంగాణ ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యేలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులను ఇన్వాల్వ్ చేసి లబ్ధిదారులను గుర్తించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ వారి ఆదేశాలను బేకాతలు చేస్తూ అధికారులే ఇష్టానుసారంగా వెళ్లి ఎంక్వయిరీలు చేసి లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పేర్కొంటున్నారు. శనివారం వికారాబాద్ మండలం కోటాలగూడ గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను ఎంక్వైరీ ఆహ్వానించకుండా గ్రామ కార్యదర్శి అధికారులతో కలిసి లబ్ధిదార ఎంపికకు ఎంక్వయిరీ నిర్వహించారని ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారుల పనితీరు మార్చుకొని ఇందిరమ్మ కమిటీ సభ్యులను ఇన్వాల్వ్ చేసి లబ్ధిదారులను గుర్తించాలని వారు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఇందిరమ్మ కమిటీ సభ్యుల ను ఇన్వాల్వ్ చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని వారు కోరారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారుల ఎంపికలో మా ఒపీనియన్ తీసుకోవాలని కోరగా మాకు అవసరం లేదు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని దురుసుగా సమాధానం ఇచ్చి చిన్నచూపు చూస్తున్నారని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో కష్టపడి పనిచేసి పేద ప్రజలకు అండగా నిలబడిన మాకు ఇప్పుడు అసలైన లబ్ధిదారులకు ఎంపిక చేయడంలో మా పాత్ర లేకపోవడంతో నాయకులకు సరైన లబ్ధిదారులకు న్యాయం జరగడంలేదని గ్రామాలలో మా ఉనికి ప్రమాదం ఏర్పడిందని వారు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులను ఇన్వాల్వ్ చేసి లబ్ధిదారులను గుర్తించాలని కోరుతున్నారు.

## నమూనా ఇందిరమ్మ ఇళ్ల ను ప్రారంభించిన మంత్రులు



సంగారెడ్డి: లోకల్ గైడ్ : సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎంపీపీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నమూనా ను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ ,ఎంపీ సురేష్ షెట్కార్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ,జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తో పాటు అధికారులు ఉన్నారు.

## మితిమీరిన డీజే సౌండ్ అత్యంత ప్రమాదం

**-నిబంధనలకు విరుద్ధంగా డీజే వినియోగిస్తే సంబంధిత వ్యక్తి పైన కఠిన చర్యలు తప్పవు.**

**-అధిక డిజె సౌండ్ వలన వ్యక్తి ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉంది.**

**-తాండూర్ పట్టణ సిఐ సంతోష్ కుమార్.**



లోకల్ గైడ్/తాండూర్: మితిమీరిన డిజె సౌండ్ అత్యంత ప్రమాదకరం అని తాండూర్ పట్టణ సిఐ సంతోష్ కుమార్ స్పష్టం చేశారు. వేడుకలు, బరాత్‌లు, ర్యాలీల్లో డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగంకు సంబంధించి ఎలాంటి అనుమతి లేదు అని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సిఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ... శు క్రవారం రాత్రి సుమారు 1.30 గంటలకు తాండూర్ పట్టణంలోని సాయి పూర్ లో, నిబంధనలకు విరుద్ధంగా.. వివాహ వేడుకలో పెద్ద పెద్ద శబ్దాలతో డీజే సౌండ్ ఏర్పాటు చేశారు. దీంతో తాండూర్ పట్టణం సాయిపూర్ కు చెందిన కుర్వ ఎల్లప్ప తండ్రి... లాలప్ప, మృతి చెందారు. ఈ నేపథ్యంలో డీజే సౌండ్ సిస్టమ్ యజమాని...తాండూరు మండలం సంగం కాలన్ గ్రామానికి చెందిన కురువ జగదీష్, అదేవిధంగా యాలాల్ మండల్, అక్కంపల్లి గ్రామానికి చెందిన బుడగ జంగం ఆదర్శ్ పైన కేసు నమోదు చేయడం జరిగింది అని వెల్లడించారు. నిబంధనల ప్రకారం, నివాస సముదాయాలు ఉన్న ప్రాంతంలో.. పగటి పూట 55 డెసిబుల్స్,రాత్రి వేళ 45 డెసిబుల్స్ శబ్దం వరకు మాత్రమే అనుమతి ఉంటుంది. అంతకుమించి అధిక సౌండ్ తో ఎవరైనా డీజే నిర్వహిస్తే సంబంధిత వ్యక్తి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా అధిక సౌండ్ తో డీజేలు ఉపయోగించడం వల్ల 100-150 డెసిబుల్స్ శబ్దం ఉత్పత్తి అవుతుంది. పరిమితికి మించిన శబ్దం ఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపుతుంది. డీజే సౌండ్ సిస్టమ్స్ చప్పుళ్ల మధ్య డ్యాన్సులు చేస్తూ పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా ఉన్నాయి. ఆరోగ్యంగా ఉన్న మనిషి 45 -55 డెసిబుల్స్ శబ్దాన్ని భరించగలరు. అంతకుమించి శబ్దం వింటే అధిక రక్తపోటు, గుండె పనితీరు అదుపు తప్పడం, నాడీ వ్యవస్థపై ఒత్తిడి వంటి సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వేడుకలు, బరాత్‌లు, ర్యాలీల్లో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగిస్తే, సౌండ్ సిస్టం సీజ్ చేయబడుతుంది. అంతేకాకుండా డీజే నిర్వాహకులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వృధాగా మిషన్ భగీరథ నీరు

- జనగాం గ్రామ శివారులో పైపు లీకేజీ.
- రోడ్డుపైన వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు.
- ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వాహనదారులు



లోకల్ గైడ్/తాండూర్: పెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామ శివారులో మిషన్ భగీరథ నీల్లు వృధాగా పోతున్నాయి. మంబాపూర్ నుండి జనగాం వెళ్లే రోడ్డుకు పక్కన, జనగాం గ్రామ శివారులో... మిషన్ భగీరథ పైపు లీకేజీ కావడంతో, నీరు మొత్తం రోడ్డుపైన ప్రవహిస్తుంది. దీంతో, రోడ్డుపైన మొత్తం నీరు నిలవడంతో, వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందిగా మారాయి. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని అటు పక్క వెళ్లే వాహనదారులు, గ్రామ ప్రజలు అధికారులను కోరారు.

## అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయండి

- వార్డు ఆఫీసర్లు, ఆర్పీలకు దిశా నిర్దేశం.
- 20వ తేదీ లోపు అర్హులైన లబ్దిదారులను గుర్తించాలి.
- మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ నరేందర్ రెడ్డి.




లోకల్ గైడ్/తాండూర్: కుట్టుమిషన్లకు సంబంధించి, అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని తాండూర్ మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. తాండూరు మున్సిపల్ కు 79 కుట్టు మిషన్లు మంజూరయ్యాయని ఇంచార్జ్ కమీషనర్ నరేందర్ రెడ్డి తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో, వికారాబాద్ జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్(పీడీ) రవికుమార్ తో కలిసి ఇంచార్జ్ కమీషనర్ నరేందర్ రెడ్డి మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కమీషనర్ మాట్లాడుతూ... మైనార్టీ కార్పోరేషన్ ద్వారా తాండూరు మున్సిపల్ కు 79 కుట్టు వి స్టేషన్లు మంజూరయ్యాయని వెల్లడించారు. ఇప్పటికే కుట్టు మిషన్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని, ఇందులో అర్హులైన వారిని గుర్తించేందుకు వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు దృష్టిసారించాలన్నారు. ఎందుకు సంబంధించి తెల్ల రేషన్ కార్డు, రూ. 2లక్షల ఆధాయం, 18 ఏండ్ల నుంచి 55లో ఉన్న వారు కుట్టు మిషన్లు పొందేందుకు అర్హులని స్పష్టం చేశారు. అన్ని ధృవపత్రాలను పరిశీలించి ఈనెల 20వ తేదిలోపు లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎంసీ రాజేంద్ర ప్రసాద్, కోఆర్డినేటర్ విశాల, వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

- ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి.
- శిబిరానికి వచ్చు వారు ఆధార్ జిరాక్స్, ప్రస్తుతం వాడుతున్న మందులు తప్పనిసరి తీసుకురావాలి.
- ఎల్ఎన్ఆర్ వ్యవస్థాపకులు నర్సింలు.
- తట్టేపల్లి గ్రామంలోని ప్రైమరీ స్కూల్లో ఏర్పాటు.



లోకల్ గైడ్/తాండూర్: పెద్దేముల్ మండల పరిధిలోని తట్టేపల్లి గ్రామంలో, నేడు(ఆదివారం) ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో, జిల్లా అందత్వ నివారణ సంస్థ వారు సంయుక్తంగా ఏర్పాటు చేసినట్లు ఎల్ఎన్ఆర్ వ్యవస్థాపకులు లొంక నర్సింలు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. తట్టేపల్లి గ్రామంలోని ప్రైమరీ స్కూల్లో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు, ఎవరైనా కంటి సమస్యలతో బాధపడు తున్నట్లయితే అలాంటి వారు ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుంచి, మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుందని వెల్లడించారు. వైద్య శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా ఒక ఆధార్ జిరాక్స్, ప్రస్తుతం వాడుతున్న మందులను తమ వెంట తీసుకురావాలని సూచించారు.

## క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి

దోమ మండలం బొంపల్లి గ్రామస్తులు





**(లోకల్ గైడ్ ) :** క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా మనిషికి, మనిషికి మధ్య ప్రేమను రాగాలను పెంచుతాయని బొంపల్లి గ్రామస్తులు అన్నారు. శనివారం దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో గత 20 రోజులుగా జరుగుతున్న బిపిఎల్ క్రికెట్ లీగ్ టి20 టోర్నమెంట్ శనివారంతో ముగిసింది. ఈ మేరకు గెలిచిన జట్లకు గ్రామస్తులు మెమోంటోలు, నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిపిఎల్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ లో మొత్తం ఆరు టీంలు పాల్గొనగా ప్రతి రోజు రెండు టీంలు నిర్వాహకులు నిర్వహించారు. అందులో శనివారం ఫైనల్ మ్యాచ్ జరుగగా, బిపిఎల్ రైజర్స్ టీమ్ మొదటి విజేతగా నిలువగా, రెండవ విజేతగా బొంపల్లి వారియర్స్ విజయం సాధించింది. దీంతో మొదటి విజేతకు రూ.10 వేలను గ్రామానికి చెందిన ఆర్.అంతిరెడ్డి నగదు బహుమతి అందించగా, రెండవ టీంకు గ్రామానికి చెందిన గుడిసె రాములు ముదిరాజ్ రూ.5 వేల నగదు బహుమతి అందించారు. అలాగే క్రీడాకారులకు రూ.15 వేలతో మోమేంటోలను గ్రామానికి చెందిన బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్ అందించారు. ఫైనల్ లో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో రావడంతో నిర్వాహకులు గ్రామ మాజీ ఎంపిటిసి రాములు, కానిస్టేబుల్ సురేష్ సహకారంతో అన్నదానం చేశారు. ప్రతి టీంలో క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో తమ ప్రతిభను కనబరచారన్నారు. స్నేహపూర్వకంగా క్రీడలను ఆడుకోవాలి తప్ప గెలిచిన వారు ఓడిన వారిని హేళన చేయకుడదన్నారు. క్రీడా స్ఫూర్తితో మెలిగి ఇతర గ్రామస్తులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఇరవై రోజులుగా సజావుగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. బిఈ కార్యక్రమంలో గ్రామస్తులు, క్రిడాభిమానులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ జీలుగు విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

50% సబ్సిడీతో 30 కిలోల జిలుగు విత్తనాల బ్యాగుకు రూ 2138

– మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్



వరంగల్ ( లోకల్ గైడ్ ) : వానకాలం 2025 - 26 పంట సీజన్ గాను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పచ్చి రొట్టె ఎరువులుగా ఉపయోగించే జైలుకు విత్తనాలను 50 శాతం సబ్సిడీతో పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని మండల వ్యవసాయ అధికారి విజయకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి విజయకుమార్ మాట్లాడుతూ మే 19 2025 సోమవారం నుండి పంపిణీ చేయడానికి మండల పరిధిలో 1000 బ్యాగులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. 50% సబ్సిడీ తర్వాత 30 కిలోల బ్యాగు ద్వారా రైతుకు రూపాయలు 2138 అవుతుందని మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. రైతులు విత్తనాలు పొందేందుకు తమ పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డ్ జిరాక్స్ ప్రతులను సంబంధిత వ్యవసాయ విస్తీరణ అధికారులకు సమర్పించి వారి నిర్ధారణ పొందిన అనంతరం విత్తనాలను తీసుకోవాలని అన్నారు. వర్ధన్నపేట, దమ్మన్నపేట, ల్యాభర్తి కస్టర్లకు చెందిన రైతులు వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం వద్ద, కత్రియల,, ఇల్లంద, నల్లబెల్లి కస్టర్లకు చెందిన రైతులు ఇల్లంద గ్రామంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం వద్ద జీలుగు విత్తనాలు పొందవచ్చునని తెలిపారు. వర్ధన్నపేట, దమ్మన్నపేట, ల్యాభర్తి కస్టర్లకు సంబంధించిన వ్యవసాయ విస్తీరణ అధికారులు వర్ధన్నపేట రైతు వేదికలో ,కత్రియల,, ఇల్లంద, నల్లబెల్లి కస్టర్లకు సంబంధించిన వ్యవసాయ విస్తీరణ అధికారులు ఇల్లంద రైతు వేదికలో అందుబాటులో ఉంటారని తెలిపారు. రెండున్నర ఎకరాల వరకు వరి సాగు చేసే రైతులు ఒక బ్యాగ్ జీలుగు విత్తనాలు, ఆ పైన సాగు చేసే వారికి రెండు బ్యాగులు ఇవ్వబడునని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకొని విత్తనాలను సకాలంలో పొందాలని సూచించారు.

## బంగారు స్వచ్ఛత తనిఖీ కేంద్రాన్ని ప్రారంభించిన సీనియర్ న్యాయవాది



కొత్తగూడెం లోకల్ గైడ్: బంగారు నగలలో స్వచ్ఛత ఉందా లేదా అని తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాన్ని సీనియర్ న్యాయవాది, ప్రభుత్వ రంగ సంస్థల సింగరేణి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ జీవీకే మనోహర్ ప్రారంభించారు. శనివారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని పెద్ద బజార్ లో కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. బంగారపు వస్తువులు తయారు చేయించుకున్న, రెడీమేడి వస్తువులను కొనుగోలు చేసిన, ఆ నగలలో స్వచ్ఛత ఉందా లేదా అని తెలుసుకునేందుకు వీలుగా ఒక ప్రైవేట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ బంగారపు వస్తువులలో హాల్ మార్క్ ఉందా లేదా అనగా 91.6 శాతం బంగారం నికడం జరుగుతుందా లేదా అని ఈ తనిఖీ కేంద్రంలో తెలుసుకునే అవకాశం ఉంది. సామాన్య మధ్యతరగతి, ప్రజలు ఎవరైనా పెళ్లిళ్లు పేరంటాల సందర్భంగా బంగారం కొనుగోలు చేసినట్లయితే ఆ బంగారంలో నాణ్యత ఎంత అనేది తెలుసుకునే అవకాశం ఉంటుందని సీనియర్ న్యాయవాది జీవీకే మనోహర్ పేర్కొన్నారు. ప్రజలు కొనుగోలు చేసే బంగారంలో వ్యాపారస్తులు చెప్పిన విధంగా నాణ్యత ఉందా లేదా అనేది కూడా తెలుసు కోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టిమల్ల బ్రహ్మాచారి, యశోద శ్రీనువాసు తదితరులు పాల్గొన్నారు.

### పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన

### -బిఆర్ఎస్ యువజన నాయకులు వజ్రాల రమేష్



వనపర్తి లోకల్ గైడ్ : వనపర్తి జిల్లా కేంద్రంలో 22 వార్డు నాయకులు మెకానిక్ శీను కు శాలువాతో సన్మానం చేసిన బిఆర్ఎస్ యువజన నాయకులు నాయ కులు వజ్రాల రమేష్ పుట్టినరోజు శు భాకాం క్షలు తెలియజేశారు.

## ప్రతి పౌరుడు దేశ రక్షణకు సిద్ధంగా ఉండాలి - రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర్ పాషా




గద్వాల, లోకల్ గైడ్ : దేశ రక్షణకు ప్రతి పౌరుడు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర్ పాషా అన్నారు. బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణ సూచన మేరకు జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో శనివారం గద్వాల పట్టణంలోని గద్వాల కోట నుండి పాత బస్టాండ్, క్రిష్ణ వేణి చౌక్, రాజీవ్ మార్గ్, వైఎస్సార్ చౌక్, జాతీయ జెండాలతో ఆపరేషన్ సిందూర్ సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర్ పాషా మాట్లాడుతూ.. దేశ రక్షణ కోసం ప్రాణాలు వదిలిన ప్రతి జవాన్ కు భారతీయులు రుణపడి ఉన్నారన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పేలా, ఉగ్రవాదాన్ని రూపు మాపడంలో భారత ప్రధాని మోదీ ప్రవర్తించిన తీరును నేడు ప్రపంచ దేశాలు కొనియాడుతున్నాయన్నారు ఆపరేషన్ సింధూర్ ఉగ్రవాదులను అంతం చేశామని తెలిపారు. ఆపరేషన్ సింధూర్లో పాల్గొన్న సైన్యానికి హాట్సాఫ్ తెలియజేశారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళీనాయక్ త్యాగాన్ని దేశ ప్రజలు మర్చిపోరన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి దేశ రక్షణే మొదటి ప్రాధాన్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, అక్కల రమా సాయిబాబా, బలిగేర శివారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, హిందు సంఘం నాయకులు రాఘవేంద్ర రావు, బ్రమ్మన, రత్న సింహ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను శాంతియుతంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



నిర్మల్ : లోకల్ గైడ్ : ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను శాంతియుతంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ నెల 22 నుంచి 28వ తేదీ వరకు జిల్లాలోని 11 పరీక్ష కేంద్రాల్లో సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సెకండ్ ఇయర్ పరీక్షలు మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 వరకు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ పరీక్షలకు మొత్తం 4,927 మంది విద్యార్థులు హాజరుకానున్నారని, వీరిలో ఫస్ట్ ఇయర్‌కు 3,346, సెకండ్ ఇయర్‌కు 1,581 మంది విద్యార్థులున్నారని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, ఫర్నీచర్, విద్యుత్, ఫ్యాన్లు వంటి మౌలిక సదుపాయాలు ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. ప్రతీ కేంద్రంలో విజిలెన్స్ టీములను నియమించి, చీటింగ్‌కి అవకాశం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ అవరోధాలు తలెత్తకుండా పోలీసు శాఖ తగిన ఏర్పాట్లు చేయాలని, విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరేలా రవాణా శాఖ సహకరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ ఉపేంద్ర రెడ్డి, ఆర్డీఓ రత్నాకళ్యాణి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరుశురాం, సంక్షేమ, పోలీసు, రవాణా శాఖ అధికారులు, విద్యా సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు, ఏరువులు విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్యలు

వికారాబాద్ జిల్లా :కలెక్టర్ ప్రతీక్ జైన్ :




వికారాబాద్ జిల్లా :**(లోకల్ గైడ్ ) :** శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వానకాల పంటల సంసిద్ధత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువుల సరఫరా, లభ్యత, టాస్క్ ఫోర్స్, అంతర్గత బృందాలు, నకిలీ విత్తనాల నిరోధన, నాణ్యత ప్రమాణాలపై వ్యవసాయ శాఖ, పోలీస్ అధికారు లతో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ, పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ నకిలీ విత్తనాలను అరికట్టడంలో ఎలాంటి ఒత్తిడీలకు లొంగకుండా తమ విధులను నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా సరిహద్దుల్లో కూడా టాస్క్ ఫోర్స్ బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టుతుందని దీనికి అనుగుణంగా వ్యవసాయ రంగం వృద్ధిలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న 538 ఎరువులు, విత్తనాల విక్రయ దుకాణాలను ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. విత్తనాల నాణ్యతను పరిశీలించాలని ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ... నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై పిడి చట్టమును ప్రయోగించి చర్యలు తీసుకుంటామన్నారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు పంటలు కోల్పోవడంతో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని, రైతులను కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన తెలిపారు. నకిలీ విత్తనాలు ఎక్కడైనా విక్రయిస్తున్నట్లు అధికారులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే వారిపై వెంటనే చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, డిహెచ్ఎస్ఓ సత్తార్, వ్యవసాయ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఇన్ స్టంట్ లోన్స్ పేరుతో నిలువుదోపిడీ చేస్తున్న ఫేక్ యాప్స్, వెబ్ సైట్లు

**బయటకు చెప్పలేక, ఫిర్యాదు చేయలేక ఇబ్బందులు పడుతున్న పబ్లిక్**




హైదరాబాద్, మే 17 (లోకల్ గైడ్): పేద ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని అనేక మంది ప్రైవేటు ఫైనాన్స్ వ్యక్తులు, సంస్థలు వారిని నట్టేటముంచుతున్నాయి. ఫలితంగా కొంత మంది వ్యక్తులు, కుటుంబాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. అతి కొద్ది వీటి ఆగడాలను తట్టుకోలేక చనిపోతున్నారు. ఇదేమీ కాలంగా కొంత మేరకు అవగాహన కలిగి ఉండటంతో భయపడకుండా పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నారు. మరికొంత మంది వాటి సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉంటే... కొన్ని మన దేశంలోని ఫైనాన్స్ యాప్స్ తో పాటు పాకిస్తాన్ యాప్స్ కూడా పేదవర్గాలను ఆగడాలలోకి నెట్టుతున్నాయి. ఫిన్ వెస్సీ యాప్ పేరుతో యూనిక్ భారత్ లో కోట్ల రూపాయలను కొల్లగొడుతోంది ఈ సంస్థ. ఇన్ స్టంట్ లోన్స్ అంటూ ఆన్ లైన్ లో తెలిసి, తెలియక దరఖాస్తు చేసుకున్న వారికి వందలు, వేల రూపాయలను అమాయకులైన వ్యక్తుల అకౌంట్స్ లో డబ్బులు జమ చేసి, మీరు లోన్ తీసుకున్నారు. లోన్ అమౌంట్ 2000 వేల అయితే... ఐదు రోజులకే 4000లు కట్టాలి లేదంటే ఫైన్ తో 5000లు కట్టాలంటూ పెద్ద ఎత్తున అమాయకులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. 40 శాతం ఇన్ ట్రెస్ట్ రేటు అంటూ చాలా మందిని భయపెడుతున్నారు. లేదంటే మిమ్మల్ని, మీ కుటుంబ సభ్యులను, ఫోటోలను మీ స్నేహితులకు, సోషల్ మీడియాలో పెడతామని అంటూ వాట్సాప్ లు మెసేజ్ లు పెడుతున్నారు. ఇంతకన్న మరో ఘోరం ఏంటంటే... లోన్ తీసుకోకపోయినా వారి వద్ద ఉన్న మహిళల ఫోటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసి o92 3195447925, o92 3181510099, o92 3239895478, o92 3150467770 లాంటి అనేక నంబర్ల నుంచి వాట్సాప్ మెసేజ్ లు పెడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ స్టంట్ లోన్ పేర్లతో వివిధ యాప్ ల వద్ద నుంచి వివరాలను సేకరించి వారికి లోన్ ఇచ్చిన ఇవ్వకపోయినా... ఆడ, మగ అని తేడా లేకుండా ఆయా వ్యక్తుల ముఖం ఫోటోలను బూతు బొమ్మల ఫోటోలకు యాడ్ చేసి... అంటే మార్ఫింగ్ చేసి దారుణంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. సంస్థ పేరుతో డబ్బులు పంపించిన అకౌంట్ నుంచి కాకుండా మీ సంస్థ ప్రతినిధులమంటూ ఒకే సారి ముగ్గురు నలుగురు వ్యక్తులు మెసేజ్ లు పెట్టడం, అందులో ఒక్కరి పేరా డబ్బులు వసూలు చేసి, సంస్థకు ఆ డబ్బులు రాలేదంటూ కొత్త డ్రామాలు ఆడుతున్నారని గోడును వెళ్లబోసుకుంటున్నారు బాధితులు. బాధితులు తమ పేర్లను కూడా చెప్పేందుకు ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి ఫేక్ ఫైనాన్స్ యాప్ లు, వెబ్ సైట్లు కట్టడికి చర్యలు తీసుకోవాలని సైబర్ క్రైమ్ పోలీసులను వేడుకుంటున్నారు జనం. అంతే కాదు... ఇలాంటి ఫైనాన్స్ ఫేక్ యాప్ లు, ఫేక్ వెబ్ సైట్ల ప్రతినిధుల ఆగడాలు మితిమీరుతున్నాయి. చాలా కుటుంబాలు ఇబ్బందిపడుతున్నా... బయటకు చెప్పలేక, డబ్బులు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. అంతే కాదు మానసికంగా కుంగిపోతున్నారు. డబ్బులు%%&క అకౌంట్ నుంచి చేసి, వేరే అకౌంట్స్ కు డబ్బులు కట్టించుకొని... మీరు డబ్బులే కట్టలేదు అంటూ లోన్ యాప్ నిర్వాహకులు, సంస్థలో పనిచేసే సిబ్బంది రుణగ్రస్తులను మోసం చేస్తున్నారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉన్న డబ్బులు వసూలు చేసే సమయంలో రకరకాలు ఒత్తిడి పెంచి రుణగ్రస్తులను మోసం చేస్తున్నారు. ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తం అయినా కొంత మంది పోలీసులకు ఫిర్యాదు చేస్తే, మరికొంత మంది మీడియా దృష్టికి తీసుకువస్తున్నారు. ఇలాంటి లోన్ ఫేక్ యాప్ లు, వెబ్ సైట్ల ద్వారా సమాచారం సేకరించి ఫేక్ సంస్థల పట్ల పోలీసులు కొరడా ఝుళిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పోలీసులకు ఫిర్యాదులు వచ్చినా, రాకపోయినా ఆర్బీఐ అనుమతి లేకుండా ఎన్ బీఎఫ్ సీ లు నడిపిస్తున్న మన దేశంలోని ఆన్ లైన్ ఇన్ స్టంట్ లోన్ సంస్థల పట్ల సైబర్ పోలీసులు ఫోకస్ పెట్టి ఆ ఫైనాన్స్ ఫేక్ యాప్స్, ఫేక్ వెబ్ సైట్స్ ను గుర్తించి అరికట్టాలి. అంతేకాదు.. వీటిపై ప్రజలకు కూడా అవగాహన కల్పించాలి.

# ఇప్పట్లో బీజేపీ అధ్యక్ష ఎంపిక లేనట్లే!

**(జె. తిరుపతి చారి)**





హైదరాబాద్, మే 16 (లోకల్ గైడ్) : తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవీ ఇప్పుడు కమలదళానికి చిక్కుముడిలా మారింది. రాష్ట్ర నాయకులు చాలా మంది అధ్యక్ష పదవీ కోసం ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఎవరికి పదవీ వరిస్తోందోననేది ఇప్పట్లో తేలేలా లేదు. 2023 నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు సరిగ్గా 5 నెలల మందు జూలై 4న బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవీ నుంచి అనాడు బండి సంజయ్ ను తప్పించి ఆయన స్థానంలో జీ కిషన్ రెడ్డిని నియమించింది. ఆ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఎనిమిది నియోజకవర్గాల్లో జెండా ఎగురవేసింది. ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బీజేపీ 8 ఎంపీ స్థానాల్లో కాషాయపు జెండా రెపరెపలాడింది. ప్రధాని మోదీ మాత్రం తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించారు. కానీ బీజేపీ అంతకుముందు నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్ ను మార్చడంపై పార్టీలోనే కాదు, ప్రజల నుంచి కూడా కొంత వ్యతిరేకత వచ్చింది. సీఎంగా బీసీ చేసే ఆలోచన ఉన్న ఆ పార్టీ జాతీయ నాయకత్వం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా రెడ్డి సమాజిక వర్గానికి చెందిన నేతను ఎందుకు ఎంపిక చేశారు అంటూ ప్రతిపక్షాలు కమలం పార్టీని ఎండగట్టాయి. బండి సంజయ్ తను రాష్ట్ర పార్టీ చీఫ్ గా కొనసాగిన కాలంలో పార్టీకి ఊపుతెచ్చారనేది కాదనలేని వాస్తవం. అంతేకాదు బీఆర్ఎస్ పార్టీని, ఆనాటి, ప్రస్తుత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కడిగిపారేశారు. కాంగ్రెస్ పార్టీని కూడా తీవ్ర స్థాయిలో తూర్పారాబట్టారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా 48 కార్పొరేట్ డివిజన్ లలో విజయం సాధించి బీజేపీ సత్తా చాటేలా బండి పనిచేశారు అని ఆయన వర్గీయులు చెబుతున్నారు. కానీ బండి సంజయ్ ను మార్చిన తర్వాత కిషన్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. పార్టీ పరంగా ముందుకు వెళ్తున్నప్పటికీ కొత్త అధ్యక్షుడి నియమాకం జరగాలి. ఈ మేరకు జాతీయ నాయకత్వం కూడా అధ్యక్ష ఎంపికకు సంబంధించి శోభ కరందులను నియమించింది. ఈమె నియమాకం జరిగి నెలలు గడుస్తున్న దీనికి సంబంధించిన అడుగు కూడా ముందుకు సాగలేదు. ఒకవైపు పార్టీ కేంద్ర నాయకత్వం అధ్యక్ష ఎంపికను చేస్తామని చెబుతున్న ఆ దిశగా ఎలాంటి చర్యలు లేకపోవడంతో ఇప్పట్లో రాష్ట్ర చీఫ్ ఎంపిక ఉంటుందా? ఉండదా? అనే విషయాలపై స్పష్టత లేదు. ఇక ఇదిలా ఉంటే... తెలంగాణ అధ్యక్ష పదవీ కోసం చాలా మంది నేతలు విశ్వప్రయత్నాలను చేస్తున్నట్లు తెలుస్తోంది. వీరిలో మరోసారి బండి సంజయ్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. పార్టీ నిబంధనల ప్రకారం 10 సార్లు సాధారణ సభ్యులుగా, మూడు సార్లు క్రియశీల సభ్యులుగా ఉన్న వారికే బీజేపీ అధ్యక్ష పదవీని ఇస్తారని పార్టీ సీనియర్ నేతలు చెబుతున్నారు. ఇప్పుడు పార్టీ చీఫ్ రేసులో ఉన్నవారిలో అరవింద్ కుమార్, ఈటెల రాజేందర్, రామచందర్ రావు, డీకే అరుణ, రఘునందన్ రావుతో పాటు పలువురు సీనియర్ నేతలు కూడా ఉన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు తెలంగాణపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లుగా తెలుస్తోంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ప్రత్యేకతను చాటుకునేలా, వచ్చే 2028 అసెంబ్లీ ఎన్నికలకు కూడా సిద్ధంగా ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా మరికొంత కాలం అధ్యక్ష బాధ్యతల్లో జీ కిషన్ రెడ్డినే కొనసాగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో పోటీ పడుతున్న నేతలు తమదైన శైలిలో పార్టీలో ఉనికికి చాటుకు నేందుకు వారు తమ ముందు అన్ని అవకాశాలను వాడుకుంటున్నారని పార్టీలో చర్చ జరుగుతోంది. ఇప్పటి వరకు బీజేపీ పార్టీ అధ్యక్ష ఎంపిక సంబంధించిన కార్యక్రమాలు మొదలు కాలేదు. ప్రెసిడెంట్ ఎలక్షన్ ఇంఛార్జిగా ఉన్న శోభ నామిషన్ల స్వీకరణను మొదలు పెట్టలేదు. అలాంటప్పుడు అధ్యక్ష ఎంపికకు మరో ఎనిమిది నెలల నుంచి ఏడాది కాలం పట్టే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇందులో ఎవరి ప్రయత్నాలు ఏలా ఉన్నా... గతంలో పార్టీకి ఊపు తెచ్చిన బండి సంజయ్ పేరు ప్రధానంగా వినిపిస్తుండటం ఒక అంశంగా చెప్పుకోవచ్చు. ఇదిలా ఉంటే... తమకు బాధ్యతలు ఇస్తే 2028 జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని అధికారంలో తీసుకు రావడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, ఖర్చు ను కూడా కొంత మేరకు మేమే భరిస్తామని రాష్ట్ర నాయకుల్లోని ముఖ్యులు అధినాయకత్వం చెవిలో వేసినట్లు తెలిసింది. ఇలాంటి పరిస్థితుల్లో... ఇప్పుడు రెండు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ ను, సీఎం రేవంత్ రెడ్డిని, అదేవిధంగా బీఆర్ఎస్ ను, మాజీ సీఎం కేసీఆర్ ను సమర్థవంతంగా ఎదుర్కొనే వారికే బీజేపీ రాష్ట్ర చీఫ్ గా అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.





# వరి కొనుగోలు కేంద్రంలో తూకం చేసినప్పుడే తాలు, తరుగుతో కలుపుకొని

## ఎన్ని క్వింటాళ్ల ధాన్యం తూకం చేశారో రైతుకు రశీదు ఇవ్వాలని

**రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు.**







వనపర్తి లోకల్ గైడ్ : శనివారం వనపర్తి పట్టణంలోని కల్యాణ సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆధ్వర్యంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అధ్యక్షతన వరి కొనుగోలు, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ గత రబీ సీజన్ లో 90 వేల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం రబీ లో 3.90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి అయినట్లు తెలిపారు. అత్యధిక స్థాయిలో ఉత్పత్తి అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు డబ్బులు ఇవ్వడంలో ట్రాన్స్పోర్ట్, మిల్లర్ల సమస్య ఉన్నట్లు స్పష్టమవుతుందని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన తర్వాత సరైన తేమ,తాలు చూసి ఎన్ని క్వింటాళ్ల ధాన్యం ఉందో కొనుగోలు కేంద్రంలోనే రైతుకు రశీదు ఇవ్వాలని అంతే తప్ప రైతు ఎట్టి పరిస్థితుల్లోనూ ముల్లుకు వెళ్లారని ఆదేశించారు. మిల్లర్లు వారి మిల్లు వద్ద ఆగి ఉన్న లారీలను రావు ఉదయం లోగా దించుకొని లారీలను



పంపించాలన్నారు. ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ వద్ద ఒక్కొక్కరి దగ్గర 50 లారీలు ఉండాల్సి ఉండగా సరిపడ లేకపోవడంతో రైతులకు ఇబ్బందులు ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా వడ్లు మిల్లు వద్దకు వెళ్లిన తర్వాత తరుగు తీయడానికి ఒప్పుకుంటేనే దించుకుంటామని రైతులకు ఇబ్బందులు పెట్టడంతో లారీలు సకాలంలో అన్లోడ్ కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు చేసిన వడ్లకు ట్రక్ షీట్ నమోదు అయిన దానికి పొంతన లేదని స్పష్టం చేశారు. వరి కొనుగోలు విషయంలో రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యమైన సమీక్ష సమావేశానికి ఐ. కె.పి, నిర్వాహకులు, పి. ఏ.సి.ఎస్ నిర్వాహకులు, ఏ. ఈ ఒ లు, కాంట్రాక్టర్లు అందరూ రాకుండా కొందరే రావడం పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షా కాలం వచ్చేస్తుందని రైతులు కష్టపడి పండించిన ధాన్యం వర్షంలో తడిచి నష్టపోకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో పాల్గొన్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ గత సంవత్సరం రబీ సీజన్ లో కొన్న ధాన్యం కంటే ఈసారి రెండు మూడింతలు ఎక్కువ ధాన్యం కొన్నప్పటికి ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. రైతులు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే అని అందుకు కారణం



ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు నిబంధనల ప్రకారం లారీలు పెట్టకపోవడమే అని అదే విధంగా మిల్లర్లు తరుగు పేరుతో వడ్లు దించు కోకపోవడమే అని మండిపడ్డారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ కొంత మంది మిల్లర్లు కావాలని తరుగు పేరుతో రైతులకు ఇబ్బందులు పెడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. ఏ రైతు కూడా పొట్టు అమ్ముకొని బతకాలని కోరుకోరని అందువల్ల రైతులకు ఇబ్బందులు పెట్టొద్దని సూచించారు. రైతు ఎట్టి పరిస్థితుల్లో మిల్లుకు వెళ్ళవద్దని కొనుగోలు కేంద్రంలోనే రసీదు తీసుకోవాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనేందుకు సిద్ధంగా ఉందని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. దేవరకద్ర శాసన సభ్యులు జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వరి కొనుగోలు సజావుగా జరిగి రైతులకు న్యాయం చేసేందుకు అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కొంతమంది మిల్లర్లు మాత్రమే తరుగు పేరుతో ధాన్యం త్వరగా దించుకోవడం లేదని ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో 1.76 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు చేసిన వడ్లకు రూ. 274 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. మరో 80 నుంచి లక్ష టన్నుల వడ్లు మార్కెట్ కు వచ్చే అవకాశం ఉందన్నారు. ట్రాన్స్పోర్ట్ అధికారి సహకారంతో 500 లారీలు ధాన్యం సరఫరాకు పెట్టుకోవడం జరిగిందని, రాబోయే 8 రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. ట్రాన్స్పోర్ట్, మిల్లర్ల సమస్య పై అధికారులు దృష్టి సారించే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లపై కూడా సమీక్ష నిర్వహిస్తూ మొదటి విడతలో పైలెట్ ప్రాజెక్టుగా గా 1208 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 116 ఇళ్ళు బేస్మెంట్ వరకు పూర్తి చేయడం వల్ల వాటికి డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. రెండవ విడతలో నియోజకవర్గానికి 3500 ప్రకారం జిల్లాలో 5825 ఇళ్ళు కట్టడానికి లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. రెండవ విడతలో గ్రామస్థాయిలో దరఖాస్తుల పరిశీలన జరుగుతుందన్నారు. పరిశీలన పూర్తి అయ్యాక ఇంచార్జి మంత్రి ఆమోదం పొందినవి గ్రామ సభలో ప్రచారం చేసి లబ్ధిదారులను ప్రకటించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అనంతరం రాజీవ్ యువ వికాసం పై బ్యాంకర్లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లతో రాజీవ్ యువ వికాసం పై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో డి.సి. సి బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం ,మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రమోదిని, మాదాపూర్, కొత్తకోట మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్ లు, డీఆర్డిఓ ఉమాదేవి, హౌసింగ్ పి.డి పర్వతాలు, తహసిల్దార్, ఎంపీడీఓ లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, మిల్లర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిన్న విచారణ - నేడు ధాన్యం దళారుల పాలు

**అశ్వారావుపేట సొసైటీలో ఏమి జరుగుతుంది?**

**అక్రమాలు జరిగాయంటూ రైతుల గగ్గోలు!**

**తూతూ మంత్రంగా విచారణ కొనసాగిస్తున్న ఉన్నతాధికారులు!**

**రైతుల పాలిట శాపంగా మారిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం!**

**దళారుల బొక్కసాలు నింపుతున్న అధికారుల తీరు!**

**ఉన్నత స్థాయి విచారణకు రైతుల డిమాండ్!**



లోకల్ గైడ్ అశ్వారావుపేట : సొసైటీ లో ధాన్యం కొనుగోలు చేయడం లేదని, అనేక రకాల సమస్యలపై రైతుల ఫిర్యాదు మేరకు ప్రత్యేక అధికారి విచారణ చేసి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి 24 గంటలు గడవకముందే, అధికారుల తీరుతో దాన్యం దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, అశ్వారావుపేట చిన్నంశెట్టి బజార్ కు చెందిన పసుపులేటి చంద్రశేఖర్ 20 టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందో లేదో అర్థం కాక దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తన ఆవేదన వ్యక్తపరిచాడు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంత నొక్కి వక్కాణించినా క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు విరుద్ధంగా అధికారుల చర్యలు ఉంటున్నాయని రైతులు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు.



రాష్ట్రమంతా ఒక తీరు ఉంటే అశ్వారావుపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సంబంధిత అధికారులు తీరు మరో రకంగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతి రబీ, ఖరీఫ్ సీజన్లో అన్నదాతల ఆక్రందన తీవ్రస్థాయిలో ఉంటుందని పలువురు రైతులు వాపోతున్నారు. దీనికి పూర్తి బాధ్యత వహించాల్సిన అశ్వారావుపేట వ్యవసాయ సహకార పరపతి సంఘం అధికారులు, వ్యవసాయ శాఖ అధికారుల తీరు దీనికి అద్దం పడుతుందని వారి నిర్లక్ష్యం మూలంగా ఆరుగాలం కష్టించి పండించిన పంటలను కూడా అమ్ముకోలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్నామని రైతులు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. ఇది ఎక్కడ దాకా వెళ్ళిందంటే శుక్రవారం పిఎసిఎస్ అక్రమాలపై విచారణకు వచ్చిన ప్రత్యేక అధికారికి రైతులు తమ గోడును, గాధను వెళ్ళబోసుకున్నారు. తమ ధాన్యాన్ని కొనకపోతే ఆత్మహత్య చేసుకొని మరణించిన తప్ప మరో మార్గం లేదని, దీనికి అంతటికి కారణం అశ్వారావుపేట సొసైటీ సీఈవో, సిబ్బంది నిర్లక్ష్యపు విధానాలే కారణమని వాపోయారు.

అశ్వారావుపేట సొసైటీలో అసలేం జరుగుతోంది

మండలంలో సుదీర్ఘ కాలం పాటు సొసైటీ సీఈఓ గా, స్టాఫ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న అధికారులు రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, తమ విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వహణ అసమర్థంగా ఉండటం వల్ల కనీస సౌకర్యాలు కరువై, ధాన్యం కొనుగోలు కాక ప్రతిసారి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, రుణమాఫీ అయిన రైతులకు తిరిగి రుణాలు మంజూరు చేయడంలో జాప్యం వహిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మిల్లర్లతో కుమ్మక్కై బస్తాకు రెండున్నర కేజీలు తరుగు తీస్తున్నారని, సన్న ఒడ్లు కొనుగోలు చేస్తున్నారు కానీ, లావు రకాలు కొనే పరిస్థితి లేదని, అడిగితే ఏవో కుంటి సాకులు చెబుతూ రైతులను ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రోజులు తరబడి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అధికారికంగా నిర్వహించాల్సిన సభలు సొసైటీలో నిర్వహించడం లేదని, నిధులు జమ విషయంలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని, కనీసం ప్రోటోకాల్ కూడా పాటించే పరిస్థితి లేదని, పాలకవర్గానికి కూడా ఎటువంటి సమాచారం అందజేయడం లేదని తదితర విషయాలపై రైతులు పాలకవర్గం డైరెక్టర్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. డి సి ఓ, డిసిసిబి సీఈవో లాంటి అధికారులకు ఫిర్యాదులు చేసిన సరైన సమయంలో ఉన్నతాధికారులు స్పందించడం లేదని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలు కూడా కల్పించే విషయంలో సొసైటీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు వాపోతున్నారు. సుమారు 27 రోజులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు ఉంచి ప్రభుత్వం కొనుగోలు చేయలేకపోవడంతో రైతులు ధరలు తగ్గించి దళారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, మంత్రులు, జిల్లా కలెక్టర్ లు తగు చర్యలు తీసుకొని అశ్వారావుపేట సొసైటీలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించి రైతులకు న్యాయం చేయాలని అశ్వారావుపేట మండల రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను శాలువాతో సత్కరించిన కోనేరు పూర్ణచంద్రరావు

భద్రాద్రి కొత్తగూడెం లోకల్ గైడ్: కొత్తగూడెంలో శనివారం పర్యటించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,ఖమ్మం జిల్లా పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల బొకే తో కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు కోనేరు నాగేశ్వరరావు తనయుడు లయన్ కోనేరు పూర్ణచంద్రావు (పెద్దబాబు) శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

# ఎక్లాస్ ఖాన్ పేటలో 37 ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

## ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్



షాద్ నగర్ లోకల్ గైడ్:%- %కక్షలు, దుర్మార్గాలు, దౌర్జన్యాలకు దూరంగా ఉండాలని, ప్రజల యోగక్షేమమే తమ లక్ష్యం . కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. షాద్ నగర్ ఎమ్మెల్యే , రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో 37 ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, గ్రామంలో జరిగిన భారీ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, కార్యకర్తలు ఎమ్మెల్యే శంకర్‌కు పూల వర్షం, హారతులతో ఘన స్వాగతం పలికారు. రేబాన్ కళ్ళజోడు ధరించిన శంకర్, తన ప్రత్యేక శైలితో కార్యక్రమాన్ని ఉత్సవ వాతావరణంలో నడిపించారు.ఎమ్మెల్యే స్టెప్పులతో గ్రామమంతా పండగ సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ... కక్షలు, దుర్మార్గాలు, దౌర్జన్యాలకు దూరంగా ఉండాలి. ప్రజల యోగక్షేమమే మా లక్ష్యం. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పేదలకు ఇండ్లు దక్కలేదని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత రేషన్, బస్సు ప్రయాణాలు, గ్యాస్ సబ్సిడీలు వంటి సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు. 'గత పాలకుల దౌర్జన్యాలు అందరికీ తెలిసినవే. వారి పేర్లు తీయదలుచుకోను. ప్రజలకు సేవ చేయడమే నా ధ్యేయం అని పేర్కొన్నారు.ఇందిరమ్మ రాజ్యం వస్తే గ్రామాల్లో ఏం జరుగుతుందో ఈ కార్యక్రమమే నిదర్శనమని శంకర్ అన్నారు. గతంలో పేదలకు ఇండ్లు అందని పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని వివరించారు.ఈ కార్యక్రమంలో వై.యాదయ్య యాదవ్, గ్రామ నేతలు పాల్గొన్నారు. ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు. ప్రజల వెంటే ఉంటాం. కక్షలు చేస్తే పర్యవసానాలు ఎలా ఉంటాయో తెలుసని శంకర్ హెచ్చరించారు. ఈ గ్రామం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ స్వగ్రామం కావడంతో కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భద్రత కోసం పోలీసులు గ్రామంలో భారీగా మోహరించగా, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో హంగామా వాతావరణం నెలకొంది.

# శివాలయ వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు నిర్మాణానికి 65 లక్షలు మంజూరు

**ప్రొసీడింగ్ లెటర్ ని అందించిన నారాయణ్ రావు పటేల్.**



నిర్మల్ : లోకల్ గైడ్ : నిర్మల్ జిల్లా భైంసా టౌన్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ బి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యం లో బైంసా టౌన్ లోని సుద్ధ వాగు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి శివాలయం వరకు 65 లక్షల సీసీ రోడ్డు మంజూరు చేయడం జరిగింది ఈ 65 లక్షల సిసి రోడ్డు ప్రొసిడింగ్ లెటర్ని శివాలయ కమిటీ సభ్యులకు శనివారం ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ అందజేశారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు సీతక్క కి ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భోస్లే నారాయణరావు పటేల్ కి శివాలయం కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చెంద్రే ముత్యం రెడ్డి మాజీ ఎంపీపీ భోజరాం పటేల్ విట్టల్ సాయినాథ్ నాగేష్ గోపి అట్టల్ దేవి దాస్ శివాలయం ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను విమర్శిస్తే ఊరుకునేది లేదని

## -ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ నేత మండ్లదేవన్ననాయుడు



వనపర్తి లోకల్ గైడ్ : వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిపై బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పాలని ఉద్యమకారుల ఫోరం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ నేత మండ్ల దేవన్న నాయుడు హెచ్చరించారు. శుక్రవారం వనపర్తి లో టిఆర్ఎస్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మెఘారెడ్డిపై విమర్శలు చేయడం పట్ల శనివారం నాడు మండ్లదేవన్న నాయుడు స్పందించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అక్రమాలు దౌర్జన్యాలు కబ్జాలకు పాల్పడిందని రాష్ట్ర వనపర్తి నియోజకవర్గం కోడై కూస్తుంటే మా సార్ సుద్దపూస అని చెప్పుతున్నారు. మాజీ మంత్రి ఎవరికి సాయం చేసిన ప్రచారం చేసుకోలేదు అని అన్నావు కదా అసలు మాజీ మంత్రి ఎవరికి సాయం చేసిండు కనుక ఆయన చెప్పుకోవడానికి? 2002 తెలంగాణ ఉద్యమకారులను 19 సంవత్సరాలు వాడుకొని సర్వ నాశనం చేసి భ్రష్టి పట్టించారాని విమర్శించారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ నియోజకవర్గానికి పెద్ద జీతగాడిలా పనిచేస్తున్నాడు. సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి వనపర్తి అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఇటీవల 1000 కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చిన విషయం మర్చిపోయారా అని బిఆర్ఎస్ నాయకులకు ప్రశ్నించారు. మీ గురువు మాజీ మంత్రి సహకారంతో వనపర్తి మున్సిపల్ చైర్మన్ గా నాలుగు సంవత్సరాలు కొనసాగిన కబ్జాలకు తెరలేపి వేలకోట్ల రూపాయల ప్రజాధనం, ప్రభుత్వ నిధులను కొల్లగొట్టావని వనపర్తి పట్టణ ప్రజలు అనుకుంటున్నారన్నారు నువ్వు ఎమ్మెల్యే ను విమర్శించడం విడ్డూరంగా ఉందని గట్టు యాదవును దేవన్న నాయుడు ఎద్దేవ చేశారు. నిరుపేద కుటుంబంలో దురదృష్టం కొద్ది ఎవరైనా చనిపోతే ఆ కుటుంబానికి5000 ఆర్థిక సహాయం చేస్తే వెటకారంగా మాట్లాడడం సరికాదు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రోత్సాహంతో చైర్మన్ గా నువ్వు చేసిన లక్షల కోట్ల అవినీతి అక్రమాలను బయట పెట్టి ప్రజాక్షేత్రంలో నిన్ను దోషిగా నిలబెట్టడమే మా కాంగ్రెస్ పార్టీ పై ఉన్న బాధ్యత అని అన్నారు. గట్టు యాదవ్ నువ్వు ఎమ్మెల్యే మేఘారెడ్డి ని విమర్శిస్తే ఊరుకునేది లేదని దేవన్న నాయుడు హెచ్చరించారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

## సంపాదకీయం

## వెనక్కి తగ్గిన అమెరికా – చైనా

### (విశ్లేషణ)

వేలంపాట తరహాలో అమెరికా, చైనాలు ఒకరిపై ఒకరు సుంకాలు పెంచుకుంటూ పోయిన వైనంతో బెంబేలెత్తిన ప్రపంచ మార్కెట్లూ, ఆర్థిక వ్యవస్థలూ నేల చూపులు చూస్తున్న వేళ జెనీవా నుంచి సోమవారం ఒక చల్లని కబురు వినబడింది.ఆర్థికంగా ప్రపంచంలోనే ఒకటి, రెండు స్థానాల్లో ఉన్న ఇరు దేశాలూ ప్రస్తుతానికి వెనక్కి తగ్గాలని నిర్ణయించుకున్నాయన్నదే దాని సారాంశం. ఇది బుధవారం నుంచి అమల్లోకొచ్చి తొంభై రోజులపాటు... అంటే మూణ్ణెల్లపాటు అమల్లో వుంటుందనీ, రెండు దేశాల ప్రతినిధులతో ఏర్పడిన సలహా యంత్రాంగం ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య సమస్యలను చర్చించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తుందనీ ఉమ్మడి ప్రకటన వివరిస్తోంది.ఈ సలహా యంత్రాంగంలో చైనా తరపున ఆ దేశ ఉపప్రధాని హౌ లిఫాంగ్ , అమెరికా తరఫున ఆర్థికమంత్రి స్కాట్ బిసెంట్, వాణిజ్య ప్రతినిధి జెమిసన్ గ్రీయర్‌లుంటారు. మూర?త్వంలో ఎవరికెవరూ తీసిపోని ఈ రెండు పక్షాలూ చివరికేం చేస్తాయన్నది ఇంకా చూడాల్సేవున్నా ఇప్పటికైతే ఒక ముప్పు తాత్కాలికంగానైనా ఉపశమించిందని సంతోషించక తప్పదు. మొన్న జనవరిలో అమెరికాలో అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుంచీ ప్రపంచాన్ని హడలెత్తిస్తూ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకున్న వరస నిర్ణయాల్లో ఈ సుంకాల పెంపు వ్యవహారం అతి పెద్దది.గత నెల 2 నుంచి అమల్లోకొచ్చిన ఈ పెంపు చైనా మినహా వేరే దేశాలపై తాత్కాలికంగా ఆపేస్తున్నట్టు ట్రంప్ ఆ వెంటనే ప్రకటించారు. కానీ కోడెల పోట్లాటల మధ్య లేగల కాళ్లు విరిగినట్టు అమెరికా–చైనా సుంకాల యుద్ధంతో ప్రపంచమంతటికీ సమస్యలు తలెత్తాయి. తాజా ఒప్పందం పర్యవసానంగా అమెరికా విధించిన 145 శాతం సుంకాలు కాస్తా 30 శాతానికి తగ్గుతాయి.అలాగే అమెరికా దిగుమతులపై చైనా విధించిన 125 శాతం సుంకాలు 10 శాతానికి దిగొస్తాయి. ఈ వారం ఆఖరులోగా తాను చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో చర్చిస్తానని ట్రంప్ చెప్పటం కూడా సంతోషించదగ్గది. చైనాతో సుంకాల విషయమై చర్చలు సాగుతున్నాయని ఆ మధ్య ట్రంప్ పదే పదే ప్రకటించగా చైనా ఖండించింది. చివరకు స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో చర్చలు సాకారమయ్యాయి.చైనాను దెబ్బతీసే ఉద్దేశం తమకు మొదణ్ణించీ లేదని ట్రంప్ ప్రకటించారు. ఇది స్వాగతించ దగ్గదే అయినా బడాయి మాటనే చెప్పాలి. ఎందుకంటే ఆ దేశాన్ని దెబ్బతీయటం సంగతలా వుంచి అమెరికాలోని తయారీరంగ పరిశ్రమలు ముడిసరుకులు దొరక్క ఇబ్బందులుపడుతూ దివాలా దశకు చేరాయి. ఉద్యోగాలకు కోతబెట్టాయి.వినియోగదారులు సైతం ఉత్పత్తులు అందుబాటులో లేకపోవటంతో పాటు, లభ్యమైన సరుకు ధర ఆకాశాన్నంటడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఉద్యోగాలు కోల్పోయి సతమతమవుతుంటే సరుకును రెట్టింపు, అంతకన్నా ఎక్కువ ధరకు కొనుగోలు చేయాల్సి రావటం వారిని కుంగదీసింది. చైనాలోనూ పరిస్థితి ఏమంత సజావుగా లేదు. అనేక కంపెనీలు మూతబడ్డాయి. కొన్ని సంస్థలు ఆగ్నేయాసియా దేశాలకు ఎగుమతులపై దృష్టి సారించాయి.ట్రంప్ అధికారంలోకొస్తూనే దేశంలో యువత ప్రాణాలు తీస్తున్న మత్తు పదార్థం ఫెంటానిల్ విచ్చలవిడిగా దొరకటంలో చైనా పాత్రవుందని ఆరోపిస్తూ ఆ దేశం నుంచి వచ్చే దిగుమతులపై 20 శాతం అదనంగా సుంకాలు పెంచారు. గత నెల 2 నుంచి దానికి మరో 34 శాతం జోడించారు. ఇలా తమ నుంచి వెళ్లిన సరుకులపై 54 శాతం సుంకాలు విధించటాన్ని జీర్ణించుకోలేని చైనా దానికి ప్రతీ కారంగా అమెరికా దిగుమతులపై 34 శాతం మేర అదనపు సుంకాలు విధించింది.ఇక అక్కడి నుంచి ఇద్దరిమధ్యా 'చంపుడు పందెం' మొదలైంది. నిజానికి ట్రంప్‌కు ముందు ఫెంటానిల్‌తో చైనాకు లంకె పెట్టినవారెవరూ లేరు. అధ్యక్ష ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనాలను ఆశించి ఆయన దాన్ని ఎక్కువచేసి చూపారు. మొత్తానికి అమెరికా 145 శాతం, చైనా 125 శాతం సుంకాల దగ్గర ఆగాయి.ఇప్పుడు కుదిరిన ఒప్పందం పర్యవసానంగా గంపగుత్తగా అన్ని రకాల సరుకులపైనా సుంకాలు తగ్గిపోవు. చైనా సరుకులపై అమెరికా విధించిన 30 శాతం సుంకాలు కొనసాగుతాయి. అలాగే విద్యుత్ వాహనాలు, ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై ఇంతకన్నా ఎక్కువగానే సుంకాలున్నాయి. అవన్నీ గత కొన్ని సంవత్సరాల్లో విధించినవి కనుక ఈ ఒప్పందం వాటి జోలికిపోదు.అవతలిపక్షం నుంచి ఎలాంటి రాయితీలూ పొందకుండా, తమకనుకూలమైన ముగింపు వైపుగా చర్యలేమీ కనబడకుండా ఒప్పందానికి రావటం బలహీనతను సూచిస్తుంది తప్ప బలాన్ని కాదు. ప్రస్తుత ఒప్పందం వ్యూహాత్మకమైనదని చెప్పుకున్నా, ముమ్మందు దేశానికేదో ఒరుగుతుందని అంటున్నా... అధిక సుంకాల మోత నుంచి వెనక్కి తగ్గమని ట్రంప్‌పై దేశంలో అన్నివైపుల నుంచీ ఒత్తిళ్లు వచ్చాయన్నది వాస్తవం.నిరుటి గణాంకాలు గమనిస్తే రెండు దేశాలూ వాణిజ్య పరంగా పరస్పరం ఆధారపడినవేనని తెలుస్తుంది. చైనా ఎగుమతుల్లో అమెరికా వాటా 12.9 శాతం. అలాగే అమెరికా మొత్తం ఎగుమతుల్లో చైనా వాటా 14.8 శాతం. కెనడా, మెక్సికోల తర్వాత స్థానం చైనాదే. అధిక సుంకాల యుద్ధం చివరకు ప్రపంచ ఆర్థికాభివృద్ధిని మందగింపజేస్తుందని, ఉత్పత్తుల కొరతను సృష్టించి ద్రవ్యోల్బణానికి దారితీస్తుందని... ఇదంతా చిట్టచివరకు అమెరికాను మాంద్యం ఊబిలోకి నెడుతుందని నిపుణులు మొదణ్ణించీ హెచ్చరిస్తూనే ఉన్నారు.సర్వజ్ఞుణ్ణని భావించేవారికి చెప్పటానికి ప్రయత్నించటం వృథా ప్రయాస. ఏదైనా అనుభవంలోకొస్తే తప్ప తత్వం బోధపడదు. మొత్తానికి ఈ చర్చల వల్ల ఇప్పటికైతే అర్థవంతమైన పరిష్కారం లభించలేదు. ముమ్మందు ఏమవుతుందన్నది రెండు దేశాల విజ్ఞతకూ పరీక్ష.

# దేశ భద్రత లక్ష్యంగా ఇస్రో 101వ రాకెట్ ప్రయోగం.. ఎప్పుడంటే.

**(లోకల్ గైడ్):**

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో భారతదేశ భద్రతే లక్ష్యంగా మరో అడుగు ముందుకు వేసి ఈనెల 18న ఉదయం 5.59 ని,, లకు శ్రీహరి కోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుండి పీఎస్ఎల్వీ సి 61 రాకెట్ ప్రయోగం ద్వారా EOS-09 అనే సాటిలైట్ విజయవంతం గా కక్షలోకి పంపనుంది. భారత దేశ రక్షణ రంగానికి దోహదపడే ఈ భూ పరిశీలన ఉపగ్రహం ఉపగ్రహాన్ని నింగికి పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు శ్రీహరికోటలో అన్ని సన్నాహాలు సిద్ధం చేసింది. రాకెట్ అసెంబ్లింగ్ భవనం వద్ద రాకెట్ అనుసంధాన పనులు పూర్తి చేసి PSLV.. C61 రాకెట్ ను ప్రయోగ వేదిక వద్దకు విజయవంతం గా తరలించి రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. ఇస్రోకు ఎంతో పేరు ప్రతిష్ఠలు తీసుకు వస్తున్న పిఎస్ఎల్వి లాంచ్ వెహికల్ ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలు పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పీఎస్ఎల్వీ సి 61 రాకెట్ ప్రయోగం ద్వారా ఈవో ఎస్ జీరో నైన్ (EOS..09) RISAT-1B ఉపగ్రహాన్ని నింగికి పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు అన్ని పనులు పూర్తి చేశారు. పిఎస్ఎల్వీ సి 61 రాకెట్ ను నాలుగు దశలుగా శాస్త్రవేత్తలు నిర్మించారు. ఈ ప్రయోగం ద్వారా భారత దేశానికి చెందిన EOS-09 (RISAT-1B) CGU SAT, LEAP-1 అనబడే మూడు ఉపగ్రహలను, అంతేకాకుండా US కు చెందిన PHOENIX SAT అదేవిధంగా POLAND దేశానికి చెందిన SOWA-1 ఉపగ్రహాలను 529 కిలోమీటర్ల ఎత్తున ఉన్న SUN SYNCHRONOS ORBIT సూర్యానువర్తన కక్ష లోకి ఈ ఉపగ్రహాలను విజయవంతం గా పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు పనులు పూర్తి చేసి ఇస్రో 101 వ రాకెట్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు..అయితే గత ఏడాది చివరలో పిఎస్ఎల్వీ సి 60 రాకెట్ ప్రయోగం జరిగిన తర్వాత ఇన్నాళ్లకు ఇస్రో మరో pslv61 రాకెట్ ను షార్ లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుండి ఈ నెల 18న ఉదయం 5.59 నిమిషాలు కు ఈ రాకెట్ ప్రయోగాన్ని విజయవంతంగా ప్రయోగించేందుకు ఇస్రో సర్వం సిద్ధమైంది. అయితే ఇస్రో 100 వ రాకెట్ ప్రయోగం ద్వారా జిఎస్ఎల్వి ఎఫ్ 15 ప్రయోగించి ఘనవిజయాన్ని సాధించి ఉంది.

ఇది ఇలా ఉంటే 101 వ రాకెట్ ప్రయోగం ద్వారా పిఎస్ఎల్వీ సి 61 రాకెట్ ప్రయోగాన్ని ప్రయోగించి దేశ సరిహద్దుల్లో ఇటీవల నెలకొన్న కొన్ని ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇస్రో ఈ నిఘా ఉపగ్రహమును అవసరాన్ని గుర్తించి చకచకా పనులు పూర్తిచేసి ఈ నెల 18వ తేదీన ఉదయం 5.59 ని,,లకు తిరుపతి జిల్లా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుండి ఈ pslv61 రాకెట్ ప్రయోగాన్ని జరిపేందుకు ఇప్పటికే ఇస్రో శాస్త్రవేత్తలు రాకెట్ ప్రయోగ పనులను పూర్తి చేశారు .ఇస్రో






ప్రస్తుతం 1710 కేజీలు బరువు కలిగిన ఈ ఓ ఎస్ 09 ఉపగ్రహంను ఇస్రో శాస్త్రవేత్తలు నిర్దేశిత కక్ష్యలోకి పంపనుంది. EOS.09 పేరుతో ప్రయోగిస్తున్న RISAT..1B భూ పరిశీలన ఉపగ్రహం కూడా అత్యంత శక్తివంతంగా దేశ సరిహద్దు ప్రాంతాలను అందులో ఉగ్రవాద కదలికలను రాత్రి పగలు తేడా లేకుండా పసికట్టే సామర్థ్యం కలిగి ఉందని ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటికే వెల్లడించారు. వచ్చే ఐదేళ్లలో ఇస్రో దేశ రక్షణ కోసం కనీసం 52 నిఘా ఉపగ్రహాలను భూకక్షలోకి ప్రవేశపెట్టి భారతీయ రక్షణ రంగానికి విలువైన సేవలు అందించేందుకు ఇస్రో సైంటిస్టులు అహర్నిశలు శ్రమిస్తున్నారు.. శత్రువుల పనితీరును పసిగట్టేందుకు, సరిహద్దులను పర్యవేక్షించేందుకు ,సైనిక కార్యకలాపాల సమయంలో త్రివిధ దళాలకు సాయపడేందుకు ఈ EOS-09 SAT ఉపయోగపడుతుందని ఇస్రో వర్గాలనుంచి సమాచారం. అందుకే ప్రస్తుతం ఈ EOS-09 ఉపగ్రహ ప్రయోగంపై దేశం మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఏది ఏమైనా ఈవో ఎస్ జీరో నైన్ ఉపగ్రహం ఎటువంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా భూ ఉపరితలాన్ని అత్యంత స్పష్టతతో కూడిన హై రిజల్యూషన్ ఫోటోలను తీసి ఇస్రోకు పంపే సామర్థ్యం ఈ ఉపగ్రహానికి ఉంది .ఇందులో అమర్చిన సి బ్యాండ్ సింథటిక్ అపార్చర్ రాడార్ ప్రధాన ప్రత్యేకత కాగా ఈ రాడార్ సాయంతో పగలు లేదా రాత్రి అనే తేడా లేకుండా సునిసిత విశ్లేషణ చేసే సామర్థ్యం ఉపగ్రహంలోని ఉపకరణాలకు కలిగి ఉంటుంది .కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ పార్లమెంటు స్థాయి సంఘ సభ్యులు ఈ ఉపగ్రహాన్ని వీక్షించేందుకు శ్రీహరికోటకు వస్తున్నందున శ్రీహరికోటలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు .ఏది ఏమైనా ఈ PSLV-C61 రాకెట్ ప్రయోగం విజయవంతం అయితే దేశ రక్షణ రంగానికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి.

# ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై విజయమే కాదు.. డబ్బు రూపంలో ఇండియాకు వేల కోట్ల లాభం! ఎలాగంటే..?

**(లోకల్ గైడ్):**జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని పొట్టనబెట్టుకున్నారు. ఈ దాడికి ప్రతీకారంగా ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతూ భారత్ మే 6,7 తేదీల మధ్య రాత్రి పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో మొత్తం 9 స్థావరాలపై వైమానిక దాడులు చేసి 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఈ దాడులతో పాకిస్థానే కాదు భారత శక్తిని చూసి యావత్ ప్రపంచమే ఉలిక్కిపడింది. సహనంతో ఉండే దేశాన్ని గెలికితే ఎలా ఉంటుందో చూపించింది. అయితే ఉగ్రవాదులపై చేసిన ఈ దాడులకు భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ అని పేరు పెట్టింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్ ఉగ్రవాదులకు వంతపాడుతూ భారత్‌పై సైనిక దాడులకు ప్రయత్నించినా.. వాటిని భారత సైన్యం తిప్పికొట్టింది. ఆ తర్వాత ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఆ విషయం పక్కనపెడితే.. ఆపరేషన్ సిందూర్‌తో ఏం సాధించాం అని ఆలోచిస్తే.. ప్రపంచ మానవాళికి ముప్పుగా మారుతున్న 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టిలో కలిపేశాం అని గర్వంగా చెప్పుకోవచ్చు. ఉగ్రవాదంపై భారత్ సాధించిన విజయంగా అభివర్ణించవచ్చు. అదే ఆపరేషన్ సిందూర్ ప్రధాన లక్ష్యం కూడా. అయితే.. కేవలం ఉగ్రవాదులపై విజయమే కాదు.. మంచి చేస్తే మరింత మంచి జరుగుతుంది అన్నట్లు ఇండియాకు వేల కోట్ల లాభం కూడా వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. అది ఎలాగో ఇప్పుడు తెలుసుకుందాం.. ఆపరేషన్ సిందూర్‌తో మన ఎయిర్ ఫోర్స్ సాధారణ పౌరులకు ఏమాత్రం నష్టం కలగకుండా కేవలం ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకొని.. గురి తప్పుకుండా క్షిపణులు ప్రయోగించింది. అంటే టార్గెట్ మిస్ కాకుండా కచ్చితత్వంతో దాడులు చేసింది. అలాగే పాకిస్థాన్ ఎదురుదాడికి తిగితే.. వారి డ్రోన్లు, క్షిపణులను మన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థతో తిప్పి కొట్టాం. భారత భూభాగంలో కూలిన డ్రోన్లు, క్షిపణుల ముక్కలను పరిశీలిస్తే.. %ూా%-15 క్షిపణుల ముక్కలు (చైనీస్ మూలం) "యిహా" లేదా "యెహా" అని పిలువబడే టర్కిష్-మూలం %ఖూాఎ%లు, దీర్ఘ-శ్రేణి రాకెట్లు, క్వాడ్‌కాప్టర్లు, వాణిజ్య డ్రోన్ స్వాధీనం చేసుకుని గుర్తించారు. అవి టర్కీ, చైనా తయారు చేసినవిగా తేలింది. అంటే.. ఆ దేశాల రక్షణా వస్తువులను, ఆయుధాలను భారత్ నాశనం చేసి.. వాటి కంటే శక్తివంతమైన ఆయుధ సామాగ్రి, డిఫెన్స్ వ్యవస్థ మన వద్ద ఉందని ఈ ప్రపంచానికి చాటి చెప్పింది. అయితే వాటిలో కొన్ని మనం ఫ్రాన్స్ నుంచి దిగుమతి చేసుకున్నవి ఉన్నా.. మన స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసుకున్న ఆకాశ్ వంటి డిఫెన్స్ వ్యవస్థ, తేజస్ వంటి యుద్ధ విమానాలు కూడా ఉన్నాయి. భారత్ సొంతంగా తయారు చేసుకున్న యుద్ధ సామాగ్రి బలమేంటో తెలిసిన ప్రపంచ దేశాలు మన నుంచి వీటిని కొనుగోలు చేసే అవకాశం పెరిగింది. గతేడాది రూ.23 వేల కోట్ల విలువైన డిఫెన్స్ ఎగుమతులు చేసిన భారత్, ఆపరేషన్ సిందూర్ కారణంగా అవి రూ.50 వేల కోట్లుకు పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఎగుమతులు దాదాపు రూ.24,000 కోట్ల రికార్డును దాటాయి. 2029 నాటికి ఈ సంఖ్యను రూ.50,000 కోట్లకు పెంచడం, 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా, ప్రపంచంలోనే అతిపెద్ద రక్షణ ఎగుమతిదారుగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది.








మేక్ ఇన్ ఇండియా..

మేక్ ఇన్ ఇండియా చొరవ, ఆత్మనిర్భర్ భారత్ బలమైన ప్రోత్సాహం ద్వారా ఇండియా ఒక ప్రధాన రక్షణ తయారీ కేంద్రంగా అవతరించింది. 2023%-%24 ఆర్థిక సంవత్సరంలో స్వదేశీ రక్షణ ఉత్పత్తి రికార్డు స్థాయిలో రూ.1.27 లక్షల కోట్లకు చేరుకుంది. అయితే 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో ఎగుమతులు రూ.23,622 కోట్లకు పెరిగాయి. ఇది 2013%-%14 నుండి 34 రెట్లు ఎక్కువ. వ్యూహాత్మక సంస్కరణలు, ప్రైవేట్ రంగ ప్రమేయం, బలమైన పరిశోధన, అభివృద్ధి అధునాతన సైనిక వేదికల అభివృద్ధికి దారితీశాయి.

ధనుష్ ఆర్టిలరీ గన్ సిస్టమ్ :

అడ్వాన్స్‌డ్ టోవ్డ్ ఆర్టిలరీ గన్ సిస్టమ్ , ప్రధాన యుద్ధ ట్యాంక్ అర్జున్, లైట్ స్పెషలిస్ట్ వాహనాలు, హై మొబిలిటీ వాహనాలు, తేలికపాటి పోరాట విమానం తేజస్, అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ , లైట్ యుటిలిటీ హెలికాప్టర్ , ఆకాశ్ క్షిపణి వ్యవస్థ, ఆయుధ గుర్తింపు రాడార్ 3%ణ% టాక్టికల్ కంట్రోల్ రాడార్

సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ రేడియో

డిస్ట్రాయర్లు, స్వదేశీ విమాన వాహక నౌకలు, జలాంతర్గాములు, ఫ్రిగేట్లు, కార్వెట్‌లు, ఫాస్ట్ పెట్రోల్ నౌకలు, ఫాస్ట్ అటాక్ క్రాఫ్ట్ మరియు ఆఫ్‌షోర్ పెట్రోల్ నౌకలు వంటి నావికా ఆస్తులు. రికార్డు స్థాయిలో సేకరణ ఒప్పందాలు, iDEX కింద ఆవిష్కరణలు, SRIJAN వంటి డ్రైవ్‌లు, ఉత్తరప్రదేశ్, తమిళనాడులో రెండు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌లతో ప్రభుత్వం ఈ వృద్ధికి మద్దతు ఇచ్చింది. (లైట్ కంబాట్ హెలికాప్టర్లు), ప్రచండ్ హెలికాప్టర్లు, (అడ్వాన్స్‌డ్ టోవ్డ్ ఆర్టిలరీ గన్ సిస్టమ్‌కు ఆమోదం) వంటి కీలక కొనుగోళ్లు స్వదేశీ సామర్థ్యం వైపు మార్పును హైలైట్ చేస్తాయి. ఆపరేషన్ సిందూర్ కేవలం వ్యూహాత్మక విజయాల కథ కాదు. ఇది భారతదేశ రక్షణ స్వదేశీకరణ విధానాలకు ధ్రువీకరణ. వాయు రక్షణ వ్యవస్థల నుండి డ్రోన్‌ల వరకు, కౌంటర్-యుఎఎస్ సామర్థ్యాల నుండి నెట్-కేంద్రీకృత యుద్ధ వేదికల వరకు, స్వదేశీ సాంకేతికత అత్యంత ముఖ్యమైన సమయంలో అందించింది. ప్రైవేట్ రంగ ఆవిష్కరణ, ప్రభుత్వ రంగ అమలు, సైనిక దృక్పథం కలయిక భారతదేశం తన ప్రజలను, భూభాగాన్ని రక్షించుకోవడమే కాకుండా 21వ శతాబ్దంలో హైటెక్ సైనిక శక్తిగా తన పాత్రను నొక్కి చెప్పడానికి వీలు కల్పించింది. భవిష్యత్ సంఘర్షణలలో, యుద్ధభూమి సాంకేతికత ద్వారా మరింతగా రూపుదిద్దుకుంటుంది. ఆపరేషన్ సిందూర్‌లో చూపిన విధంగా భారతదేశం సిద్ధంగా ఉంది, దాని స్వంత ఆవిష్కరణలతో సాయుధమైంది.

డ్రోన్ పవర్ వ్యాపారం

డ్రోన్ ఫెడరేషన్ ఇండియా , 550 కి పైగా డ్రోన్ కంపెనీలు, 5500 డ్రోన్ పైలట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక ప్రముఖ పరిశ్రమ సంస్థ. 2030 నాటికి భారతదేశాన్ని ప్రపంచ డ్రోన్ హబ్‌గా మార్చడమే DFI లక్ష్యం. ఇది ప్రపంచవ్యాప్తంగా భారతీయ డ్రోన్, కౌంటర్-డ్రోన్ టెక్నాలజీ రూపకల్పన, అభివృద్ధి, తయారీ, స్వీకరణ, ఎగుమతిని ప్రోత్సహిస్తుంది. DFI వ్యాపారాన్ని సులభతరం చేస్తుంది, డ్రోన్ టెక్నాలజీని స్వీకరించడాన్ని ప్రోత్సహిస్తుంది.

# మళ్లీ విజృంభిస్తోన్న కరోనా.. రూపం మార్చుకుని అటాక్.. ఈ సారి చాలా డేంజర్..!

కరోనా మళ్లీ విజృంభించబోతోందా..? పాత శత్రువు కొత్త రూపం సంతరించుకుందా..? ఈ సారి వస్తే.. అంత ఈజీగా వదలదా.? 2019నాటి లాక్‌డౌన్ పరిస్థితులు రాబోతున్నాయా..? అంటే అవుననే సమాధానం వస్తోంది వైద్యనిపుణుల నుంచి. ఈసారి వచ్చేది మామూలు కరోనా వేరియంట్ కాదని.. దానితో చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలూ వస్తున్నాయి. ఇప్పటికే మన పక్కదేశాలను కరోనా వైరస్ కమ్మేసింది. ఇక ప్రపంచాన్ని కుదిపేసుందుకు రెడీ అవుతోందన్న వార్నింగ్ బెల్స్ మోగుతున్నాయి. ఇప్పటికే హాంకాంగ్, సింగపూర్‌లలో కోవిడ్ కేసులు గణనీయంగా పెరిగాయి. ఈ రెండు నగరాల్లోనే కాకుండా ఆసియాలోని ఇతర ప్రాంతాల్లో కూడా కొత్త కోవిడ్ వేవ్ భయాలు ఎక్కువయ్యాయి. వేసవి కాలం కొనసాగుతున్నప్పటికీ వైరస్ వ్యాప్తి చెందుతుండటం మరింత కలవరం పెడుతోంది. హాంకాంగ్‌లో కోవిడ్-పాజిటివ్ కేసుల శాతం రోజురోజుకూ పెరుగుతోంది. మే 3 నుంచి మరణాలతో సహా కేసులు అధిక సంఖ్యలో నమోదైనట్లు అక్కడి ఆరోగ్యశాఖ ప్రకటించింది. 7 మిలియన్లకు పైగా జనాభా ఉన్న నగరంలో గత రెండేళ్లలో నమోదైన కేసులతో పోలిస్తే సంఖ్య తక్కువే అయినా, వైరల్ లోడ్, కోవిడ్ సంబంధిత అనారోగ్యం, ఆసుపత్రిలో చేరుతున్న వారి సంఖ్య బాగా పెరిగిందని అధికారులు తెలిపారు. సింగపూర్‌లో కూడా.. ఇదే పరిస్థితి



కొనసాగుతోంది. మే 3 నుంచి వారంలో కొత్త కేసుల సంఖ్య అంతకు ముందు ఏడు రోజులతో పోలిస్తే 28 శాతం పెరిగి 14వేల200కు చేరుకుంది. రోజువారీ ఆసుపత్రిలో చేరుతున్న వారి సంఖ్య కూడా దాదాపు 30 శాతం పెరిగింది. జనాభాలో రోగనిరోధక శక్తి తగ్గడం వల్ల కేసులు పెరిగే అవకాశం ఉందని ఆరోగ్య శాఖ తెలిపింది. ఇక చైనా విషయానికి వస్తే.. అక్కడి అధికారులు కూడా కోవిడ్ కేసుల పెరుగుదలను నిశితంగా పరిశీలిస్తున్నారు. చైనా సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ డేటా ప్రకారం, దేశంలో కోవిడ్ వ్యాప్తి గత సంవత్సరం వేసవిలో గరిష్ఠ స్థాయికి చేరుకున్నట్లుగానే ఇప్పుడు కూడా అదే దిశగా కొనసాగుతోంది. మే 4 వరకు ఉన్న ఐదు వారాల్లో ప్రధాన ఆసుపత్రులలో కోవిడ్ పాజిటివిటీ రేటు రెట్టింపు కంటే ఎక్కువగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ డేటా ప్రకారం సార్స్ కొవిడ్-2 పాజిటివిటీ రేటు 7.3% నుండి 5.0%కి తగ్గినప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో కేసులు పెరుగుతున్నాయి. ఈ వైరస్ కొత్త వేరియంట్ JN.1, వేరియంట్ ఆఫ్ ఇంటరెస్ట్..VOI గా వర్గీకరించబడింది, 2025లో 16.3% సీక్వెన్స్‌లలో కనిపించిందీ వైరస్. అలాగే, LP.8.1, LP.1 వంటి వేరియంట్‌లు కూడా వ్యాప్తి చెందుతున్నాయి. ఇక మన దేశంలో కూడా కేసులు మళ్లీ పెరుగుతున్నట్లు వార్తలొస్తున్నాయి. హాస్పిటల్ అడ్మిషన్లు, ముఖ్యంగా వృద్ధులు, ఇతర వ్యాధులతో బాధపడే వారిలో కొవిడ్ ప్రభావం తీవ్రంగా ఉందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. అపోలో హాస్పిటల్స్ విడుదల చేసిన "హెల్త్ ఆఫ్ ది నేషన్ 2025" నివేదిక ప్రకారం, దేశవ్యాప్తంగా 25 లక్షల మందిని పరీక్షించిన తర్వాత, శ్వాసకోశ సంబంధిత సమస్యలు, వైరల్ ఇన్ఫెక్షన్లు పెరుగుతున్నట్టు తేలింది. ఈ పరిస్థితి జనంలో భయాందోళనలను మరింత పెంచింది. సో..ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు.

## ఈ ఆకు రోజూ పిడికెడు తింటే చాలు.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు..! తెలిస్తే..



మన చుట్టూ ఉండే పరిసరాల్లో ఎన్నో ఔషధ గుణాలతో కూడిన మొక్కలు, చెట్లు అనేకం ఉన్నాయి. అయితే వాటి ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. అలాంటి ఔషధ గుణాలు కలిగిన మొక్కలలో మునగ చెట్టు ఒకటి. మునగ కాయలతో పాటు మునగ ఆకులు కూడా ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఉన్న యాంటీ



ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ 300 రకాల రోగాలను నయం చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. మునగాకులో ఫైబర్, ప్రొటిన్లు సమృద్ధిగా లభిస్తాయి. మునగాకులలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇది గుండె జబ్బులను నిరోధించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. మునగాకులలో ఫైబర్, ప్రొటీన్లు సమృద్ధిగా ఉండటంతో జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తాయి. అయితే వీటిని పొడిలా తయారు చేసి, పచ్చడి, పప్పు లేదా సాంబార్, రసం వంటివి చేసుకుని తినవచ్చు. మునగాకులను తినడం వల్ల రక్తంలో షుగర్ స్థాయిలు తగ్గిపోతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఇవి ఒక వరం లాంటి ఆహారంగా మారతాయి. రోజువారీ ఆహారంలో మునగాకులు ఎంతో మేలు చేస్తాయి. మునగాకులను తినడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయి. మునగాకులలో ఉండే సమ్మేళనాలు శరీరంలో వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్‌తో బాధపడేవారికి ఇది ఎంతో మేలు చేస్తుంది. 100 గ్రాముల మునగాకుల్లో విటమిన్ సి - 18 మిల్లీగ్రాములు, విటమిన్ ఎ - 9100, క్యాల్షియం - 130 మిల్లీగ్రాములు, ప్రోటీన్ 4 గ్రాములు ఉంటాయి. మునగాకులలో విటమిన్ సి, విటమిన్ ఎ కొల్లాజెన్ ఉత్పత్తి చేయడానికి సాయపడతాయి. ఈ కారణంగా చర్మం కాంతివంతంగా కనిపిస్తుంది. ముఖంపై ముడతలు తగ్గి యవ్వనంగా ఉండేలా చేస్తుంది. ఇవి శరీర శక్తి స్థాయిలను పెంచి, అలసట, నీరసం నుంచి ఉపశమనం ఇస్తాయి. ఉదయం మునగాకులు తింటే రోజంతా చురుకుగా ఉండేలా చేస్తాయి.

# రక్తంలో ప్లేట్ లెట్లను పెంచే సహజమైన ఫుడ్ ఇదే!

**డెంగ్యూ వంటి విష జ్వరాలు, పోషకాహార లేమితో రక్తంలో తగ్గిపోయే ప్లేట్ లెట్లు**

**గాయాలు మానడానికి, రక్తం గడ్డకట్టడానికి ప్లేట్ లెట్లు తప్పనిసరి**

**వాటి సంఖ్యను సహజంగానే పెంచేందుకు కొన్ని రకాల ఆహారం తోడ్పడుతుందని చెబుతున్న నిపుణులు**

ఇటీవలి కాలంలో డెంగ్యూ వంటి విష జ్వరాలు పంజా విసురుతున్నాయి. దానితో రక్తంలో ప్లేట్ లెట్ల సంఖ్య తగ్గిపోయి ఆరోగ్యంపై ప్రభావం పడుతోంది. పోషకాహార లేమి కూడా ఈ సమస్యను మరింతగా పెంచుతోంది. శరీరంలో గాయాలు మానడానికి, రక్తం గడ్డకట్టడానికి ప్లేట్ లెట్లు తప్పనిసరి. తగిన సంఖ్యలో ప్లేట్ లెట్లు లేకుంటే... ప్రాణాలకే ప్రమాదం కూడా.



అలాంటి ప్లేట్ లెట్ల సంఖ్యను సహజంగానే పెంచేందుకు కొన్ని రకాల ఆహారం తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. రోజువారీ ఆహారంలో వాటిని చేర్చుకుంటే మంచి ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు.

బొప్పాయి పళ్లు, ఆకులు...

గతంలో డెంగ్యూ వ్యాధి తీవ్ర స్థాయిలో పంజా విసిరినప్పుడు... బొప్పాయి ఆకులు, బొప్పాయి పళ్లతో ఉన్న ప్రయోజనంపై వార్తలు వెలువడ్డాయి. చాలా మందిలో ఇవి మంచి ఫలితాన్ని కూడా ఇచ్చాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. బొప్పాయిలో



అధికంగా ఉండే విటమిన్ సి, కొన్ని రకాల ఎంజైమ్ లు రక్తంలో ప్లేట్ లెట్ల సంఖ్య పెరగడానికి తోడ్పడతాయని వివరిస్తున్నారు.

దానిమ్మ పళ్లు...

ఒక రకంగా చెప్పాలంటే దానిమ్మ పండు వరప్రదాయిని అని నిపుణులు చెబుతున్నారు. ఇందులో అధిక స్థాయిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు శరీరంలో వ్యాధి నిరోధక శక్తి (ఇమ్యూనిటీ)ని బలోపేతం చేస్తాయని వివరిస్తున్నారు. ముఖ్యంగా రక్తంలో ప్లేట్ లెట్ల సంఖ్య పెరగడానికి తోడ్పడతాయని పేర్కొంటున్నారు.



ఆకుకూరలు, ఆకుపచ్చని కూరగాయలు...

పాలకూర, కేల్, బ్రాకొలి వంటి ఆకుకూరలు, కూరగాయల్లో విటమిన్ కె ఎక్కువగా ఉంటుందని... మన శరీరంలో రక్తం గడ్డకట్టేందుకు ఇది కీలకమైనదని నిపుణులు చెబుతున్నారు. వీటిని ఏదో ఒక రకంగా తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే మంచి ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు.

గోధుమ గడ్డి...

గోధుమ గడ్డి జ్యూస్ ను తరచూ తీసుకుంటుంటే... శరీరంలో హీమోగ్లోబిన్ వృద్ధి చెందుతుందని, ప్లేట్ లెట్ల సంఖ్య పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

నువ్వుల నూనె...

మన శరీరానికి అత్యంత అవసరమైన ఫ్యాటీ యాసిడ్లు, పోషకాలు నువ్వులలో ఉంటాయని... అవి రక్తంలో ప్లేట్ లెట్ల సంఖ్య పెరిగేందుకు దోహదం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. నువ్వుల నూనెతో వంట చేసుకున్నా... రోజూ ఒక స్పూన్ నేరుగా తీసుకున్నా మంచి ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు.

గుమ్మడి పండు...



గుమ్మడి పండ్లలో అధికంగా ఉండే విటమిన్ ఏ, కొన్ని ఎంజైములు మన శరీరంలో ప్లేట్ లెట్ల ఉత్పత్తికి తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. అదే సమయంలో ఇమ్యూనిటీని పెంచుతాయని... డెంగ్యూ వంటి వ్యాధులను ఎదుర్కోవడంలో తోడ్పడతాయని వివరిస్తున్నారు.

బీట్ రూట్...

దీనిలో ఐరన్, ఫోలేట్ అధికంగా ఉంటాయని... ఇవి ఎర్ర రక్తకణాలు, ప్లేట్ లెట్ల ఉత్పత్తికి తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. జ్యూస్ గా గానీ, సలాడ్ల రూపంలో గానీ బీట్ రూట్ తీసుకుంటే మంచిదని సూచిస్తున్నారు.

క్యారెట్లు...

వీటిలో అధికంగా ఉండే విటమిన్ ఏ, బీటా కెరోటిన్ వంటివి ప్లేట్ లెట్ల ఉత్పత్తికి, ఇమ్యూనిటీ పెరుగుదలకు తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. వీటిని కూరల్లో భాగంగా, పచ్చిగా, జ్యూస్ గా... ఇలా ఎలా తీసుకున్నా ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు.

సిట్రస్ పళ్లు...

నారింజ, నిమ్మ వంటి సిట్రస్ జాతి పళ్లలో విటమిన్ సి ఎక్కువని... ఇది ఇమ్యూనిటీకి, ప్లేట్ లెట్ల సంఖ్య పెరగడానికి దోహదం చేస్తుందని నిపుణులు వివరిస్తున్నారు.

# లివర్ ను సహజంగా క్లీన్ చేసే ఆహారం ఇదే!

**మారిన జీవన శైలితో కాలేయంపై పెరుగుతున్న ఒత్తిడి**

**దాని పనితీరు దెబ్బతింటే ఎన్నో ఆరోగ్య సమస్యలు**

**కొన్ని రకాల ఆహారంతో లివర్ పునరుత్తేజం చెందుతుందంటున్న ఆరోగ్య నిపుణులు**



మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో కాలేయం (లివర్) ఒకటి. రక్తంలోని విష పదార్థాలు, వ్యర్థాలను తొలగించడంతోపాటు... మనం తినే ఆహారం సరిగా జీర్ణం కావడానికి కాలేయమే కీలకం. కానీ మన ఆహార అలవాట్లలో మార్పులు, ఆల్కహాల్ వినియోగం, జీవన శైలిలో మార్పుల వల్ల కాలేయంపై ఒత్తిడి పెరుగుతోంది. ఫ్యాటీ లివర్ వంటి సమస్యలు వస్తున్నాయి. అయితే కాలేయానికి తనంతట తాను మరమ్మతు చేసుకునే శక్తి ఉంటుందని... ఇందుకోసం కొన్ని రకాల ఆహార పదార్థాలు తోడ్పడుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆ ఆహారాన్ని మన రోజువారీ డైట్ లో చేర్చుకుంటే మంచి ఫలితం ఉంటుందని వివరిస్తున్నారు. ఆరోగ్య నిపుణులు చెబుతున్న ఆ ఆహార పదార్థాలు ఏవంటే...

వెల్లుల్లి...

దీనిలో సల్ఫర్ ఆధారిత రసాయన సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. శరీరంలోని విష పదార్థాలను బయటికి పంపేందుకు కాలేయం ఉత్పత్తి చేసే ఎంజైముల తయారీలో ఆ రసాయన సమ్మేళనాలు తోడ్పడుతాయి. ఇక వెల్లుల్లిలోని అల్లిసిన్, సెలీనియం రెండూ కూడా కాలేయాన్ని రక్షిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

బీట్ రూట్...

వీటిలోని బెటాలైన్స్ గా పిలిచే రసాయన సమ్మేళనాలు కాలేయం ఇన్ ఫ్లమేషన్ ను తగ్గిస్తాయని... విష పదార్థాలను బయటికి పంపడంలో తోడుగా నిలుస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తరచూ బీట్ రూట్ రసం తీసుకోవడం వల్ల కాలేయం పనితీరు మెరుగుపడుతుందని వివరిస్తున్నారు.



గ్రీన్ టీ...

గ్రీన్ టీలో కెటచిన్స్ గా పిలిచే రసాయన సమ్మేళనాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. అవి కాలేయం పనితీరును మెరుగుపర్చి, వ్యాధులు రాకుండా చూస్తాయి. తరచూ గ్రీన్ టీ తీసుకుంటే... లివర్ ఎంజైమ్ ను నియంత్రించి ఆరోగ్యాన్ని ఇస్తుంది.

ఆకుకూరలు, కూరగాయలు...

ముదురు ఆకుపచ్చ రంగులో ఉండే ఆకుకూరలు, కూరగాయల్లో అధికంగా ఉండే క్లోరోఫిల్... లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. రక్తంలోని భార ఖనిజాలు, రసాయనాలు, పురుగు మందుల అవశేషాలను తొలగించడంలో లివర్ కు సాయపడుతుంది.

ఆలివ్ ఆయిల్...

ఆలివ్ ఆయిల్ లో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వు పదార్థాలు... శరీరంలో కొన్నిరకాల విష పదార్థాలను శోషించుకుంటాయి. తద్వారా కాలేయంపై ఒత్తిడిని తగ్గిస్తాయి. ముఖ్యంగా ఎక్స్ ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ ఉపయోగించడం వల్ల లాభం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

వాల్ నట్స్..

వీటిలో అర్జినైన్ అనే అమైనో ఆమ్లం అధికంగా ఉంటుంది. అది శరీరంలో ఉత్పన్నమయ్యే అమ్మోనియాను తొలగించడంలో కాలేయానికి సాయపడుతుంది. ఇక వాల్ నట్స్ లోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, గ్లుటాథియాన్ వంటివి కాలేయం పనితీరును మెరుగుపర్చి వ్యాధులు రాకుండా చూస్తాయి. ఇక పసుపులోని కర్క్యుమిన్ అద్భుతమైన యాంటీ ఆక్సిడెంట్ గా పనిచేస్తూ.. కాలేయం దెబ్బతినకుండా కాపాడుతుంది. నారింజ, నిమ్మ వంటి సిట్రస్ పండ్లలో అధికంగా ఉండే 'విటమిన్ సీ' తోనూ శరీరంలో విష పదార్థాలు తొలగిపోయి... కాలేయం ఆరోగ్యానికి తోడ్పడుతుంది. యాపిల్స్ లో ఉండే పెక్టిన్ అనే ఫైబర్ శరీరంలో విష పదార్థాలను తొలగించి, కాలేయానికి తోడ్పడుతుంది.

## రోజూ పొద్దున్నే నెయ్యిని ఇలా తీసుకుంటే ఊహించని లాభాలు.. వెంటనే అలవాటు చేసుకోండి..



నెయ్యిలోని ఔషధ గుణాలు శరీరానికి చాలా మేలు చేస్తాయి. మన ఆరోగ్యానికి అవసరమైన విటమిన్ ఎ, విటమిన్ ఇ, విటమిన్ కె వంటి ప్రోటీన్స్, కొవ్వుని కరిగించే విటమిన్స్ పుష్కలంగా ఉన్నాయి. నెయ్యి వల్ల శరీరానికి ఎన్నో లాభాలు ఉన్నాయి. అయితే, నెయ్యి కలిపిన నీళ్లను రోజూ ఉదయం తీసుకోవడం వల్ల జీర్ణశక్తి మెరుగు పడటమే కాకుండా కడుపుబ్బరం, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు దూరం అవుతాయి. మరిన్ని లాభాలు ఇక్కడ తెలుసుకుందాం.. ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటిలో 2 టేబుల్ స్పూన్ల నెయ్యి కలిపి తాగడం వల్ల శరీరంలోని రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంతోపాటు అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. గోరువెచ్చని నీటిలో నెయ్యి కలిపి తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్



తొలగిపోతాయి. ఎముకలు ధృడంగా తయారవుతాయి. నెయ్యిలో బ్యూటిరిక్ అమ్లము ఉంటుంది. దీని కారణంగా రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అందుకే రోజు ఉదయం నెయ్యి కలిపిన నీళ్లను తీసుకోవడం మంచిది. మెరిసే చర్మం కావాలని ప్రతీ ఒక్కరికి ఉంటుంది. చర్మం పొడిబారకుండా ఎల్లప్పుడూ తేమగా ఉండాలంటే నెయ్యి కలిపిన నీళ్లను తీసుకోవాలి. దీనివల్ల శరీరంలోని చెడు పదార్థాలు బయటకు పోయి చర్మానికి కావలసిన మెరుపు వస్తుంది. నెయ్యిని తీసుకుంటే ఎముకల బలం పెరుగుతుంది. దృష్టి సమస్యలు దూరమవుతాయి. ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. జీవక్రియ ప్రక్రియ పెరుగుతుంది. నెయ్యిలో బ్యూట్రిక్ యాసిడ్ కూడా ఉంటుంది. ఇది శరీరంలో మంటను తగ్గిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థని ఆరోగ్యంగా ఉంచుతుంది. ప్రేగు వాపుని తగ్గిస్తుంది. ఎముకల కీళ్ళకు బలాన్ని అందించడంలో నెయ్యి బాగా సాయపడుతుంది. గోరువెచ్చని నీటిలో నెయ్యి కలుపుకుని తాగడం వల్ల ఎముకలు దృఢంగా ఉండి అనవసర నొప్పులు తగ్గిపోతాయి.

## వెయిట్ లాస్ చేసే హెల్దీ బ్రేక్ ఫాస్ట్.. టేస్ట్ అదుర్స్ అంతే!



ప్రస్తుత కాలంలో ఎంతో మంది ఇబ్బంది పడే సమస్యల్లో అధిక బరువు, ఊబకాయం కూడా ఒకటి. వీటి కారణంగా ఇతర అనారోగ్య సమస్యలు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. బరువును తగ్గించుకునేందుకు డైట్ కూడా మెయిన్ టైన్ చేస్తూ ఉండాలి. రోజూ తినే వాటిని తినీ తినీ బోర్ కొడుతుంది. టేస్టీగా, వెరైటీగా తినాలని మనసు చెబుతూ ఉంటుంది. అలాంటి వారు ఈ హెల్దీ బ్రేక్ ఫాస్ట్ ఖచ్చితంగా ట్రై చేయవచ్చు. ఇది రుచిగా ఉండటమే కాకుండా.. కొద్దిగా తిన్నా కడుపును నిండుగా ఉంచుతుంది. కాబట్టి ఎక్కువగా కూడా తీసుకోలేరు. ఆరోగ్యానికి మంచి చేసే పదార్థాలే ఎక్కువ. అది కూడా చియా సీడ్స్‌తో.. ఇవి హెల్త్‌కి చేసే మేలు అంతా ఇంతా కాదు. ఇది చాలా సింపుల్‌గా కూడా అయిపోతుంది. పెద్దగా హైరానా పడాల్సిన పని లేదు. మరి చియా సీడ్స్‌తో హెల్దీ బ్రేక్ ఫాస్ట్ ఎలా తయారు చేస్తారు? ఇందుకు కావాల్సిన పదార్థాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.

చియాసీడ్స్‌తో హెల్దీ బ్రేక్ ఫాస్ట్: చియా సీడ్స్, బాదం పాలు లేదా పాటు, కొద్దిగా వెన్నిలా క్రీమ్, తేనె, బనానా లేదా స్ట్రాబెర్రీలు, యాపిల్, దానిమ్మ ఇలా ఏదైనా తీసుకోవచ్చు.

చియాసీడ్స్‌తో హెల్దీ బ్రేక్ ఫాస్ట్: ముందుగా చియా సీడ్స్‌ని ఓ పది నిమిషాల పాటు నీటిలో నానబెట్టాలి. ఇప్పుడు వీటిని ఒక గాజు గ్లాస్ లేదా గాజు గిన్నెలోకి తీసుకోవాలి. ఇందులో బాదం మిల్క్ లేదంటే సాధారణ కాచిన పాలను అయినా తీసనుకోవచ్చు. ఆ తర్వాత ఫ్లేవర్ కోసం వెన్నిలా క్రీమ్ యాడ్ చేస్తారు. ఇందులో మీకు నచ్చిన ఫ్లేవర్ యాడ్ చేసుకోవచ్చు. అలాగే తేనె కూడా ఒక స్పూన్ కలపాలి. ఇది కూడా ఆప్షనల్. కావాలంటే వేసుకోవచ్చు. ఇప్పుడు ఇవన్నీ బాగా మిక్స్ చేసుకోవాలి. ఉదయాన్నే చేసుకుంటే ఓ అరగంట పాటు ఫ్రిజ్‌లో ఉంచండి. రాత్రి పూట రెడీ చేసుకుంటే.. ఉదయాన్నే తినేయవచ్చు. ఇక మీరు తినే ముందు బనానా లేదా స్ట్రాబెర్రీలు, యాపిల్, దానిమ్మ ఇలా ఏదైనా మీకు నచ్చి పండ్ల ముక్కలను కట్ చేసి వేసుకోవచ్చు. మీకు కావాలంటే నానబెట్టిన డ్రై నట్స్ పై నుంచి వేసి గార్నిష్ చేసుకోవచ్చు. అంతే ఎంతో రుచిగా ఉండే హెల్దీ బ్రేక్ ఫాస్ట్ సిద్ధం. దీన్ని మీరు డిన్నర్ లేదా స్నాక్‌లా కూడా తీసుకోవచ్చు. మంచి పోషకాలు అన్నీ శరీరానికి అందుతాయి.

# రోజూ పొద్దునే కాసిన్ని తులసి ఆకులు తింటే ఏమవుతుందో తెలుసా?

**మనం ఎంతో పవిత్రంగా భావించే మొక్క తులసి**

**అందులో ఎన్నో రకాల ఔషధ గుణాలు ఉన్నాయని చెబుతున్న నిపుణులు**

**నేరుగా నమిలిగానీ, టీ రూపంలోగానీ తీసుకుంటే మేలని సూచనలు**

భారత సమాజంలో తులసి మొక్కలకు ఎంతో ప్రాధాన్యముంది. మనం ఎంతో పవిత్రంగా భావించి, ఇళ్ల ముందు పెంచే తులసి మొక్కల్లో ఎన్నో అద్భుత ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. తులసిలో ఉండే పదార్థాలు మనకు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వడంతోపాటు వ్యాధులను దూరం పెడతాయని స్పష్టం చేస్తున్నారు. తులసి ఆకులను నేరుగా నమిలి తినడంగానీ, ఎండబెట్టి పొడి చేసి టీ రూపంలో తీసుకోవడంగానీ చేయవచ్చని చెబుతున్నారు. రోజూ పొద్దున్నే కొన్ని తులసి ఆకులు తీసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని వివరిస్తున్నారు.

### రోగ నిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది

రోజూ పొద్దున్నే కొన్ని తులసి ఆకులను తీసుకోవడం వల్ల అందులోని యాంటీ ఆక్సిడెంట్లు, ఎసెన్షియల్ ఆయిల్స్ శరీరానికి అందుతాయి. అవి శరీరంలో రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. బ్యాక్టీరియా, వైరస్ లతో పోరాడే శక్తిని ఇస్తాయి.

### కాలేయాన్ని శుభ్రపరుస్తుంది

తులసిలో ఉండే కొన్ని రసాయన పదార్థాలు శరీరం నుంచి విష పదార్థాలు, వ్యర్థాలు బయటికి వెళ్లిపోయేందుకు తోడ్పడుతాయి. ముఖ్యంగా కాలేయాన్ని శుభ్రం చేస్తాయి. రోజూ పరగడపున తులసి



ఆకులు తీసుకుంటే.. కాలేయం పనితీరు అద్భుతంగా మెరుగుపడుతుంది.

### ఒత్తిడి, యాంగ్జైటీని తగ్గిస్తుంది..

తులసిలోని 'అడాప్టోజెనిక్ కాంపౌండ్స్'గా పిలిచే రసాయన సమ్మేళనాలు ఉంటాయి. అవి శరీరంలో ఒత్తిడిని తగ్గించి, యాంగ్జైటీని దూరం చేస్తాయి. పొద్దున్నే తులసిని తీసుకోవడం వల్ల మనలో మానసిక ఒత్తిడికి కారణమయ్యే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తి తగ్గిపోతుంది. ప్రశాంతంగా ఉన్న భావన వస్తుంది.

### జీర్ణ వ్యవస్థకు ఎంతో మేలు

తులసి మన శరీరంలో జీర్ణక్రియకు తోడ్పడే ఎంజైముల విడుదలను ప్రేరేపిస్తుంది. దీనిద్వారా ఆహారం బాగా జీర్ణమై, పోషకాలు శరీరానికి అందుతాయి. గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు తగ్గుతాయి.

### శ్వాస వ్యవస్థను మెరుగుపరుస్తుంది

తులసిలోని యాంటీ ఇన్ ఫ్లమేటరీ లక్షణాలు శ్వాస వ్యవస్థలో సమస్యలను దూరం చేస్తుంది. దగ్గు, ఆస్తమా, సైనస్, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

### రక్తంలో షుగర్ లెవల్స్ నియంత్రిస్తుంది



రోజూ ఉదయమే తులసి ఆకులను తీసుకోవడం వల్ల శరీరంలో ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది. దీనితో రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. మధుమేహం ఉన్నవారికి దీనివల్ల మరింత ఎక్కువ ప్రయోజనం ఉంటుంది.

### గుండె ఆరోగ్యానికి ఎంతో మంచిది

శరీరంలో కొలెస్ట్రాల్, షుగర్ స్థాయిలను నియంత్రించడం, రక్తపోటు తగ్గేందుకు తోడ్పడటం ద్వారా తులసి మన గుండె ఆరోగ్యానికి ఎంతో తోడ్పడుతుంది.




# ఢిల్లీ క్యాపిటల్స్‌కు గుడ్ న్యూస్.. స్టార్ ప్లేయర్ రాకకు లైన్ క్లియర్!



ఐపీఎల్ 2025 పునఃప్రారం వేళ ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఓ గుడ్ న్యూస్ అందింది. ఐపీఎల్ మిగిలిన మ్యాచ్‌లో ఆడేందుకు ముస్తఫిజుర్ రెహ్మాన్‌కు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ మంజూరు చేసినట్లు తెలుస్తోంది. అతడు శనివారం ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో చేరనున్నట్లు పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి.కాగా ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ వారం రోజులు వాయిదా పడడంతో చాలా మంది ఫారన్ ప్లేయర్లు తమ స్వదేశానికి వెళ్లిపోయారు. అయితే ఐపీఎల్ రీ స్టార్ట్ అవుతుండడంతో కొంతమంది తిరిగి భారత్‌కు రావడానికి సిద్ధపడితే, మరి కొంతమంది నిరాకరించారు. అందులో ఒకరు ఆస్ట్రేలియా యువ సంచలనం జేక్ ఫ్రెజర్ మెక్‌గర్క్. ఐపీఎల్ 16వ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు తన అందుబాటులో ఉండదని మెక్‌గర్క్ ఢిల్లీ ఫ్రాంచైజీకి తెలియజేశాడు. ఈ క్రమంలో మెక్‌గర్క్ స్థానంలో బంగ్లాపేసర్ ముస్తఫిజుర్ రెహ్మాన్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ తీసుకుంది. అయితే ఇక్కడే అస్సలు ట్విస్ట్ చోటు చేసుకుంది. ముస్తఫిజుర్‌తో ఢిల్లీ ఒప్పందం కుదుర్చుకున్నప్పటికి అతడు యూఏఈతో టీ20 సిరీస్ ఆడేందుకు దుబాయ్‌కు పయనమయ్యాడు. యాదృచ్ఛికంగా యూఏఈ-బంగ్లా సిరీస్ కూడా మే 17 నుంచి ప్రారంభం కానుంది. దీంతో అతడు తిరిగి భారత్‌కు వస్తాడా లేదా అన్న సందిగ్ధం నెలకొంది. ఎట్టకేలకు బంగ్లా క్రికెట్ బోర్డు అతడికి ఎన్‌వోసీ మంజూరు చేయడంతో ఢిల్లీ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా ఈ ఏడాది సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్ ప్లేయర్లు మిచెల్ స్టార్క్, ఫాఫ్ డుప్లెసిస్ సైతం దూరమయ్యారు. ఈ ఏడాది సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఇంకా మూడు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఈ మూడు మ్యాచ్‌లలోనూ ఢిల్లీ విజయం సాధిస్తే ఎటువంటి సమీకరణాలు అవసరం లేకుండా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తోంది.

# ఢిల్లీ క్యాపిటల్స్‌కు భారీ షాక్.. హ్యాండ్ ఇచ్చిన స్టార్ ప్లేయర్?



ఐపీఎల్ 2025 పునఃప్రారంభానికి ముందు ఢిల్లీ క్యాపిటల్స్‌కు మరో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఈ ఏడాది సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు ఆ జట్టు స్టార్ బ్యాటర్, దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ దూరంగా ఉండనున్నాడు. ఇప్పటికే ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ సేవలను కోల్పోయిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు డుప్లెసిస్ సైతం ఊహించని షాకిచ్చాడు. భారత్-పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తల కారణంగా ఈ ఏడాది క్యాష్ రిచ్ లీగ్ సీజన్ వారం రోజుల పాటు వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో డుప్లెసిస్ తన స్వదేశానికి వెళ్లిపోయాడు. అయితే దక్షిణాఫ్రికాకు వెళ్లిపోయిన డుప్లెసిస్ తిరిగి భారత్‌కు వచ్చేందుకు తిరస్కరించినట్లు ఈఎస్పీఎన్ క్రిక్ ఇన్ఫో తమ కథనంలో పేర్కొంది. డుప్లెసిస్ ప్రస్తుతం తొడ కండరాల గాయంతో బాధపడుతున్నాడు. ఈ ఏడాది సీజన్‌లో డుప్లెసిస్ గాయం కారణంగా కేవలం ఆరు మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. మిగితా ఆరు మ్యాచ్‌లకు బెంచ్‌కే పరిమితమయ్యాడు. అయితే డుప్లెసిస్ గత కొన్ని మ్యాచ్‌ల్లో ఢిల్లీ తరపున ఆడినప్పటికి, అతడు ఇంకా పూర్తి ఫిట్ సాధించకపోయినట్లు సమాచారం. ఈ క్రమంలో ఫాఫ్ సౌతాఫ్రికాలోనే ఉండిపోవాలని నిర్ణయించుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మరో సౌతాఫ్రికా ఆటగాడు డోనోవన్ ఫెర్రీరా సైతం ఢిల్లీ క్యాపిటల్స్‌కు హ్యాండ్ ఇచ్చాడు. అతడు కూడా తిరిగి ఐపీఎల్‌లో పాల్గొనేందుకు రావడం లేదని ఢిల్లీ ఫ్రాంచైజీకి తెలియజేశాడు. వీరిద్దరి కంటే ముందు మిచెల్ స్టార్క్, జాక్ ఫ్రెజర్ మెక్‌గర్క్ సైతం ఈ ఏడాది సీజన్ నుంచి వైదొలగారు.

### ముగ్గురే ముగ్గురు..

దీంతో ప్రస్తుతం ఢిల్లీ జట్టులో కేవలం ముగ్గురు విదేశీ ఆటగాళ్లు మాత్రమే మిగిలారు. ట్రిస్టన్ స్టబ్స్, శ్రీలంక పేసర్ దుష్మంత చమీర, బంగ్లాదేశ్ స్పీడ్ స్టార్ ముస్తాఫిజుర్ రెహ్మాన్ విదేశీ ప్లేయర్లగా ఉన్నారు. ఫ్రేజర్-మెక్‌గుర్క్ స్థానంలో ముస్తాఫిజుర్ రెహమాన్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ ఒప్పందం కుదుర్చుకున్నప్పటికి.. అతడికి ఇంకా బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఎన్‌వోసీ మంజూరు చేయలేదు. దీంతో అతడు ఇంకా ఢిల్లీ జట్టుతో చేరలేదు. ప్రస్తుతం బంగ్లా క్రికెట్ బోర్డుతో బీసీసీఐ సంప్రదింపులు జరుపుతోంది. ఈ ఏడాది సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఇంకా మూడు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఈ మూడు మ్యాచ్‌లలోనూ ఢిల్లీ విజయం సాధిస్తే ఎటువంటి సమీకరణాలు అవసరం లేకుండా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తోంది.

# గతేడాది టెస్టులకు వీడ్కోలు.. దిగ్గజ పేసర్ రీఎంట్రీ



ఇంగ్లండ్ దిగ్గజ పేసర్ జేమ్స్ ఆండర్సన్ పునరాగమనానికి రంగం సిద్ధమైంది. నలభై రెండేళ్ల ఈ స్పీడ్‌స్టర్ దేశీ క్రికెట్ బరిలో దిగబోతున్నాడు. కౌంటీ చాంపియన్‌షిప్ డివిజన్ 2లో భాగంగా లంకాషైర్ జట్టుకు ఆడనున్నాడు. ఇందుకు సంబంధించి లంకాషైర్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. జట్టులో జేమ్స్ ఆండర్సన్‌కు చోటు ఇచ్చినట్లు వెల్లడించింది. ?కాగా.. గతేడాది ఆండర్సన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. వెస్టిండీస్‌తో లార్డ్స్ వేదికగా జూలై నాటి టెస్టుతో ఇంగ్లండ్ జట్టుతో అతడి ప్రయాణం ముగిసిపోయింది. ఆ తర్వాత ఇంగ్లండ్ పురుషుల క్రికెట్ జట్టుకు ఆండర్సన్ బౌలింగ్ కన్సల్టెంట్‌గా వ్యవహరించాడు. అయితే, ఆ పనికి కూడా స్వస్తి పలికి ఆటగాడిగా మరోసారి రంగంలోకి దిగేందుకు సిద్ధమయ్యాడు. మాంచెస్టర్ వేదికగా శుక్రవారం నుంచి డెర్బీషైర్‌తో జరిగే కౌంటీ మ్యాచ్‌తో అతడు మైదానంలో దిగుతున్నాడు.

### 704 వికెట్లు

కాగా 2003లో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన జేమ్స్ ఆండర్సన్.. ఇంగ్లండ్ తరఫున 188 టెస్టులు, 194 వన్డేలు, 19 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. టెస్టుల్లో ఏకంగా 704 వికెట్లు కూల్చి.. ఈ అరుదైన మైలురాయి చేరుకున్న తొలి పేసర్‌గా చరిత్రకెక్కాడు. అంతేకాదు ఆండర్సన్ ఒకే ఇన్నింగ్స్‌లో 32సార్లు నాలుగు వికెట్లు, 32 సార్లు ఐదు వికెట్లు, మూడుసార్లు పది వికెట్లు పడగొట్టాడు. అంతేకాదు ఒకే వేదికపై టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన ఫాస్ట్‌బౌలర్‌గానూ రికార్డు సాధించాడు. లార్డ్స్ మైదానంలో అతడు 29 టెస్టుల్లో కలిపి 2.71 ఎకానమీతో 123 వికెట్లు తీశాడు.ఇక వన్డేల్లో 269 వికెట్లు కూల్చిన ఈ రైటార్మ్ ఫాస్ట్ బౌలర్.. అంతర్జాతీయ టీ20లలో 18 వికెట్లు పడగొట్టాడు.

### లంకాషైర్ జట్టు

మార్కస్ హ్యారిస్ (కెప్టెన్), జేమ్స్ ఆండర్సన్, టామ్ బెయిలీ, జార్జ్ బాల్డర్‌సన్, జార్జ్ బెల్, జోష్ బొహానన్, టామ్ హార్ట్లీ, మ్యాట్ హర్స్ట్, కీటన్ జెన్నింగ్స్, మైకేల్ జోన్స్, ఆండర్సన్ ఫిలిప్, ఓలీ సటాన్, ల్యూక్ వెల్స్, విలియమ్స్.

ఇంగ్లండ్ బౌలింగ్ కన్సల్టెంట్‌గా సౌతీ

మరోవైపు.. ఆండర్సన్ స్థానంలో న్యూజిలాండ్ మాజీ పేసర్ టిమ్ సౌతీని ఇంగ్లండ్ క్రికెట్ జట్టు ప్రత్యేక నైపుణ్య సలహాదారుగా నియమించుకుంది. త్వరలో ఇంగ్లండ్, భారత్‌ల మధ్య జరిగే ద్వైపాక్షిక సిరీస్ వరకే ఈ నియామకం జరిగినట్లు ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) తెలిపింది. వచ్చే నెల ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత్ అక్కడ ఐదు టెస్టుల ముఖాముఖి సిరీస్‌లో తలపడుతుంది. ముందుగా లీడ్స్ వేదికగా జూన్ 20 నుంచి తొలి టెస్టు జరుగుతుంది. జూలై 31 నుంచి ద ఓవల్‌లో జరిగే ఆఖరి టెస్టుతో సంప్రదాయ సిరీస్ ముగుస్తుంది. ఈ నేపథ్యంలో ఎంతో అనుభవజ్ఞుడైన కివీ పేసర్ సౌతీ సేవల్ని ఉపయోగించుకొని సిరీస్‌లో లబ్ధి పొందాలని ఇంగ్లండ్ బోర్డు వర్గాలు భావిస్తున్నాయి. 36 ఏళ్ల మాజీ సీమర్ గత డిసెంబర్‌లో అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. కెరీర్‌లో 107 టెస్టులాడి 391 వికెట్లు తీశాడు. 161 వన్డేల్లో 221 వికెట్లు, 126 టీ20ల్లో 164 వికెట్లు తీసిన కివీస్ గ్రేటెస్ట్ బౌలర్ సౌతీ. భారత్‌తో సిరీస్ కంటేముందు ఇంగ్లండ్ ట్రెంట్‌బ్రిడ్జ్ వేదికపై జింబాబ్వేతో ఏకైక టెస్టు మ్యాచ్ ఆడనుంది. ఈ నెల 22 నుంచి ఈ మ్యాచ్ జరుగుతుంది.

# 'గిల్ వద్దు.. టీమిండియా కెప్టెన్‌గా అతడే బెటర్'



ఇంగ్లండ్ పర్యటనకు ముందు టీమిండియాకు కొత్త టెస్టు కెప్టెన్ ఎంపిక చేసే పనిలో బీసీసీఐ సెలక్షన్ కమిటీ పడింది. రోహిత్ శర్మ అనూహ్యంగా టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో కొత్త కెప్టెన్ ఎంపిక అనివార్యమైంది. పలు నివేదికల ప్రకారం టెస్టు కెప్టెన్సీ రేసులో స్టార్ ఓపెనర్ శుబ్‌మన్ గిల్ ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. అతడితో పాటు పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా పేరు కూడా విన్పిస్తోంది. కానీ గిల్ తో పోలిస్తే బుమ్రాకు అవకాశాలు తక్కువగా ఉన్నాయి. గాయాల బెడద, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌ను దృష్టిలో పెట్టుకుని బుమ్రాకు జట్టు పగ్గాలు అప్పగించకూడదని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు అనుభవం లేని గిల్ వైపు బీసీసీఐ సెలక్షన్ కమిటీ మొగ్గు చూపుతుండడం క్రికెట్ వర్గాల్లో అసంతృప్తికి దారితీసినట్లు తెలుస్తోంది. చాలా మంది మాజీలు భారత టెస్టు కెప్టెన్సీ బాధ్యతలు గిల్‌కు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నారు. తాజాగా ఇదే విషయంపై భారత మాజీ ఓపెనర్ వసీం జాఫర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా కొత్త టెస్టు కెప్టెన్‌గా బుమ్రా ఉండాలని, శుబ్‌మన్ గిల్‌ను అతడి డిప్యూటీగా ఎంపిక చేయాలని జాఫర్ అభిప్రాయపడ్డాడు.

"భారత టెస్టు కెప్టెన్సీ రేసులో జస్ప్రీత్ బుమ్రా ముందంజలో ఉంటాడాని భావిస్తున్నాను. ఒకవేళ తనంతట తానుగా కెప్టెన్సీ ఆఫర్ తిరస్కరిస్తే తప్ప సెలక్టర్లు మరో ఆప్షన్‌ను పరిశీలించరు. అతడిని కెప్టెన్‌గా చేసి గిల్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేయాలి. బుమ్రాకు విశ్రాంతి అవసరమైనప్పుడల్లా గిల్ జట్టును నడిపిస్తున్నాడు. దీంతో గిల్‌కు పూర్తి స్థాయి కెప్టెన్‌గా ఎదిగేందుకు తగినంత సమయం లభిస్తోంది" అని జాఫర్ ఎక్స్‌లో రాసుకొచ్చాడు. కాగా గిల్‌కు కెప్టెన్‌గా అంతర్జాతీయ స్థాయిలో పెద్దగా అనుభవం లేదు. జింబాబ్వే సిరీస్‌లో భారత జట్టు సారధిగా గిల్ వ్యవహరించాడు. ఆ తర్వాత ఎప్పుడూ భారత జట్టును నడిపించలేదు. ఐపీఎల్ మాత్రం కెప్టెన్‌గా అతడికి అనుభవం ఉంది. గుజరాత్ టైటాన్స్ సారథిగా గిల్ కొనసాగుతున్నాడు. ఇక? ఇంగ్లండ్ పర్యటనకు భారత జట్టును మే 23న బీసీసీఐ ప్రకటించే అవకాశముంది.

# వారి త్యాగాల వల్లే ఇలా ఉన్నా.. అరుదైన గౌరవం.. రోహిత్ శర్మ భావోద్వేగం




టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ను ముంబై క్రికెట్ అసోసియేషన్ ఘనంగా సత్కరించింది. వాంఖడే స్టేడియం లో రోహిత్ శర్మ పేరిట ఉన్న స్టాండ్‌ను శుక్రవారం ఆరంభించింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌తో కలిసి రోహిత్ తల్లిదండ్రులు పూర్ణిమా శర్మ- గురునాథ్ శర్మ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన స్టేడియంలో రోహిత్ శర్మ స్టాండ్‌ను ఆవిష్కరించారు.

ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు : ఆ సమయంలో సీనియర్ నేత శరద్ పవార్, భారత జట్టు మాజీ కెప్టెన్ అజిత్ వాడేకర్‌లతో పాటు హిట్‌మ్యాన్ సతీమణి రితికా సజ్దే కూడా అక్కడే ఉన్నారు. ఈ సందర్భంగా రోహిత్ శర్మ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాడు. "ఇక్కడి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు. అసలు ఇలాంటి ఓ రోజు వస్తుందని నేను కలలో కూడా ఊహించలేదు. ముంబైకి.. టీమిండియాకు ఆడాలని కలలు కంటూ పెరిగాను. దేశానికి నా వంతు సేవ చేయాలని భావించాను. ఈ క్రమంలోనే ఎన్నో విజయాలు సాధించాను. కఠిన సవాళ్లు ఎదుర్కొంటూ ఎన్నెన్నో మైలురాళ్లు అధిగమించాను. అయితే, వాటన్నింటికంటే ఈరోజు ఎంతో ప్రత్యేకమైనది. వాంఖడే వంటి ప్రసిద్ధ స్టేడియంలో నా పేరు ఇలా.. ఈ మైదానంతో నాకెన్నో జ్ఞాపకాలు ముడిపడి ఉన్నాయి.

మాటల్లో వర్ణించలేను : ప్రపంచంలోని పేరెన్నికగన్న రాజకీయ నాయ కులతో పాటు నా పేరు ఉండటం.. హెూ.. ఈ అనుభూతిని మాటల్లో వర్ణించలేను. ఎంసీఏ సభ్యులు, యాజమాన్యానికి నేను కృతజ్ఞు డిని. నేను ఇంకా క్రికెటర్‌గా కొనసాగుతున్న సమయంలోనే ఇలాం టి గౌరవం దక్కడం ఎంతో ఎంతో ప్రత్యేకం. రెండు ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యాను. ఇంకో ఫార్మాట్ ఆడుతూనే ఉన్నాను. నిజం గా ఈ భావనను మాటల్లో ఎలా చెప్పాలో తెలియడం లేదు. టీమిం డియా తరఫున, ఐపీఎల్‌లో ముంబై తరఫున ఇక్కడికే వచ్చి మళ్లీ ఆడబోతున్నా. ఇంతకంటే గొప్పది నా జీవితంలో మరొకటి ఉండదు.

వారి త్యాగాలు మరువలేనివి : మా అమ్మానాన్న, నా భార్య, తమ్ముడు, మరదలు.. ఇలా కుటుంబమంతా ఇక్కడే ఉంది. వారందరి సమక్షంలో ఈ గౌరవం అందుకోవడం నాకు ఎల్లప్పుడూ గుర్తుండిపోతుంది. నా కోసం వారంతా తమ జీవితంలోని చాలా సంతోషాలను త్యాగం చేశారు. మా ముంబై ఇండియన్స్ జట్టు కూడా ఇక్కడే ఉంది. నా ప్రసంగం ముగిసిన వెంటనే వాళ్లు మళ్లీ ప్రాక్టీస్ మొదలుపెడతారు" అంటూ రోహిత్ శర్మ ఆనందంతో ఉబ్బితబ్బిబ్బై పోయాడు. కాగా టీ20 ప్రపంచకప్-2024 తర్వాత అంత ర్జాతీయ పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ.. ఇటీవలే టెస్టులకు కూడా రిటైర్మెంట్ ప్రకటించాడు. అయితే, వన్డేల్లో మాత్రం కొనసాగనున్నాడు. ఇక టీ20 ప్రపంచకప్-2024తో పాటు టీమిం డియాకు ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 అందించిన ఘనత రోహిత్ సొంతం. తద్వారా మహేంద్ర సింగ్ ధోని (3) తర్వా త భారత్‌కు అత్యధిక (రెండు) ఐసీసీ టైటిళ్లు అందించిన కెప్టెన్‌గా రికార్డు సాధించాడు. ఇదిలా ఉంటే.. వాంఖ డేలో ఇప్పటి వరకు సునిల్ గావస్కర్, సచిన్ టెండుల్కర్, వినోద్ మన్కడ్, దిలీప్ వెంగ్‌సర్కార్ పేరిట స్టాండ్స్ ఉన్నాయి. తాజాగా రోహిత్ కూడా ఈ జాబితాలో చేరిపోయాడు.

# నేను కోచ్‌గా ఉండుంటే.. రోహిత్‌కు అలా జరిగేది కాదు: రవిశాస్త్రి



**టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఇటీవలే తన 12 ఏళ్ల టెస్టు కెరీర్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. రోహిత్ శర్మ తన రిటైర్మెంట్‌కు ముందు టెస్టు క్రికెట్‌లో కెప్టెన్‌గా, ఆటగాడిగా గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నాడు. న్యూజిలాండ్ చేతిలో భారత్ తొలిసారి టెస్టు సిరీస్ క్లీన్ స్వీప్ కావడం, ఆస్ట్రేలియాతో బీజీటీలో చిత్తుగా ఓడి ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు దూరం కావడం వంటివి రోహిత్‌ను మానసికంగా దెబ్బతీశాయనే చెప్పుకోవాలి. రోహిత్ తన కెరీర్‌లో చివరి టెస్టు మ్యాచ్ మెల్‌బోర్న్ వేదికగా ఆస్ట్రేలియాపై ఆడాడు. ఆ తర్వాత బీజీటీలోని ఆఖరి మ్యాచ్ నుంచి హిట్ మ్యాన్ స్వచ్ఛందంగా తానంతట తనే తప్పుకున్నాడు. దీంతో కనీసం ఫేర్‌వెల్ మ్యాచ్ లేకుండానే రోహిత్ తన కెరీర్‌ను ముగించాడు.**

**ఈ క్రమంలో భారత మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తను కోచ్‌గా ఉండుంటే, సిడ్నీ టెస్టులో రోహిత్ ఆడేవాడని రవిశాస్త్రి వెల్లడించాడు. "ఐపీఎల్-2025 సీజన్ టాస్ సమయంలో రోహిత్ శర్మ ప్రాక్టీస్ చేస్తుండగా చాలాసార్లు చూశాను. కానీ ఆ సమయంలో అతడితో మాట్లాడటానికి తగినంత సమయం దొరకలేదు. ఓసారి మాత్రం అతడి దగ్గరకు వెళ్లి భుజంపై చేయి వేసి మాట్లాడాను. నేను కోచ్‌గా ఉండుంటే సిడ్నీ టెస్టు(బీజీటీలో ఆఖరి టెస్టు)లో ఆడకుండా ఉండేవాడివి కాదు అని చెప్పా. సిరీస్ అప్పటికి ఇంకా ముగియలేదు కాబట్టి కచ్చితంగా మిమ్మల్ని ఆడించేవాడిని. ఎందుకంటే 2-1తో ప్రత్యర్థి జట్టు ముందంజలో ఉన్నా, నేను వెనకడుగు వేసే వ్యక్తిని కాదు. ఆఖరి టెస్టు మ్యాచ్ 30-40 పరుగుల తేడాతో సాగింది. సిడ్నీ పిచ్ చాలా ట్రిక్కీగా ఉంది. రోహిత్ ఫామ్‌లో ఉన్న లేకపోయానా జట్టులో కచ్చితంగా ఉండాల్సిందే. ఎందుకంటే అతడు మ్యాచ్ విన్నర్. సరిగ్గా ఇదే విషయం రోహిత్ కూడా చెప్పాను. ఒకవేళ రోహిత్ ఆ మ్యాచ్‌లో ఆడి అక్కడ పరిస్థితులకు తగ్గట్టు జట్టును నడిపించి ఉంటే సిరీస్ సమమయ్యేది. అయితే ప్రతీ కోచ్‌కు వేర్వేరు స్టైల్స్ ఉంటాయి. ఇది నా శైలి. కేవలం నా ఆలోచిన విధానాన్ని మాత్రమే రోహిత్‌కు తెలియజేశాను. ఎప్పటి నుంచో ఇది నా మనసులో ఉంది. ఎట్టకేలకు అతడికి తెలియజేశాను" అని ఐసీసీ రివ్యూలో రవిశాస్త్రి పేర్కొన్నాడు. కాగా రవిశాస్త్రి వ్యాఖ్య లు బట్టి చూస్తే ప్రస్తుత భారత హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌కు పరోక్షంగా కౌంటరిచ్చినట్లు అన్పిస్తోంది. గంభీర్‌తో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లికి విభేదాలు తలెత్తినట్లు ప్రచారం సాగుతోంది. ఈ ?క్రమంలో రో-కో టెస్టులకు వీడ్కోలు పలికినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.**

# లక్ష టికెట్లతో 'మిషన్ ఇంపాజిబుల్' బెస్ట్ ఓపెనింగ్స్




టామ్ క్రూజ్ నటించిన 'మిషన్ ఇంపాజిబుల్- ది ఫైనల్ రికనింగ్' ఇండియాలో వేవ్స్ క్రియేట్ చేస్తోంది. ఈ సినిమా అడ్వాన్స్ బుకింగులు రికార్డులు బ్రేక్ చేస్తున్నాయి. ఇంకా ముందస్తు బుకింగులు ఓపెన్ కాక ముందు, కేవలం 12 గంటల్లోనే టాప్ నేషనల్ మల్టీప్లెక్స్ చైన్లలో 1,00,000 టిక్కెట్లు అమ్ముడయ్యాయి. ఇది సిరీస్ లో ఎనిమిదో సినిమా కాగా, మునుపటి చిత్రానికి సీక్వెల్ గా తెరకెక్కింది. తాజా బాక్సాఫీస్ లెక్కల ప్రకారం..

ది ఫైనల్ రెకనింగ్ భారతదేశంలో ప్రారంభ రోజున రూ. 15 కోట్ల మార్కును అధిగమించి డెడ్ రికనింగ్ మొదటి భాగం వసూళ్లను అధిగమించింది. 2023లో రూ. 12.25 కోట్ల ఓపెనింగులతో పార్ట్ 1 విడుదల కాగా, పార్ట్ 2 ఆ రికార్డును చెరిపేసింది. ఈ శనివారం నాడు బుకింగుల్లో మరింత హుషారు కనిపిస్తుందని అంచనా.

క్రిస్టోఫర్ మెక్‌క్వారీ దర్శ కత్వం వహించిన 'ది ఫైనల్ రికనింగ్' గత ఏడాది వచ్చిన 'డెడ్ రికనింగ్'కు సీక్వెల్. 2 గంటల 49 నిమిషాల సుదీర్ఘ నిడివి ఉన్న చిత్రమిది. సీబీఎఫ్‌సి నుండి U/A సర్టిఫికేషన్ పొందింది. సమ్మెలు గొడవలతో నిర్మాణం పరంగా ఆలస్యాల్ని ఎదుర్కొన్న చిత్రబృందం 2024 చివరి నాటికి చిత్రీకరణను పూర్తి చేసి మే 5న టోక్యోలో ప్రీమియర్ ని ప్రదర్శించింది. మే 14న జరిగిన 78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లోను ప్రదర్శించారు. అక్కడ దీనికి 5 నిమిషాల స్టాండింగ్ ఒవేషన్ లభించింది. ఈ చిత్రాన్ని భారతదేశంలో వయాకామ్ 18 పంపిణీ చేస్తోంది. దేశవ్యాప్తంగా 3,000 కంటే ఎక్కువ స్క్రీన్‌లలో విడుదల చేస్తున్నారు. టైర్-2 , టైర్-3 మార్కెట్‌లలో హిందీ-డబ్బింగ్ షోలపై దృష్టి సారించి, ఇంగ్లీష్ వెర్షన్‌తో టైర్-వన్ నగరాల్లోని మల్టీప్లెక్స్ ప్రేక్షకులను లక్ష్యంగా చేసుకుని రిలీజ్ చేయ స్తున్నారని సమాచారం. భారత దేశంలో డెడ్ రెకనింగ్ మొదటి భాగం జీవితకాల వసూళ్లు రూ. 106 కోట్లు కాగా ఈ రికార్డును పార్ట్ 2 బ్రేక్ చేస్తుందని అంచనా.

# ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్ లైన్స్ ఎలా ఉంది..?

హాలీవుడ్ సినిమాల్లో ప్రత్యేకమైన క్రేజ్ ఉన్న సినిమాలు ఫైనల్ డెస్టినేషన్. అదేంటో తెర మీద జనాలు ఎలా చనిపోతారు అన్నది కథగా చూపిస్తూ ఫైనల్ డెస్టినేషన్ సీరీస్ లు ఆడియన్స్ లో ఒక భయాన్ని ఉతుకతను ఏర్పడేలా చేస్తాయి. దాదాపు పాతికేళ్ల క్రితం అంటే 2000 సంవత్సరం లో వచ్చిన ఫైనల్ డెస్టినేషన్ సినిమా సూపర్ హిట్ కాగా ఆ సినిమా చూసిన ఆడియన్స్ భయంతో వణికిపోయారు. ఐతే ఫైనల్ డెస్టినేషన్ ఈ పాతికేళ్లలో ఆరు సీరీస్ లు తీశారు. ఐతే లేటెస్ట్ సీరీస్ కు మాత్రం దాదాపు 14 ఏళ్ల దాకా టైం తీసుకున్నారు. లేటెస్ట్ గా ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్ లైన్స్ అంటూ కొత్త సీరీస్ ని ఆడియన్స్ ముందుకు తీసుకొచ్చారు. ఈ కథ కూడా 1986 లోనే మొదలవుతుంది. ఆ టైం లో స్కై వ్యూ హెూటల్ లో జరిగే ప్రమాదాన్ని ముందు ఊహించి ప్రజల ప్రాణాలను కాపాడాలని ఐరిస్ (గాబ్రియల్ రోస్) ప్రయత్నిస్తుంది. ఐతే అది అంత ఈజీ కాదన్న విషయం తెలుసుకుని తన వాళ్లను పోగొట్టుకుంటుంది. ఐతే ఎంతో ప్లానింగ్ తో ఉన్నా ఐరిస్ కుటుంబాన్ని చావు ఎలా వెంబడించింది అన్నదే ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్ లైన్స్ కథ. ఈ సినిమాలో కయిట్లిన్ ఇంపార్టెంట్ రోల్ ప్లే చేసింది. సీనియర్ ఐరిస్ గా గాబ్రియల్ అలా ఉన్న కొద్దిసేపైనా అదరగొట్టేసింది. ఇక ప్రతి పాత్రని దర్శకుడు చంపేసే సీన్స్ అయితే బాబోయ్ అనిపిస్తుంది. తెర మీద ఈ సీన్స్ అన్నీ ఎంతో న్యాచురల్ గా అనిపించడానికి సపోర్ట్ చేసిన సీజీఐ టీం ఇంకా కెమెరా వర్క్ ని మెచ్చుకోవాల్సిందే. ఐతే ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్ లైన్స్ ఇంపార్టెంట్ సీన్స్ అన్నీ కూడా ప్రోమోస్ లో వదలడం కాస్త ఆశ్చర్యకరంగా ఉంటుంది. ఈ సినిమా టెక్నికల్ గా చాలా మంచి అవుట్ పుట్ ఇచ్చారు. ఐతే స్క్రీన్ ప్లే విషయంలో ఇంకాస్త వర్క్ చేసి ఉంటే బాగుండేది. ఈ ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్ లైన్ కథ మరీ ప్రెడిక్టబుల్ గా ఉండటం స్క్రీన్ ప్లే కూడా అంత ఆసక్తికరంగా లేకపోవడం వల్ల జస్ట్ ఓకే అనిపిస్తుంది. ఆ సీరీస్ ని ఇష్టపడే ఫ్యాన్స్ ఇంకా ఇదే టైం హార్రర్ సినిమాలు ఇష్టపడే ఆడియన్స్ కి ఈ సినిమా నచ్చే ఛాన్స్ ఉంటుంది.





# Cinema

# ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్ లైన్స్ ఎలా ఉంది..?




హాలీవుడ్ సినిమాల్లో ప్రత్యేకమైన క్రేజ్ ఉన్న సినిమాలు ఫైనల్ డెస్టినేషన్. అదేంటో తెర మీద జనాలు ఎలా చనిపోతారు అన్నది కథగా చూపిస్తూ ఫైనల్ డెస్టినేషన్ సీరీస్ లు ఆడియన్స్ లో ఒక భయాన్ని ఉతుకతను ఏర్పడేలా చేస్తాయి. దాదాపు పాతికేళ్ల క్రితం అంటే 2000 సంవత్సరం లో వచ్చిన ఫైనల్ డెస్టినేషన్ సినిమా సూపర్ హిట్ కాగా ఆ సినిమా చూసిన ఆడియన్స్ భయంతో వణికిపోయారు. ఐతే ఫైనల్ డెస్టినేషన్ ఈ పాతికేళ్లలో ఆరు సీరీస్ లు తీశారు.ఐతే లేటెస్ట్ సీరీస్ కు మాత్రం దాదాపు 14 ఏళ్ల దాకా టైం తీసుకున్నారు. లేటెస్ట్ గా ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్ లైన్స్ అంటూ కొత్త సీరీస్ ని ఆడియన్స్ ముందుకు తీసుకొచ్చారు. ఈ కథ కూడా 1986 లోనే మొదలవుతుంది. ఆ టైం లో స్కై వ్యూ హెూటల్ లో జరిగే ప్రమాదాన్ని ముందు ఊహించి ప్రజల ప్రాణాలను కాపాడాలని ఐరిస్ (గాబ్రియల్ రోస్) ప్రయత్నిస్తుంది. ఐతే అది అంత ఈజీ కాదన్న విషయం తెలుసుకుని తన వాళ్లను పోగొట్టుకుంటుంది. ఐతే ఎంతో ప్లానింగ్ తో ఉన్నా ఐరిస్ కుటుంబాన్ని చావు ఎలా వెంబడించింది అన్నదే ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్ లైన్స్ కథ.ఈ సినిమాలో కయిట్లిన్ ఇంపార్టెంట్ రోల్ ప్లే చేసింది. సీనియర్ ఐరిస్ గా గాబ్రియల్ అలా ఉన్న కొద్దిసేపైనా అదరగొట్టేసింది. ఇక ప్రతి పాత్రని దర్శకుడు చంపేసే సీన్స్ అయితే బాబోయ్ అనిపిస్తుంది. తెర మీద ఈ సీన్స్ అన్నీ ఎంతో న్యాచురల్ గా అనిపించడానికి సపోర్ట్ చేసిన సీజీఐ టీం ఇంకా కెమెరా వర్క్ ని మెచ్చుకోవాల్సిందే. ఐతే ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్ లైన్స్ ఇంపార్టెంట్ సీన్స్ అన్నీ కూడా ప్రోమోస్ లో వదలడం కాస్త ఆశ్చర్యకరంగా ఉంటుంది.ఈ సినిమా టెక్నికల్ గా చాలా మంచి అవుట్ పుట్ ఇచ్చారు. ఐతే స్క్రీన్ ప్లే విషయంలో ఇంకాస్త వర్క్ చేసి ఉంటే బాగుండేది. ఈ ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్ లైన్ కథ మరీ ప్రెడిక్టబుల్ గా ఉండటం స్క్రీన్ ప్లే కూడా అంత ఆసక్తికరంగా లేకపోవడం వల్ల జస్ట్ ఓకే అనిపిస్తుంది. ఆ సీరీస్ ని ఇష్టపడే ఫ్యాన్స్ ఇంకా ఇదే టైం హార్రర్ సినిమాలు ఇష్టపడే ఆడియన్స్ కి ఈ సినిమా నచ్చే ఛాన్స్ ఉంటుంది.

# రణ్‌బీర్ 'రామాయణ'లో మండోదరి ఎవరు?



భారతీయ సినిమాల్లో బడ్జెట్ పరంగా సరికొత్త చరిత్రకు నాంది పలకను న్న ఈ ప్రాజెక్ట్ ఆర్టిస్టుల విషయం లోనూ చర్చ నీయాంశంగా మా రడం కాయం.

దంగల్ -% చిత్రంతో ప్రపంచ వ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకున్ని దర్శకుడిగా రెండు వేల కోట్ల క్లబ్‌లో చేరిన నితేష్ తివారి ప్రస్తుతం భారతీయ ఇతిహాసం రామాయణాన్ని %-%రామాయణ%-%గా తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. స్టోరీ స్క్రీన్‌ప్లే నమిత్‌మల్హోత్రా అందిస్తుండగా, స్టోరీని మాత్రం శ్రీధర్ రాఘవన్ అందిస్తున్నారు. రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి సీతారాములుగా నటిస్తున్న ఈ మూవీని నమిత్‌మల్హోత్రా, హీరో యష్ నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ రామాయణ ఇతిహాసాన్ని హాలీవుడ్ సినిమాలకు ఏమాత్రం తీసిపోని స్థాయిలో అత్యాధునిక సాంకేతికతతో తెరకెక్కిస్తున్నారు. ఇందులో మొదటి భాగాన్ని 2026 దీపావళికి విడుదల చేయనుండగా, రెండవ భాగాన్ని 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నామని మేకర్స్ ఇటీవల ప్రకటించారు. ఇందులో రావణుడిగా యష్ నటిస్తుండగా హనుమంతుడిగా సన్నీ డియోల్ కనిపించనున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం రాకెట్ స్పీడుతో ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికరమైన వార్త ఒకటి నెట్టింట వైరల్‌గా మారింది.క్రేజీ హీరోయిన్ కాజల్ అగర్వాల్ కూడా ఈ మేగ్నమ్ ఓపస్ లో భాగం అయినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇందులో కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో కనిపించనుందని, ఆమె మండోదరిగా నటించనుందని ఇన్ సైడ్ టాక్. యష్ రావణాసుడిగా నటిస్తుండగా అతనికి జోడీగా రావణుడి సతీమణి పాత్రలో మండోదరిగా కాజల్ కనిపిం చనుందని టాక్ వినిపిస్తోంది. అంతే కాకుండా ఇటీవలే కాజల్‌పై లుక్ టెస్ట్ కూడా జరిగిందని, త్వరలోనే టీమ్ అధికారికంగా ఈ విషయాన్ని ప్రకటిం చబోతోందని ప్రచారం జరుగుతోంది.

ఇదే నిజమైతే -రామయణ -% అనుకున్న దానికి మించి భారీ స్థాయిలో ఉండ నుందనే కామెం ట్‌లు వినిపి స్తున్నాయి.

# డాన్' డెన్‌లో కృతి ఎంట్రీ ఎప్పుడంటే..!



బాలీవుడ్ ప్రేక్షకులకు మాత్రమే కాకుండా అన్ని భాషల ప్రేక్షకులకు డాన్ సినిమా చాలా స్పెషల్ అనడంలో సందేహం లేదు. ఇప్పటి వరకు వచ్చిన డాన్ ప్రాంఛైజీ సినిమాల్లో షారుఖ్ ఖాన్ నటించాడు. డాన్ ప్రాంఛైజీ సినిమాలు సూపర్ హిట్ అయిన నేపథ్యంలో డాన్ 3 కోసం హిందీ ప్రేక్షకులు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. డాన్ 2 వచ్చిన దాదాపు 15 ఏళ్ల తర్వాత డాన్ 3 సినిమా రాబోతుంది. డాన్ 3 సినిమాలో షారుఖ్ ఖాన్ కాకుండా బాలీవుడ్ మరో క్రేజీ హీరో రణ్వీర్ సింగ్ నటిస్తున్న విషయం తెల్సిందే. ఇప్పటికే సినిమాను పట్టాలెక్కించారనే వార్తలు వస్తున్నాయి. చిత్ర యూనిట్ సభ్యుల నుంచి అధికారికంగా ప్రకటన కోసం అభిమానులు వెయిట్ చేస్తున్నారు. ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలో రూపొందుతున్న డాన్ 3 సినిమాపై అంచనాలు ఇప్పటికే భారీగా పెరిగాయి. అంచనాలకు తగ్గట్లుగా సినిమాను రూపొందిస్తున్నట్లు సమాచారం అందుతోంది. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్, టెస్ట్ షూట్, ప్రీ విజువల్ ఎఫెక్ట్స్ వర్క్ నడుస్తున్నట్లు ఆ మధ్య చిత్ర యూనిట్ సభ్యుల్లో ఒకరు చెప్పుకొచ్చారు.

సెప్టెంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ జరిగే అవకాశాలు ఉన్నాయని సమాచారం అందుతోంది. ఈ సినిమాలో రణ్వీర్ సింగ్‌కు జోడీగా ఆదిపురుష్ హీరోయిన్ కృతి సనన్ నటించబోతుంది. బాలీవుడ్‌లో ఈ మధ్య కాలంలో మోస్ట్ బిజీ హీరోయిన్‌గా వరుస సినిమాలు చేస్తున్న కృతి సనన్ డాన్ 3 సినిమాలో ఎంట్రీ ఇవ్వడం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ధనుష్ హీరోగా ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో రూపొందుతున్న 'తేరి ఇష్క్ మైన్' సినిమాలోనూ కృతి సనన్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. త్వరలోనే ధనుష్, ఆనంద్ ఎల్ రాయ్ సినిమా పూర్తి కానుంది. కృతి సనన్ ప్రస్తుతం ధనుష్ సినిమాపైనే దృష్టి పెట్టిందని, ఆ సినిమా పూర్తి అయిన తర్వాత డాన్ 3 సినిమా షూటింగ్‌లో జాయిన్ కాబోతున్నట్లు తెలుస్తోంది. డాన్ 3 సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యే సమయంకు తేరి ఇష్క్ మైన్ సినిమా షూటింగ్ పూర్తి కావాలని కృతి సనన్ ఇప్పటికే నిర్మాతలతో చెప్పిందని సమాచారం అందుతోంది. ధనుష్ సినిమాలో కృతి సనన్ పాత్ర ఏంటా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కృతి సనన్ గత ఏడాదిలో తేరీ బాతోన్ మే ఐసా ఉలా జియా, క్రూ, దో పట్టి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలతో బాలీవుడ్‌లో మరింత బిజీ అయింది. అయితే డాన్ 3 సినిమాకు ఉన్న ప్రాముఖ్యత నేపథ్యంలో వచ్చిన కొన్ని ఆఫర్లను కృతి సున్నితంగా తిరస్కరించిందని తెలుస్తోంది. డాన్ 3 సినిమా వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు వస్తే, ఆ తర్వాత మరిన్ని సినిమాల్లో కృతి సనన్ నటించే అవకాశాలు ఉన్నాయి. నార్త్‌తో పాటు సౌత్ ఇండియాలోనూ వరుస సినిమాలు చేస్తూ, అక్కడ ఇక్కడ స్టార్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు దక్కించుకుని దూసుకు పోతున్న కృతి సనన్ మళ్లీ తెలుగులో ఎప్పుడు కొత్త సినిమాకు కమిట్ అవుతుందో చూడాలి.

# తీరిక లేని షెడ్యూళ్లతో నలిగిపోతున్న మిల్కీ



తీరిక లేని షెడ్యూళ్లతో నలిగి పోతున్న మిల్కీ 2005లో శ్రీ అనే చిత్రంతో కథా నాయికగా ఆరంగేట్రం చేసింది తమన్నా భాటియా. దాదాపు రెండు దశాబ్దాల కెరీర్ రన్ పూర్తి చేసింది. ఇలాంటి ఎగ్జయిటింగ్ కెరీర్ చాలా మంది సమకాలీన కథా నాయికలకు లేదు. కెరీర్ పోరాటం సాగించలేక మిడిల్ డ్రాప్ అయిన కథానాయికలు ఉన్నారు. కానీ ముంబై టు హైదరాబాద్ తమన్నా జర్నీ ఇంట్రెస్టింగ్. చాంద్ షా రోషన్ తమన్నాకు హిందీలో డెబ్యూ మూవీ. ఆ తర్వాత శ్రీ సినిమాతో తెలుగు చిత్రసీమలో అడుగుపెట్టి, హ్యాపీడేస్ తో సంతృప్తికరమైన విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత నెమ్మదిగా అగ్ర కథానాయకుల సరసన అవకాశాలు అందుకుంది. తెలుగు, తమిళంలో టాప్ హీరోయిన్ గా స్టార్ డమ్ అందుకున్న తమన్నా బాహుబలి లాంటి పాన్ ఇండియా సినిమాలోను నటించింది. అయితే తమన్నా కెరీర్ లో విజయాల కంటే ఫ్లాపులే ఎక్కువ. అందువల్ల ప్రతిసారీ తమన్నా పని అయిపోయింది! అంటూ మీడియాలో ప్రచారం సాగేది. కానీ అన్నిటినీ అధిగమించి కెరీర్ బెస్ట్ ఫేజ్ కి ఎదిగింది తమన్నా. టాలీవుడ్ కోలీవుడ్ లో అగ్ర హీరోలందరి సరసనా కథానాయికగా నటించింది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత కూడా తమన్నా కెరీర్ బెస్ట్ ఫేజ్ ని ఆస్వాధిస్తోంది. ప్రస్తుత సంవత్సరంలో వరుసగా అరడజను ప్రాజెక్టులతో బిజీ బిజీగా ఉంది. ఇటీవల ఆజ్ కీ రాత్.. నషా వంటి ఐటమ్ నంబర్లతోను తమన్నా మెరుపులు మెరిపించింది. హిమ్మత్ వాలా, రైడ్ 2 తర్వాత అజయ్ దేవగన్ తో కలిసి %-%రేంజర్%-% లో నటిస్తోంది. అడవి నేపథ్యంలో ఇది భారీ యాక్షన్ ఎంటర్ టైనర్. అలాగే వేదా తర్వాత మరోసారి అబ్రహంజాన్ తో జతకట్టనుంది. సిద్ధార్థ్ మల్హోత్రా, వరుణ్ ధావన్, అర్జున్ కపూర్, దిల్జిత్ దోసాంజ్ లతో కలిసి రెండు వేర్వేరు ప్రాజెక్టులలోను నటిస్తోంది. వీటితో పాటు ఒక భారీ క్రేజీ వెబ్ సిరీస్ లోను తమన్నా భాగమైంది. కెరీర్ పరంగా ఇది బెస్ట్ ఫేజ్ అని తమన్నా భావిస్తోంది. టాలీవుడ్ లో ఓదెల 2 ఇటీవలే విడులైన సంగతి తెలిసిందే. ప్రస్తుతం పలువురు దర్శకులు తమన్నాకు స్క్రిప్టులు వినిపిస్తున్నారని సమాచారం. ఈ ఏడాది డిసెంబర్ తో తమన్నా 20 ఏళ్ల కెరీర్ ని దిగ్విజయంగా పూర్తి చేసుకోనుంది.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499